RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

Your Own Domain | Including Hosting
Affordable Cost | Easy to Share online
Simple News Clipping | Responsive Design

Are You Looking
For Best Website Designing



Ph: 7680072285

ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 87 | సోమవారం , జూలై 14 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-

# బోనమెత్తిన లష్కర్..
# తొలి బోనం సమర్పించిన
# మంత్రి ప్రభాకర్ దంపతులు



**సికింద్రాబాద్ తెలంగాణ పత్రిక :** సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. అమ్మవారి జాతర సందర్భంగా లష్కర్ అధ్యాత్మిక శోభ సంతరించుంది. మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. మహంకాళి బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి ఉదయం 4.10 నిమిషాలకు గంటలకు రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారి బోనం సమర్పించారు. ఉదయం 11.40 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ శ్రీలతరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావ్, ఈవో గుత్తా మనోహర్ రెడ్డి సీఎంకు స్వాగతం పలికారు.

అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తుల కోసం, వీఐపీల కోసం వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. మహంకాళి అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధానంగా పోలీస్ అధికారులు ప్రశాంత వాతావరణంలో జాతర జరిగేలా ఏర్పాట్లు చేశారు. జలమండలి ఆధ్వర్యంలో అధికారులు తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు ఎప్పటికప్పుడు పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తీసుకున్నారు. జాతరను తిలకేంచేందుకు వివిధ ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు.జీహెచ్ఎంసీ సిబ్బంది, వివిధ విభాగాల వాలంటీర్లు క్యూలైన్లలో ఉన్న భక్తులకు, బోనాల సమర్పించే మహిళలకు తాగునీటిని అందించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయ సహకారాలు అందించారు. దేవాలయం పరిసర ప్రాంతాల్లో భక్తులకు ప్రసాదాల పంపిణీ చేశారు. దేవాలయంలోకి వచ్చిన భక్తులు సాఫీగా బయటకు వెళ్లేందుకు ఆలయంలో మరో రెండు ద్వారాలు ఏర్పాట్లు చేసి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుంగా ఏర్పాట్లు చేశారు. వీఐపీలు అమ్మవారిని దర్శించుకుంటున్నప్పటికీ కూడా ఆ సమయంలో బోనాల క్యూలైన్ నిలిపివేయకుండా అమ్మవారికి బోనాల సమర్పించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. గతంతో పోలిస్తే ఈ ఏడు లక్షలాదిగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. దీంతో అమ్మవారి ఆర్చి గేటు వద్ద భక్తులు పెద్ద ఎత్తున రావడంతో తోపులాట జరిగింది. పోలీసులు వారిని కంట్రోల్ చేయలేక అవస్థలు పడ్డారు.

**అమ్మవారి సేవలు నేతలు..**

ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా అమ్మవారిని రాష్ట్రమంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, గణేశ్, వరంగల్, సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమా దర్శించుకున్నారు. కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జీహెచ్ఎంసీ నగర్ కమిషనర్ కర్ణన్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, హైకోర్టు జడ్జి నంద, మాజీ ఎంపీ అంజన్ కుమార్ రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్, అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు.

**ఆకట్టుకున్న రకాల బోనాలు**

ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి భక్తులు, మహిళలు, శివసత్తులు బోనాలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. శివసత్తులు వివిధ రకాల వేషధారణలతో బోనాలను తలపై పెట్టుకొని నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాల సమర్పించారు.

## సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు
# కన్నుమూత

**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు(83) (ఆదివారం జులై13)న ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. కోట మృతితో తెలుగు సినీ పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతిలో ఉంది. కోట మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు. కోట కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు.మధ్యాహ్నం 2గంటలకు మహాప్రస్థానంలో కోట అంత్యక్రియలు చేస్తున్నారు. 1942 జులై 10వ తేదీన కృష్ణా జిల్లా కంకిపాడులో కోట జన్మించారు. 1978లో 'ప్రాణం ఖరీదు' సినిమాతో ఆయన అరంగేట్రం చేశారు. 750కి పైగా సినిమాల్లో కోట శ్రీనివాసరావు నటించారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు. తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలోనూ నటించారు. ప్రతిఘటన సినిమాతో విలన్‌గా మంచి గుర్తింపు పొందారు. 2015లో కోట శ్రీనివాసరావు పద్మశ్రీ అవార్డు అందుకున్నారు. కోట 9 నంది అవార్డులు, సైమా అవార్డు సాధించారు.



**ముగిసిన కోట అంత్యక్రియలు..** ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు పార్థీవ దేహానికి ఫిల్మ్‌నగర్‌లోని నివాసంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, సినీ రాజకీయ ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు కోట నివాసానికి వచ్చి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారుఅనంతరం ఫిల్మ్‌నగర్‌లోని నివాసం నుంచి జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానం వరకు కోట శ్రీనివాస రావు అంతిమయాత్ర కొనసాగింది. అనంతరం మహాప్రస్థానంలో కుటుంబసభ్యులు, ప్రముఖుల సమక్షంలో కోట శ్రీనివాస రావు అంత్యక్రియలు ముగిశాయి. కోట శ్రీనివాస రావుకు ఆయన మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు పూర్తి చేశాడు. అంతకుముందు తమ అభిమాన నటుడు కోట శ్రీనివాస రావును కడసారి చూపు చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కీలక సమవేశానికి
# సోనియా పిలుపు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజిక్ గ్రూప్ సమావేశం ఈనెల 15న జరుగనుంది. దీనికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ( అధ్యక్షత వహించనున్నారు. సోనియాగాంధీ తన నివాసమైన 10, జన్‌పథ్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు పాల్గోనున్నారు.పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈసారి అధికార, విపక్షా పార్టీల మధ్య వాడివేడిగా జరిగే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్ చేపట్టడంపై తీవ్ర ఆందోళన చేస్తుల్లు విపక్షాలు ఈ అంశాన్ని ఉభయ సభల్లోనూప్రస్తావించే అవకాశాలున్నా యి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తరువాత జరుగుతున్న తొలి సమావేశాలు కావడంతో ఈ అంశాలను కూడా ప్రధానంగా ప్రస్తావించాలని కాంగ్రెస్ భావిస్తోంది.పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలై 21న ప్రారంభమై ఆగస్టు 21తో ముగియనున్నాయి. తొలుత ఆగస్టు 12తో సమావేశాలు ముగుస్తాయని ప్రకటించినప్పటికీ ఆ తర్వాత మరో వారం రోజులు పొడిగించాలని ప్రభుత్వ నిర్ణయించింది. దీంతో లెజిస్లేటివ్ ఎజెండా ఎక్కువగానే ఉండచ్చని తెలుస్తోంది.

ఆటమిక్ ఎనర్జీ రంగంలో ప్రైవేటురంగానికి మార్గం సుగమం చేసే కీలక చట్టాన్ని ఈ సమావేశాల్లో తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది.

## మండలి నుంచి తీన్మార్
# మల్లన్న సస్పెండ్
### - గుత్తాను కోరిన కవిత



**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** సమాజం తల దించుకునేలా.. మహిళా లోకాన్ని అవమానించేలా తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేపుతోంది.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను మహిళా లోకం తిప్పికొడుతోంది. తనపై అసభ్య పదజాలంతో విరుచుకుపడ్డ తీన్మార్ మల్లన్నపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఖబడ్దార్.. తాము తలచుకుంటే ఇంట్లకెళ్లి బయటకు కూడా రాలేవు బిడ్డా అని హెచ్చరించారు. ఎమ్మెల్సీగా ఉండడానికి తీన్మార్ మల్లన్న అర్హుడే కాదని.. వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డా అయితే ఏదీ పడితే అదీ మాట్లాడితే సరికాదని హితవు పలికారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చింతపండు నవీన్ కుమార్‌పై హైదరాబాద్‌లో శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హత్యాయత్నం చేస్తారా?
# ఇక తేల్చుకుందాం
### : కవితకు తీన్మార్ మల్లన్న వార్నింగ్



**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** తమ న్యూస్ ఆఫీస్‌పై దాడి, తనపై హత్యాయత్నం చేస్తారా? ఇక తేల్చుకుందాం అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం తన న్యూస్ చానల్ ఆఫీసు వద్ద విలేకరులతో మాట్లాడారు. హత్యాయత్నాలతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఇలాంటి దాడులకు మల్లన్న భయపడుతాడు అనుకుంటే అది మీ భ్రమే అవుతుందని విమర్శించారు.మా గన్‌మెన్ వద్ద తుపాకీ లాక్కొని 'మా గన్‌మెన్ వద్దనున్న తుపాకీ లాక్కొని మరీ మా సిబ్బందిపై దాడి చేశారని మల్లన్న చెప్పారు. తనతో సహా పలువురికి గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కవిత, ఆమె కుటుంబం తమపై హత్యాయత్నానికి పాల్పడిందని, ఇక తాము ఊరుకోమని అన్నారు.మీరో, తామో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు ఇంకా కట్టుబడే ఉన్నానని, తానేం తప్పు మాట్లాడానో ప్రజలు నిర్ణయిస్తారని, రౌడీల్లా తమపై దాడి చేయడమే కాకుండా.. మళ్లీ తన మీదే కేసు పెట్టారని అన్నారు. తన ఆఫీస్‌లో తన రక్తం కళ్లజూశారన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించాలని, ఈ దాడి ఘటనపై ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ?
# కార్యాలయంపై దాడి..
### జాగృతి కార్యకర్తకి గాయాలు



**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** మేడిపల్లిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి సంబంధించిన క్యూ న్యూస్ కార్యా లయంపై మరోసారి దాడి జరిగింది. బీఆర్ఎ స్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాగృతి కార్యకర్తలు క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి చేశారు. దాడి సమయంలో కార్యాలయంలోనే తీన్మార్ మల్లన్న ఉన్నాడు. కవిత బీసీ ఉద్య మాన్ని తీన్మార్ మల్లన్న తప్పుబట్టారు. మల్లన్న కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేశారు. జాగృతి సభ్యులు బయటకి వెళ్లకపోతే కాల్పులు జరుపుతామని మల్లన్న గన్‌మెన్ హెచ్చరించాడు. గన్‌మెన్ హెచ్చరిం చినా కార్యాలయం నుంచి జాగృతి సభ్యులు వెళ్లకపోవడంతో గాల్లోకి 5 రౌండ్ల కాల్పులు జరిపాడు.ఈ కాల్పుల్లో జాగృతి సభ్యుడు సాయి అనే యువకుడికి గాయా లయ్యాయి. వెంటనే యువకుడిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సాయికి ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది. ఆయన చేతి నుంచి బులెట్ వెళ్లినట్లు వైద్యులు గుర్తించారు.

అయితే తీన్మార్ మల్లన్న కార్యాలయంలో ఎక్కువగా రక్తం మరకలు కనిపించాయి. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొనడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి జరగడంతో సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. జాగృతి కార్యకర్తలు కఠిన చర్యలకు పాల్పడే అవకాశం ఉందని తెలియడంతో తీన్మార్ మల్లన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. జర్నలిస్ట్ సంఘాలు, ప్రజా సంఘాలు ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి. మీడియా సంస్థలపై దాడులు చేయడం సరికాదని తీన్మార్ మల్లన్న అన్నారు.

## రెండురోజులు
# ఈ జిల్లాలో వర్షాలు..

**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** రాగల రెండురోజులు రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్,భూపాలపల్లి,ములుగు,కొత్తగూడెం,ఖమ్మం,రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, వనపర్తి,నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది.ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.సోమవారం అక్కడక్క తేలికపాటి నుంచి మోస్తరు వానలు.

# నటుడు కోట శ్రీనివాస్‌రావు మృతికి ప్రధాని మోదీ సంతాపం

**న్యూఢిల్లీ తెలంగాణ పత్రిక:** విలక్షణ నటుడు కోట శ్రీనివాస్‌రావు మృతికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కోట శ్రీనివాస్‌రావు తన అద్భుతమైన నటనతో నాలుగు దశాబ్దాలపాటు ప్రేక్షకులను అలరించారని ప్రధాని కీర్తించారు.నటన మాత్రమే కాకుండా కోట పలు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ తనవంతు పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. కాగా కోట శ్రీనివాస్ రావు వృద్ధాప్యసంబంధ అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు తుదిశ్వాస విడిచారు.సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. కోట శ్రీనివాస్‌రావు మనవడు శ్రీనివాస్ చేతుల మీదుగా కోట అంతిమ సంస్కారాలు జరిగాయి. కోట తన కెరీర్ మొత్తంలో 750కిపైగా సినిమాల్లో నటించారు. విలక్షణమైన నటనతో ఆయన తెలుగు సీనిరంగంలో తనదైన ముద్ర వేశారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# మండలంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక
- కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్




**వాంకిడి జూలై 13 (తెలంగాణ పత్రిక):**-మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ మాట్లాడుతు..ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ళు పథకం ద్వారా జిల్లాలో మొదటి విడత లో ఇళ్ళు లేని పేదలకు ఏడు వేలకు పైగా ఆసిఫాబాద్ నియోజకవర్గం లో మూడు వేలు పైగా , వాంకిడి మండలంలో జైత్ పూర్ బోర్డ పైలెట్ ప్రాజెక్టుగా దాదాపు 389 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరయ్యాయి.రెండో విడతలో దాదాపుగా పది వేల ఇందిరమ్మ ఇళ్ళు పేదలకు మంజూరు అయ్యేటట్లు చూస్తానని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ గారు హామి ఇచ్చారని ,ఆ హామీని నెరవేర్చుకుంటామని,లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వానికి డీడీ, చలాన్ లు 1450 నగదునుచెల్లించకుండనె లబ్ధిదారులకు రోజుకు 2 ట్రాక్టర్ల ఇసుక పూర్తిగా ఉచితంగా ఇంటి వద్ద వస్తుంది అని , మండల కేంద్రము లోని తహశీల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ళు ఇసుక దరఖాస్తు పత్రం తీసుకొని నింపి కార్యాలయం లో తహశీల్దార్ గారికి ఇవ్వాలి. రాబోవు రోజుల్లో పేద ప్రజలకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళు ్ళ మంజూరు చేస్తామని , బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్రం లో పది సంవత్సరాలు అధికారం లో ఉంది కాని జిల్లా కేంద్రం లో మరియు వాంకిడి మండలంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు కట్టలేదు అని బి.ఆర్.ఎస్ పార్టీ పైన తీవ్ర విమర్శలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల విషయం లో అవకతవకలు జరిగాయని బి.ఆర్.ఎస్ పార్టీ మరియు బిజెపి పార్టీ మండల నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తమని అని

కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఆ పార్టీ నాయకులు ఓర్వలేక కడుపు మంటతో పనికిరాని గాలి మాటలు మాట్లాడుతున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరియు కార్యకర్తలు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపరచడంలో విఫలమైంది

- ఇందిరమ్మ ఇండ్లు బోగస్ అనర్హులకె కేటాయింపు
- బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి.దిలీప్ కుమార్ రెడ్డి



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 13:** బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి.దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణ కేంద్రంలో 9, 10,వ వార్డులలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతపట్టణం ప్రతి వార్డులలో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుపరచిన నిధులను వార్డులలో సీసీ రోడ్లు వేయుచున్నారని, ఎన్నికల ముందు ఇందిరమ్మ ఇండ్లు బోగస్ అనీ అర్హులకు ఇవ్వకుండా అనర్హులకే కేటాయించారని, వృద్ధులకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితులకు దళిత బంధు పథకం, నిరుద్యోగులకు సంవత్సరానికి ?2 లక్షల ఉద్యోగాలు, ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకానికి 1,50000=00, తులం బంగారం ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి మాయమైపోయిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని, ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల కర్రే స్వామి, మాజీ కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి గోపి బాబు, వేణు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ విశ్వరూపం సొప్పరి బీసుపల్లి శేఖర్ గౌడ్, సాయి రెడ్డి, వడ్డే ఈశ్వర్, ఎల్లయ్య మన్యం సహదేవుడు, ధ్యారంగుల శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ రమేష్ గౌడ్, యాదగిరిగౌడ్, వేణు గోవర్ధన్ రెడ్డి, సురేష్ బసవరాజ్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు రఘు, వెంకటేష్, శేఖర్, ఆచారి వై.రాము రమేష్, రామన్ గౌడు, గోవర్ధన్ రెడ్డి అఖిల్ బీసన్న, భారతి, సువర్ణ, కథలమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవం

- 9వేల రూపాయల విరాళం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 13 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో జై భీమ్ జై కుర్రు జై మూల నివాసి జై ఏకలవ్య ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాదులో జరుపుకోబోయే 29వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకొనుటకు ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహణ కర్చులకై యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పక్షాన వలిగొండ మండలంలోని అరూరు గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు బొలుగుల నరసింహ ఎరకల, జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు బొలుగుల భాగ్య ఎరకల, వలిగొండ మండల అధ్యక్షులు ఉండాడి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఉండాడి కృష్ణఎరుకల అదేవిధంగా దేవసరి రాములమ్మ ఎరుకల అరూరు గ్రామంలో చిట్టి రెడ్డి నరసింహారెడ్డిని కలిసి ఆవిర్భావ దినోత్సవం గురించి వివరించగానే హృదయముగల మహానుభావులు వెంటనే 9000 రూపాయలు విరాళం అందజేసినారు. వారికి ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని మీడియా ద్వారా తెలిపారు . అదేవిధంగా ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితిలో పనిచేసే కార్యకర్తలందరూ అరూరు గ్రామంలో మొదలైన కార్యక్రమాన్ని మనం ఒక దిక్సూచిగా భావించి, మన కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేవరకు నిర్విరామం కృషి చేయాలని, యాదాద్రి భువనగిరి జిల్లా తరపున కోరుతా ఉన్నాం. బొలుగుల నరసింహ ఎరకల యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు బొలుగుల భాగ్య ఎరకల యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు పాల్గొన్నారు,

# బీసీ బిల్లు ఆమోదం పొందడం చారిత్రాత్మకం

- ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు
- వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి,మంత్రులకు కృతజ్ఞతలు



**వీణవంక ప్రతినిధి, జులై 13( తెలంగాణ పత్రిక) :**తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో గురువారం జరిగిన బీసీ బిల్లుకు 42 శాతం మద్దతుగా తీర్మానం చేయడాన్ని స్వాగతించారు.వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి. మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ లు ఈ సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో బాణాసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుని సంబరాలుజరుపుకున్నారు.అనంతరం మాట్లాడుతూ...దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని,ఎన్నికల ముందు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం అమలు చేస్తుందని,బీసీ అభివృద్ధికి,వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్గానికి, బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీహరి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబుకు వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయాల్లో రాజకీయ,విద్య,ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి,గంగాడి రాజి రెడ్డి,గంగాడి తిరుపతి రెడ్డి, ధర్మకర్త జున్ను తుల మధుకర్, రెడ్డి చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, పంజాల సతీష్, బిక్షపతి ఒరేం శ్రీనివాస్,ముసిపట్ల శశిధర్ రెడ్డి, మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమలు చేసింది రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పే హరీష్ రావు

- 42% బీసీ రిజర్వేషన్లతో రాజకీయాలలో మారనున్న బీసీల దశ.
- సామాజిక న్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులకు బీసీలు రుణపడి ఉంటారు
- డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



**సిద్దిపేట / చిన్నకోడూరు, జూలై 13 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట కట్టుబడి తూచా తప్పకుండా ఎన్ని విడుదలకు ఎదురైనా అధిగమించుతూ అమలు చేస్తూ ఉంటే... గత పదేళ్లుగా మాయమాటలు చెప్పి ప్రజలను మోసగించి హరీష్ రావు అబద్ధాలతో పాలన సాగించారని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూన్నందుకు చిన్నకోడూరు మండల కేంద్రంలో ఆదివారం డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో సీఎం , మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా నియామకమైన మండల అధ్యక్షుడు బత్తిని గణేష్ తో కలిసి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లో తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో రాజకీయంగా బీసీలకు మహర్దశ రానుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ నలభై రెండు శాతం రిజర్వేషన్లలోను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ సామాజిక న్యాయం దిశగా పాలన చేస్తు అన్ని వర్గాలకు పెద్ద పీట వేస్తూ సమన్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటూ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ ప్రజానీకమంతా ఋణపడి ఉంటామన్నారు. గత ఎన్నికల సమయంలో, భారత్ జోడో యాత్రలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కులగన చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం కులగనన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో చేసినట్లు దేశ మొత్తం కులగన చేసే విధంగా పోరాటం చేస్తామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎరుగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి కల్లూరు నరసింహులు, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనం తగిరి చంద్రశేఖర్, మందపల్లి సంపత్, గుడి కందుల శేఖర్, ఫిషర్మెన్ కమిటీ గుండు వెంకట్, మండల పార్టీ కొరిమిరాజు, మండల నాయకులు జక్కుల నాగరాజు, బర్ల స్వామి, కొలను బాబు, మేకల దేవయ్య, పంజా రాజు, దేవరాయ శేఖర్, చిన్నకోడూరు గ్రామ కమిటీ అధ్యక్షులు గుడిమల్ల మల్లేశం, చౌదారం నవీన్, రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు బాగు చేయండి సార్



**ఇల్లంతకుంట జూలై 13 తెలంగాణ పత్రిక :**ఇల్లంతకుంట మండలం నుండి బెజ్జంకి సిద్దిపేటకు. అదేవిధంగా ఇల్లంతకుంట నుండి జిల్లాల క్రాసింగ్, రహీంఖాన్ పేట, వేల్జిపూర్ నుండి సిరిసిల్లకు వెళ్లే రోడ్లపై గుంతలు ఉండడం వలన వర్షం నీరు నిలువ ఉండడంతో వాహనదారులు భయం భయంగా రోడ్లపై వెళుతున్నామని చెబుతున్నారు.వేల్జిపూర్ గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్లు అధ్వా నంగా మారాయని రోడ్లన పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లి రోడ్లు బాగుచేసే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం

- ఎమ్మెల్యే మానిక్ రావు




**జహీరాబాద్ ప్రతినిధి జులై 13(తెలంగాణ పత్రిక) :**జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహీర్ మండలం భరత్ ఫంక్షన్ హాల్ లో ఇండియన్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపు కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరై ప్రారంభించిన శాసనసభ్యులు కొనింటి మానిక్ రావుఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తలస్సేమియా అనే వ్యాధి పసి పిల్లలకు సోకడం విచారకరమణి 15 రోజులకు ఒకసారి రక్త మార్పిడి అనివర్యం అందుకే వీలైనంత మంది రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి రక్తదానం కు మనం కేటాయించే సమయం కేవలం 15 నిమిషాలు మాత్రమే మనం ఇచ్చే రక్తం మరలా కొన్నిరోజల తర్వాత తిరిగి పొందుతాము కానీ రక్తం పొందిన వారి ఆయుష్న ఉన్నంత వరకు మనం వారికీ ప్రాణధాతా గా నిలిచి పోతాము మనిషి శరీరంలో తరగని నిధిగా దేవుడు ఇచ్చిన గొప్ప వరం రక్తం అని అందుకే మనం ప్రతి ఒక్కరం క్రమం తప్పకుండా 90 రోజులకు ఒకసారి నిర్భయంగా రక్తదానం చేస్తు చేయిస్తూ
ఆపద సమయంలో వారిని కాపాడుదాం అని అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఇండియన్ స్కూల్ యజమాని మున్నావర్ వైద్య బృందాన్ని రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ లను అందజేసి ప్రత్యేకంగా అభినందించారుఈ కార్యక్రమం లో కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు మాజీ సర్పంచ్ ఖలీం సినియర్ నాయకులు నామ రవికిరణ్ యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తుల సందడి





**సంగారెడ్డి జూలై 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**సంగారెడ్డి పట్టణంలోని ఆషాడ మాసం మూడు వా ఆదివారం సందర్భంగా సంగారెడ్డి లోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో భక్తుల సందడి వారి సంఖ్యలో నెలకొంది. మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నల్ల పోచమ్మ అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. అమ్మవారి దర్శనానికి రెండు గంటల పైన సమయం పడుతుందని భక్తులు తెలిపారు. ఆషాడ మాసం అనగానే శ్రీ రేణుక ఎల్లమ్మ అచ్చ బలనందు మరియు. శ్రీ నల్ల పోచమ్మ టెంపుల్ లకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని ఈ ఆషాడ మాసం అంటేనే బోనాలకు నిలయంగా తెలంగాణలో భారీ ఎత్తున ఏర్పాటు చేస్తారని తెలిపారు. రేణుక ఎల్లమ్మ అస్తాబల్లో పోలీసు బందోబస్తు తో మొక్కులు చెల్లించుకుని క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఇలాంటి అప్పుడు అందరూ క్యూ లైన్ లో వెళ్లి పోచమ్మ మొక్కును చెల్లించుకోవాలని ఆలయ కమిటీ వారు తెలిపారు. సంగారెడ్డిలో భారీ సంఖ్యలో భక్తులు రావడంతో అటు అస్తాబలు గాని ఇటు నల్ల పోచమ్మ టెంపుల్ గాని రెండు టెంపుల్ మధ్యలో విపరీతంగా మంది క్యూలైన్లు కట్టి చాలాసేపు రెండు గంటల తరబడి ఉంటున్నారని తెలపడం జరిగినది. ఎంతసేపైనా ప్రజలు మొక్కులు చెల్లించుకుని వెళుతున్నారు.

# ఘనంగా మోచకులస్తుల పోచమ్మ తల్లి బోనాలు



**వేములవాడ జూలై 13 తెలంగాణ దినపత్రిక :** వేములవాడ లోని మోచివాడ గాంధీనగర్ లో ఆదివారం బద్ది పోచమ్మ తల్లి బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు బద్ది పోచమ్మ తల్లికి కులస్తులు బోనాలు సమర్పించారు మోచి కులస్తుల ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో నెత్తిన బోనాలతో డప్పు చప్పులతో ర్యాలీగా ఆలయానికి తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు అనంతరం మోచికుల రాష్ట్ర మరియు పట్టాన అధ్యక్షులు కొండెపు ముత్యం మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండి పాడిపంటలు బాగుండాలి ఆ చల్లని తల్లి అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుచున్నాము అన్నారు ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు మోచికుల రాష్ట్ర మరియు పట్టాన అధ్యక్షులు కొండెపు ముత్యం,రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. బిక్షపతి ,పట్టాన ఉపాధ్యక్షులు వి. బాలయ్య , ప్రధాన కార్యదర్శి వి. లక్ష్మీరాజ్యం, కోశాధికారి కే. మహేష్ మరియు రైటర్ కే. శ్రీనివాస్, సభ్యులు చిన్న బాలయ్య, చిన్నగంగారం, సాయిలు, గోపి ,ముఖేష్, సత్తయ్య, రాజేశం, శ్యామ్, ప్రసాద్ మరియు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# బోనాలతో హోరెత్తిన బోనాల పండుగ





**కామారెడ్డి టౌన్ జులై 12 (తెలంగాణ పత్రిక) :**కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆషాడం ఆదివారం కావడంతో గల్లి గల్లి లో బోనాల పండుగ ఘనంగా తీయడం జరిగింది. ప్రతిసారి లాగా కాకుండా ఈసారి ఒకేరోజు కామారెడ్డి మొత్తం బోనాల తీయడం విశేషం. ఆషాడ మాసానికి ఆది దేవత చండీమాత కాబట్టి దీన్ని చండీమాసంగా పిలుస్తారు. ప్రకృతిని ప్రత్యక్ష దైవ స్వరూపంగా ఆరాధించడం మన సంప్రదాయం. ఆదిశక్తి వైభవ విలాసానికి ఆషాడ మాసం సంకేతం అని దేహి మహా తంత్రం పేర్కొంది. ఆదిశక్తి నుంచి విస్తరించిన రూపాలే గ్రామదేవతలని. ఆషాడంలో బోనాలు తీస్తారు 1864 లో ప్రారంభమైన ఈ బోనాల పండుగ రాష్ట్రమంతట జరుగుతుంది. గోల్కొండ జగదాంబ ఆలయంలో మొదలై బల్కంపేట ఎల్లమ్మ లాల్ దర్వాజా సికింద్రాబాద్ ఉజ్జయిని బోనాల పండుగతో ముగుస్తుంది.

ఇట్టి ఆషాడ మాసంలో కామారెడ్డి జిల్లాలో కొత్త బస్టాండ్ మైసమ్మ ఆలయ వీక్లీ మార్కెట్ మరియు చాలా కాలనీలలో మైసమ్మ పోచమ్మ ఎల్లమ్మ దేవతలకు బోనాల పండుగలో మహిళలు బోనం ఎత్తుకొని సాంప్రదాయ వస్త్రాధారణ తో పిల్లలు పెద్దలు కలిసి అమ్మవారికి సమర్పించి అందరూ బాగుండాలని అమ్మవారిని వేడుకున్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
సోమవారం, జూలై 14, 2025
కరీంనగర్



## వెంకట్రావుపేట్ లో పెద్దయ్యకు ముడుపు



మల్లాపూర్ జూలై 13 (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామ పరిధిలో ఉన్న పంటలకు పాడి పశు వులకు మరియు ఇతర ప్రానులకు ఏలాంటి చీడ పురుగుల ద్వారా పంటలు నష్టపోకుండా పశు ప్రాణుల నష్టం కాకుండా కాపాడుమని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, నీటి శాతం పెరగాలని పెద్దయ్య దేవుణ్ణి మరియు చిన్నయ్య దేవుని వేడుకుంటూ పోచమ్మ గుడిలో ముడుపు వేయడం జరిగినది, సరైన సమయంలో దేవుని ముడుపు చెల్లించుకోగలం అని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పోచమ్మ గుడిలో పెద్దయ్య దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అరె పెద్ద రెడ్డి, క్యాషియర్ మ్యాడరపు మహేష్ రెడ్డి, సభ్యులు మండ్ల రాజిరెడ్డి, ముస్కే రాజేందర్,జాల బుచ్చన్న, గాజుల శంకర్,గ్రామ యువకులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల నూతన వాల్మీకి కమిటీ ఎన్నిక అధ్యక్షుడుగా మండ్ల ఉమేష్ నాయుడు



వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ జులై 13 :చిన్నంబావి మండల వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ అధ్యక్షుడిగా బెక్కెం గ్రామానికి చెందిన మండ్ల ఉమేష్,ఉపాధ్యక్షుడిగా పెద్దమారూర్ గ్రామానికి చెందిన ఆర్.సత్యం నాయుడులను ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన కార్యదర్శి గా యాదగిరి తదితరులతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఉమేష్ మాట్లాడుతూ ఈ దేశానికి మహా గొప్ప గ్రంథం రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి వారసులమైన మాకు చెప్పుకోవడానికి గొప్ప పేరు కానీ కనీసం ప్రత్యేక వృత్తి అంటూ లేక సరైన ఉపాధి లేక అట్టడుగున పడిపోతున్నామని, బి.సి లో ఉన్న మాకు అన్ని విధాలా అన్యాయం జరుగుతుందని అందుకే జాతీయ స్థాయిలో తమల్ని ఎస్.టి లో కలపాలని చేస్తున్న ఉద్యమానికి మండలం నుంచి ఎల్లప్పుడూ సపోర్ట్ గా ఉంటూ వాల్మీకి సోదరులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేస్తామని మాట్లాడారు.కార్యక్రమంలో మండల వాల్మీకి సంఘం నాయకులు రామకృష్ణ,రాజు,సుధాకర్,నరేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఊర పండగ లో స్వల్ప లాఠిచార్జి



నిజామాబాద్ జిల్లా తెలంగాణ పత్రిక జూలై 12 :నిజామాబాద్ లో ఆదివారం సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఊర పండుగలో సరికి ప్రత్యేకత ఉంది. అమ్మవారికి బలి ఇచ్చిన తరువాత చేసే పదార్థాలను "సరి" అని పిలుస్తారు. అయితే ఈ సరిని ఇంట్లో, పొలాల్లో చల్లితే శుభాలు కలుగుతాయని ప్రజల నమ్మకం. దీంతో ఊర పండుగలో భాగంగా, వివేకానంద చౌరస్తా వద్ద సరి కోసం ప్రజలు ఎగబడ్డారు. దీంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పోలీసు భద్రత నడుమ సరిని కూడళ్లకు చేర్చారు.

## మహంకాళి బోనాల లో పాల్గొన్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట,జూలై 13, ( తెలంగాణ పత్రిక ) :సదాశివపేట పట్టణంలో ఆషాఢమాసం సందర్భంగా చాపలకెరిలో నిర్వహించిన మహంకాళి బోనాలలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణములో గౌడ సంఘం వారి బోనాలలో, గొల్లకుర్మ సంఘం బోనాలలో మరియు వడ్డెర సంఘం వారు నిర్వహించిన బోనాల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ బోనాలు నిర్వహిస్తున్న అన్ని సంఘాల భక్తులు మరియు పట్టణ ప్రజలందరూ గ్రామా దేవత యొక్క ఆశీస్సులతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మునిపల్లి సత్యనారాయణ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది క్రిష్ణ ,మాజీ కౌన్సిలర్ శంకర్,నాగరాజు గౌడ, గౌడ సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరు,శేఖర్,శరత్,రాములు గౌడ్,ప్రేమ్,లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ డీజే అసోసియేషన్ బోనాల మహొత్సవానికి హాజరైన చల్మెడ



వేములవాడ, జులై, 13, తెలంగాణ పత్రిక :వేములవాడ పట్టణ డీజే సౌండ్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, నాయకులు మల్లేశం, హింగే కుమార్, పోతు అనిల్ కుమార్, మంత సందీప్, గోపు మధు, రాకేష్, హరీష్ గౌడ్, సాయి పటేల్, డీజే సౌండ్ సిస్టం సంఘం అధ్యక్షులు నాగరాజు, నాయకులు నరసయ్య, కమలాకర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటా శ్రీనివాసరావు మరణం చిత్ర పరిశ్రమకు తీరని లోటు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, జులై ,13,తెలంగాణ పత్రిక :ప్రముఖ నటుడు కోటా శ్రీనివాసరావు మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు.విలక్షణమైన పాత్రల్లో తన నటనతో 750 కి పైగా సినిమాల్లో నటించి ఎంతో మంది ప్రేక్షలకులను మెప్పించారని గుర్తు చేసుకున్నారు. కోట శ్రీనివాసరావు మృతి సినీ లోకానికి తీరని లోటని తెలిపారు.వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నరని, సుమారు నాలుగు దశాబ్దాల పాటు సినీ, నాటక రంగాలకు ఆయన చేసిన కళా సేవ, ఆయన పోషించిన పాత్రలు చిరస్మరణీయం అన్నారు.వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డు అందుకున్న బండారి ప్రసాద్

ఆలేరు జులై 13 (తెలంగాణ పత్రిక) :ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డు అవార్డు,భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డు అందుకున్న బండారి ప్రసాద్ ముదిరాజ్
ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ ఒకవైపు పోలీసు ఉద్యోగం చేస్తూనే తను ఉద్యోగం సాధించడానికి పడ్డ కష్టం ఇంకొక నిరుపేద విద్యార్థి పడవద్దు అనే ఉద్దేశంతో స్టేట్,సెంట్రల్ పోలీస్ జాబ్స్ కు చదివే వారికోసం 2023 లో సైనిక గ్రూప్ ను స్థాపించి రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న నిరుపేద విద్యార్థులను ఉత్తేజపరుస్తూ వాట్సాప్ మాధ్యమం ద్వారా 8000 మందికి పైగా ఉచిత ఆన్లైన్ క్లాసెస్,స్టడీ మెటీరియల్స్,ప్రాక్టీస్ పేపర్స్,అందుబాటులో ఉంచడం బుక్స్,షూస్ కొనుక్కోలేని వారికి దాతల సహకారంతో వాటిని సమకూరుస్తూ ఉండడం వల్ల ఇప్పటివరకు 175 మంది





ఇండియన్ ఆర్మీ,స్టేట్ పోలీసులో ఉద్యోగాలను సంపాదించారు.ప్రతి 2 నెలలకు ఒకసారి 30 మందికి ఉచిత శిక్షణ,భోజన,వసతి సౌకర్యం కల్పిస్తూ దేశ సైనికులుగా తీర్చిదిద్దుతున్న వీరి సేవలను గుర్తించిన మనం ఫౌండేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు సైనిక గ్రూప్ ఫౌండర్ ఐన బండారి ప్రసాద్ ముదిరాజ్ కు ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డు,భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డును శ్రీ త్యాగరాయ గానసభలో అందించి ఘనంగా సన్మానించారు
ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చక్రవర్తి గారు,హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నేరేళ్ల మాల్యాద్రి గారు,మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి,సీ.ఐ పురుషోత్తం గారు,సైనిక గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్ల బిల్లు ఆమోదం చెందడం చరిత్రాత్మకం

- ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేశాము
- సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు

సంగారెడ్డి జూలై 13 (తెలంగాణ పత్రిక) టీ మాణిక్యం :స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడంపై వర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం డిజిఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డిని బీసీ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రాజకీయంగా ఎదగడానికి రిజర్వేషన్లను ఎంతగానో ఉపయోగపడతాయని నియోజకవర్గం బిసి సంక్షేమ



సంఘం అధ్యక్షులు లాడే బాలు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చరిత్ర ఆత్మకమని లాడే బాల్ పేర్కొన్నారు. 75 సంవత్సరాల నుంచి చేస్తున్నటువంటి కృషి ఫలితం నేటికీ కాంగ్రెస్ పార్టీ ఆధీనంలోనే బీసీలకు న్యాయం జరిగిందని వారు తెలిపారు. చైర్ పర్సన్ నిర్మల రెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం అనేది చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతి బీసీ కుటుంబానికి ఒక పదవి ఉంటుందని ఎలాగైనా వారు కష్టపడి అభివృద్ధి చెందే దిశగా ప్రయాణించాలని ఆమె కోరారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర ఆత్మకు నిర్ణయం తీసుకున్నదని ఎన్నికల ముందు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం అమలు చేసిందని బిసి అభివృద్ధి సంక్షేమం కి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గానికి బీసీమంత్రులు పొన్నం ప్రభాకర్ రెడ్డి శ్రీహరి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఆ దినంలో జరగడం అర్చనీయమని వారు తెలిపారు.

## బీసీలకు రాజకీయంగా ప్రాముఖ్యత ఇచ్చేందుకే 42 శాతం రిజర్వేషన్లు

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి ,జూలై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా జనాభా కలిగిన వెనుకబడిన తరగతుల కులాలకు ముందస్తుగా రేవంత్ రెడ్డి సర్కార్ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం దోమకొండ మండల కేంద్రంలోని విజయ పాల శీతల కేంద్రం పూన ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న బీసీ జనాభా దృష్టిలో ఉంచుకొని వారికి రాజకీయ రంగంతో పాటు అన్ని రంగాల్లో ప్రాముఖ్యత కల్పించాలని ఉద్దేశంతోనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటింటా కుటుంబ సర్వే నిర్వహించి బీసీలు అత్యధికంగా ఉన్నారని వారికి కనీసం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిందన్నారు. అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని



అన్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ జారీ చేసిందన్నారు. దీనిపై బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రిజర్వేషన్లపై వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. దీనిపై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా పార్టీలపై ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. ప్రజలు సహకరిస్తే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ప్రయాణం కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే బీసీ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా అమలు చేసి ఉండేదని ఆయన అన్నారు. రాబోయేది రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ సందర్భంగా దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాజీ సర్పంచ్ ఐరన్ నరసయ్య మహమ్మద్ షబ్బీర్ ఆలీని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి , అబ్రబోయిన స్వామి సీతారామ మధు, తాటిపల్లి శ్రీకాంత్, నల్లపు శ్రీనివాస్, పల్లె రామస్వామి గౌడ్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకాలను అమలు చేయాలి

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై13 (తెలంగాణ పత్రిక):స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకం లబ్దిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.ఆదివారం నాడు సిద్దిపేట బారత్ నగర్ లోని డిబిఎఫ్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్దిదారులను ఎంపిక చేసి మంత్రివర్గ సమావేశంలో చర్చించి దశల వారీగా ఆర్థిక సహాయం




అందజేస్తామని ఆశలు కల్పించి విస్మరించడం తగదన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మందిని ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకానికి అర్హులను గుర్తించి కేవలం 83 వేల భూమిలేని ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఆర్థిక సహాయాన్ని మొదటి దశ 6 వేలు అందజేసిన ప్రభుత్వం మిగతా 6వేలను అందజేయాలని కోరారు. సిద్దిపేట జిల్లాలలో 16505 మందిని భూమిలేని కూలీలను గుర్తించి కేవలం 7000 మంది కూలీలకు మాత్రమే ఆత్మీయ భరోసా కింద మొదటి విడత ఆర్థిక సహాయాన్ని అందజేశారని అన్నారు. భూమి లేదని గుర్తించిన కూలీలందరికి పథకాన్ని అమలు చేసి ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోని డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, జిల్లా అధ్యక్షులు భీమ్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొతరాజు శంకర్, జిల్లా కోశాధికారి తిరుపతి పాల్గొన్నారు.

## శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కమిషనర్ సి.వి ఆనంద్

- పాల్గొన్న డిసిపి సాధన రష్మీ పెరుమాళ్
- ఉన్నత పోలీసుఅధికారులు..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై13 తెలంగాణ పత్రిక :సికింద్రాబాద్లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల పండుగ జరుగుతున్న సందర్భంగా హైదరాబాద్ డిజి,నగర కమిషనర్ సి.వి. ఆనంద్,అధికారులతో కలసి శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయాన్ని సందర్శించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు క్యూ లైన్లు,రూట్ మ్యాప్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం



కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు వివరించారు. చైన్ స్నాచర్లు, పిక్ పాకెటర్లు, ఈవ్ టీజర్లను అదుపులో ఉంచడానికి సీ.సీటీవీ కెమెరాలు, క్రైమ్ బృందాలు, షీ టీమ్ బృందాలతో పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.ఈ ఈ సందర్భంగామహంకాళి ఆలయ పరిసరాల్లోపర్యటనలో హైదరాబాద్ నగర కమిషనర్ సి.వి. ఆనంద్ తో పాటు జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయల్ డేవిస్,



ఉత్తర మండల డిసిపి సాధన రష్మి పెరుమాల్,స్పెషల్ బ్రాంచ్ డిసిపి కె.అపూర్వా రావు,డిడి డిసిపి శ్వేత,డిసిపి ట్రాఫిక్ రాహుల్ హెగ్డే,హెడ్ క్వార్టర్స్ డిసిపి రక్షితి కృష్ణ మూర్తి,సెంట్రల్ జోన్ డిసిపి శిల్పావళి,ఈస్ట్ జోన్ డిసిపి బి.బాలస్వామి,సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి ఎస్.చైతన్య కుమార్,టాస్క్ ఫోర్స్ డిసిపి వైవి ఎస్.సుధీంద్ర,అదన అదనపు డిసిపిలు, ఏసీపిలు ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్, ఉన్నత అధికారులు,తదితర పాల్గొన్నారు...

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- గొప్ప మనసు చాటుకున్న బాల్య మిత్రులు

మంచాల జులై 13 (తెలంగాణ పత్రిక):-స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి గొప్ప మనసును చాటుకున్నారు చిన్న నాటి బాల్య మిత్రులు.తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు ఇటీవల అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయిన తోటి స్నేహితులు ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు.అడిగిందే తరువుగా మిత్రులందరూ స్పందించి తమ వంతుగా తోచిన సహాయం అందజేశారు.ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి భార్యకు అందజేశారు.వివరాల్లోకి వెళ్తే మంచాల మండలంలోని చిత్తాపూర్ గ్రామానికి చెందిన పిట్టల



మహేందర్ ఇటీవల మృతి చెందాడు.పదో తరగతి 2000-2001 సంవత్సరానికి చెందిన బాల్యమిత్రులంతా కలిసి మృతుని కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.50 వేల రూపాయలను సేకరించారు.ఆనగదును ఆదివారం స్నేహితుని భార్య,కొడుకు తోపాటు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో బాల్య మిత్రులు అందరూ ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# ఎల్లారెడ్డి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే మదన్ మోహన్



**కామారెడ్డి ,జులై 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని విద్యలో అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. విద్యను సమాజ అభివృద్ధికి మూలస్తంభంగా భావిస్తూ, నియోజకవర్గవ్యాప్తంగా పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.తాజాగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో రూ.3.5 కోట్ల నిధులతో నిర్మిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) నిర్మాణ పనులను ఎమ్మెల్యే గారు స్వయంగా సందర్శించారు.ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌లు, అధికారులతో సమావేశమై నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ నాణ్యతపై రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.అదేవిధంగా, రూ.70 కోట్ల నిధులతో నిర్మిస్తున్న అడ్వాన్స్‌డ్ ఇన్ఫర్మేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. ఇది విద్యార్థులు, యువతకు నూతన అవకాశాల ద్వారాన్ని తెరచుతుందన్నారు మరియు రూ.200 కోట్లతో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్" ఏర్పాటుకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఇది విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని తెలిపారు.

నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మతులు, వసతుల కల్పన కోసం నిధులు విడుదల చేసినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతున్నదని, చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారని పేర్కొన్నారు. "విద్యలో సమానత్వాన్ని సాధించేందుకు, ఆధునిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచడం మా ప్రధాన లక్ష్యం. ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం నాణ్యమైన విద్య పొందాలి అనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం," అని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లు, కాంట్రాక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, తాజా మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్, మార్కెట్ కమిటీ చైర్మన్, టౌన్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో శుభవార్త

- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**కల్లూరు జులై 13 (తెలంగాణ పత్రిక) :**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్.హెచ్.జి) సభ్యులకు సంతోషకరమైన వార్తను అందించింది అని సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్న ప్రమాద బీమా పథకాన్ని మరో నాలుగేళ్ల పాటు, అంటే 2029 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని అన్నారు. ఈ నిర్ణయం మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక భద్రతను మరింత బలోపేతం చేయనుందని అన్నారు.ఈ ప్రమాద బీమా పథకాన్ని స్త్రీ నిధి ద్వారా అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద ఏదైనా ప్రమాదంలో మహిళా సంఘాల సభ్యులు మృతి చెందితే వారి నామినీలకు రూ.10 లక్షల బీమా సొమ్ము అందించబడుతుంది అని వివరించారు. ఇప్పటి వరకు ఈ పథకం కింద 419 మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 204 కేసులకు రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.20.40 కోట్ల బీమా చెల్లింపులు జరిగాయి. మిగిలిన కేసులకు సంబంధించి చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోంది. ప్రభుత్వం అందిస్తున్న ఈ బీమా సౌకర్యం మహిళలను స్వయం సహాయక సంఘాల్లో స్వచ్ఛందంగా చేరేలా ప్రోత్సహిస్తోంది. ఈ పథకం ప్రభావంతో, ఇటీవల 1.67 లక్షల మంది కొత్తగా సభ్యులుగా చేరారు. అదనంగా, లోన్ బీమా కోసం 5,474 మంది రిజిస్టర్ చేసుకోగా, వీరిలో 2,663 మందికి ఇప్పటికే చెల్లింపులు పూర్తయ్యాయి. మిగిలిన వారికి కూడా త్వరలో చెల్లింపులు జరిగేలా ప్రక్రియ కొనసాగుతోంది అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు.

# సోమిరెడ్డి ని పరామర్శించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**వేంసూరు, జులై 13 (తెలంగాణా పత్రిక) :** అనారోగ్యంతో వున్న వేంసూరు మండలం వెంకటాపురం గ్రామంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సోమిరెడ్డి కారణంగా వారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కలుసుకొని, వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వెంకటాపురం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చాముండేశ్వరి అమ్మవారికి 5 వేల విరాళం అందజేత



**కామారెడ్డి, జులై 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా దోమకొండలో మహంకాళి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి రూ. 5,116 ను అందే సృజన అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి ఆలయ అర్చకులు శరత్ చంద్రశర్మ అమ్మవారి ఫోటోను అందజేసి శాలువాతో సృజనను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి , పద్మశాలి సంఘం జిల్లా మీడియా కోఆర్డినేటర్ అందే గణేష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ కేడర్ కు ఎమ్మెల్యే మట్టా ముఖ్య ఆదేశాలు జారీ



**సత్తుపల్లి, జులై 13 (తెలంగాణా పత్రిక) :**సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు. కార్యకర్తలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య ఆదేశాలు జారీచేశారు.సత్తుపల్లి నియోజకవర్గంలో ఐదు మండలంలో, ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమలు పూర్తి సమాచారం ఆరు రోజుల్లో వివరాలు సేకరించాలి అన్నారు. ప్రతి గ్రామంలో మూడు రోజుల్లో అందరి నాయకులు సమన్వయం తో గ్రామ కమిటీ లు వేసుకోవాలి అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లో వున్న 5 మండలాలు సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ లో ప్రతి వర్డ్ లో కూడ ఇందిరమ్మ ప్రభుత్వం అందించిన ప్రతి సంక్షేమ పథకం వివరాలు ప్రతి కుటుంబం దగ్గరికి పోయి సేకరించాలి అన్నారు. మండల మరియు గ్రామాల్లో ఉన్న నాయకులందరూ సమన్వయంతో ఈ రోజు నుంచి ఆరు రోజులపాటు ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించాలి అన్నారు. సేకరించిన సమాచారాన్ని వ్రాత మరియు అంకెల రూపంలో గ్రామ కమిటీ ఆమోదించి దాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అధికారిక క్యాంపు ఆఫీస్ కీ పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ, రైతు బోనస్, రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు, కూలి భరోసా, 500 కె గ్యాస్, ఆసరా పెన్షన్ లు, రేషన్ కార్డ్స్, డ్వాక్రా మహిళకి లోన్స్, సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, సీఎం ఎల్వోసీ లు యొక్క వివరాలు సేకరించాలి అన్నారు. ప్రతి గ్రామంలో ఎన్ని కుటుంబంలకి 200 యూనిట్స్ ఉచిత విద్యుత్ వొస్తుంది, ఈ 16 నెలలలో ఉచిత విద్యుత్ ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంత ఆర్థిక భారం తగ్గింది, అదేవిధంగా మీ ఊరు గ్రామపంచాయతీకి ఈ 16 నెలలలో ఊరు మొత్తం మీద ఎంత మొత్తం లబ్ధి చేకూరింది అనే గుణాంకాలతో వివరాలు సేకరించాలి అన్నారు. మీ గ్రామాలలో ఎన్ని కుటుంబంలకి రుణమాఫీ అయింది ఇంకా ఎంత ముందుకి కావాలి, గ్రామం మొత్తం మీద ఎన్ని కోట్ల రూపాయలు మీ గ్రామానికి రుణమాఫీ కింద లబ్ధి చేకూరుంది అనే వివరాలు గుణాంకాలతో సేకరించాలి అన్నారు. మీ గ్రామంలో రైతులు ఎన్ని టన్నులు సన్న ఓడ్లు పండించారు, సన్న ఓడ్లు పండించిన ప్రతి రైతుకు ఎంత లబ్ధి చేకోరింది. మీ గ్రామం మొత్తం మీద ఎన్ని కోట్ల రూపాయలు బోనస్ కింద లబ్ధి చేకూరింది అనే గుణాంకాల వివరాలతో సేకరించాలి అన్నారు. మీ గ్రామంలో ఉన్న రైతులందరికీ తెలంగాణ ఇందిరమ్మ ప్రభుత్వం ఇస్తున్న సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున రైతు భరోసా కార్యక్రమం, ఒక్క కుటుంబానికి పెట్టుబడి సాయం కింద ఎంత లబ్ధి చేకూరింది, అదేవిధంగా మీ గ్రామానికి మొత్తం రైతు భరోసా కింద ఎన్ని కోట్ల రూపాయలు లబ్ధి చేకూరిందనే గుణంగాలతో వివరాలు సేకరించాలి అన్నారు. మన ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు ఎంత మందికీ ఇచ్చాము,ఇచ్చిన వాళ్ళు ప్రస్తుతం స్టేటస్ ఏంటి, గ్రామం మొత్తం మీద ఎంత లబ్ధి చేకూరింది అనే గుణంకాలతో సేకరించాలి ఇంకా ఎంత మందికి కావాలి అనే సమాచారం సేకరించాలి అన్నారు. కూలి భరోసా కింద సంవత్సరనికి 12000 ఇస్తున్న మన ప్రభుత్వం ఎంత మందికి ఇచ్చింది ఇంకా అర్హులు ఎవరు అయినా వున్నారా, ఎన్ని కుటుంబంలకి ఇచ్చాము గ్రామం మొత్తం మీద ఎంత లబ్ధిచేకూరింది అనే వివరాలు సేకరించాలి అన్నారు. 500 కె గ్యాస్ బండ ఇస్తున్న పథకం కింద ఎంత మందికి వొస్తుంది, ఇప్పటికి ఒక కుటుంబంకీ ఆర్థికంగా ఎంత ఉపయోగం చేకూరింది, గ్రామం మొత్తం మీద 500 కె గ్యాస్ కింద ఎంత మొత్తం లబ్ది చేకూరింది అని గుణంకాలతో వివరాలు సేకరించాలి అన్నారు. మీ గ్రామం లో ఎంత మందికి రేషన్ కార్డు లో ఆడ్ అయినారు, ఎన్ని కుటుంబలకి కొత్త రేషన్ కార్డ్స్ వొచ్చాయి అనే సమాచారం సేకరించాలి అన్నారు. అదేవిదంగా మీ గ్రామాలలో డ్వాక్రా మహిళలకి ఇచ్చిన లోన్స్ వారిని ఆర్థికంగా అభివృద్ధి కొరకు ఇచ్చిన ఆర్థిక గుణంకాలతో డ్వాక్రా గ్రూప్ టీమ్ దెగ్గరికి కీ వెళ్లి సమాచారం సేకరించాలి అన్నారు. మీ గ్రామాలలో ఇచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ ఎంత ముందుకి ఇచ్చారు, కళ్యణ్ లక్ష్మి చెక్ లు ఎంతమంది కీ ఇచ్చారు, షాదీ ముబారక్ చెక్ లు ఎంతమందికి ఇచ్చారు, వాటి వివరాలు మరియు గ్రామం మొత్తం మీద ఎంత లబ్ధిచేకూరింది అనే గుణంకాలతో సేకరించి ఇవ్వాలి అన్నారు. మీ గ్రామాలకి అభివృద్ధి కీ ఇచ్చిన వివరాలు, అవి సీసీ రోడ్స్, సైడ్ డ్రైన్స్, రోడ్స్, అమ్మ ఆదర్శ కింద పాఠశాల పునర్నిర్మాణం, పంచాయతీ బిల్డింగ్స్, లైబ్రరీలు,ఎన్ని కోట్ల నిధులు మీ గ్రామానికి ఇచ్చారు, ఎన్ని పూర్తి అయినాయి, ఇంకా గ్రామానికి ఏం కావాలి అనే గుణంకాల వివరాలతో గ్రామ కమిటీ ఆమోదం తో రాత పూర్వకంగా రాసి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ క్యాంపు ఆఫీస్ లో 6 రోజుల్లో సమర్పించాలి అన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకొని గ్రామ కమిటీ లు వేసుకొని 3 రోజుల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ క్యాంపు ఆఫీస్ లో ఇవ్వాలని నాయకులు కార్యకర్తలను ఆదేశించారు.

# శ్రీ వరవర రంగనాయక స్వామి ఆలయం పవిత్రోత్సవ ఉత్సవ పూజలు

- దేవాలయం చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి





**కోదాడ : జూలై 13 :** కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలోని శ్రీ వరవర రంగనాయక స్వామి వారి దేవాలయంలో సంవత్సర కాలంలో పరమాత్మ సన్నిధిలో తెలిసి తెలియక సంభవించే దోషములు పరిహారం కొరకు పవిత్రోత్సవ ఉత్సవ పూజలను 4 రోజుల పాటు గ్రామ పెద్దలు భక్తులు సహాయ సహకారాలతో దేవాలయం చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి లక్ష్మి దంపతులు మరియు దేవాలయం ధర్మకర్త లు పాల్గొని స్వామివారికి నాలుగు రోజులపాటు ప్రత్యేక పూజలు హోమాలు అభిషేకాలు నిర్వహించారు.

ఆలయ పవిత్రోత్సవ నాలుగో రోజు సందర్భంగా పెద్ద ఎత్తున మహిళ భక్తులు పూజలో పాల్గొని. పూజ అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉల్లి నాగలక్ష్మి వీరబాబు, సాయిని సీతయ్య, కుక్కడపు గురవయ్య, కంపసాటి నాగరాజు, బలుగూరి సైదులు, లింగంపల్లి బిక్షం మరియు ఆలయ అర్చకులు తదితరులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయ ఈవో ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం



**వేములవాడ,జులై, 13, తెలంగాణ పత్రిక :**దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులననుసరించి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ యందు ఆదివారం రోజున ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాబాయి ఆధ్వర్యంలో యావన్మంది సిబ్బంది కలిసి వనమహోత్సవ కార్యక్రమం చేపట్టనైనది. దేవ స్థానం కు సంబంధించిన గురవయ్యనగర్ సమీపం లో గల భూమిలో వివిధ రకాల చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి తో పాటు కార్యనిర్వాహక ఇంజనీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్, సహాయక ఇంజనీర్, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ధారాసింగ్



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 13:**పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన శ్రీశైలం ప్రాజెక్టు నీటింపు నిర్వాసితుడు, జీవో 98 ప్రకారం ఉద్యోగాల కోసం పోరాటం చేస్తున్న రాఘవేందర్ గౌడ్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబానికి కొల్లాపూర్ బిజెపి నాయకుడు ధారాసింగ్ 5000/- వేల రూ.లు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్ట్ నిరుద్యోగ నిర్వాసితుల కోసం న్యాయపోరాటం చేస్తున్నామని కేసు హైకోర్టులో తుది దశకు చేరుకుందని, శ్రీశైలం ప్రాజెక్టు నిరుద్యోగ నిర్వాసితులకు ఉద్యోగాలు వచ్చేంతవరకు అండగా ఉంటామని, వారి పోరాటంలో తాను ముందుండి సహకరిస్తానని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు అలసత్వంతో నిర్లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తీసుకొచ్చిన జీవో ప్రకారం ప్రస్తుత ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికి రెగ్యులర్ ఉద్యోగాలు ఇస్తున్నారని, పోరాడి సాధించుకున్న తెలంగాణలో శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులు నిర్లక్ష్యాన్ని గురయ్యారని ఆయన అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు తక్షణ న్యాయం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి జీవో 98, జీవో 45 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు.

# వేములవాడలో ఘనంగా మహా దిష్టికుంభ కార్యక్రమం హాజరైన చల్మెడ









**వేములవాడ, జులై, 13, తెలంగాణ పత్రిక :**వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారికి ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహా దిష్టి కుంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు,జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, నాయకులు నీలం శేఖర్, కొండ కనుకయ్య, మల్లేశం, హింగే కుమార్, పోతు అనిల్ కుమార్, మంత సందీప్, గోపు మధు, రాకేష్, విజయ్ యాదవ్, సాయి పటేల్, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు, ఆర్యవైశ్య నాయకులు మాడిశెట్టి కృపాల్, చేపూరి రవీందర్, పైడి శ్రీనివాస్, చీకోటి శ్రీహరి, నాగరాజు, కొమ్ము నటరాజ్, కటకం శ్రీనివాస్, తాటి కొండ రాంబాబు, డాక్టర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మ కార్యక్రమాన్ని హాజరైన బిజెపి నాయకులు



**అనంతగిరి :జూలై 13 :**అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో దశదినకర్మ కార్యక్రమానికి బిజెపి పార్టీ నాయకులు పాల్గొని మాండన్ కనిరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేసి ఆ కుటుంబానికి చేయూత సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుంకర లింగారెడ్డి, జల్లా జనార్దన్ రావు, ఇస్లావత్ రవి నాయక్, మట్ట నరసింహారెడ్డి, పరిపూర్ణాచారి, అనంతగిరి బూత్ మెంబర్ మాండన్ వెంకటేశ్వర్లు, మరియు వెంకటయ్య, లాల్ సింగ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలతో పద్మశాలి సంఘం మద్దతు

- కాంగ్రెస్ యువ నాయకులు జడల శ్రీకాంత్




**వీణవంక ప్రతినిధి, జులై 13( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ ఉపాధి కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు, ఆదివారం నాలుగవ రోజున కాంగ్రెస్ యువ నాయకుడు, పద్మశాలి నేత ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలకు పద్మశాలి సంఘ సభ్యులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణం కొరకు ప్రణవ్ బాబుని కలిసిన ముదిరాజ్ కులస్తులు



**వీణవంక ప్రతినిధి, జులై 13( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలం కొండపాక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణం ముదిరాజ్ కులస్తులు కొంత వరకు సొంత ఖర్చులతో నిర్మాణం చేసుకున్నారు. శ్రావణమాసంలో జరిగే పెద్దమ్మ తల్లి జాతర కోసం గుడి పూర్తి నిర్మాణం కొరకై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబులు కలవగా, ఆయన సానుకూలంగా స్పందించి గుడి నిర్మాణానికి అయ్యే ఖర్చు లో తమ వంతుగా సహాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసు సునీల్, గ్రామ శాఖ కార్యదర్శి మ్యాడగొని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవాల రామకృష్ణ,కలవేని సంపత్, రవి కుమార్,గోపి, సమ్మయ్య,సారయ్య, శ్రీనివాస్, సుక్కయ్య, రాజయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో మార్కండేయ నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**వేములవాడ, జులై,13, తెలంగాణ పత్రిక :**వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుట్ల మధ్యలో అమ్మవారి వద్దకి చేరుకొని బద్ది పోచమ్మ అమ్మవారి కి బోనం సమర్పించి అమ్మ తల్లి అందరూ చల్లంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# న్యాయవాద కోర్సులో రెండు గోల్డ్ మెడల్ లు సాధించిన తల్లాడ మండల వాసి



**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై13 :**మండల కేంద్రంలోని నూతనకల్ నివాసి రైతు సంఘం మండల అధ్యక్షుడు కల్యాణ కృష్ణయ్య గారి కుమారుడు కళ్యాణపు మధు ఈ నెల 9వ తేదీన కాకతీయ యూనివర్సిటీ పరిధిలో న్యాయవాద కోర్సులో రెండు గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా సిపిఎం తల్లాడ మండల కమిటీ కళ్యాణపు మధుకి ఆయన స్వగృహంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, ఖమ్మం జిల్లా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన చింతలపూడి జక్కయ్య, చింతలపూడి వీరభద్రరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో మరింతగా రాణించి పేద ప్రజలకు న్యాయ సేవలు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్ రావు ,పులి కృష్ణయ్య, కార్ల కంటి శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# హెూంగార్డు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ (తెలంగాణ పత్రిక) జూలై 13 :**తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన హెూంగార్డ్ ఇటీవల మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హెూంగార్డు కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్రపటానికి నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిల్లుపాడు బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది

# తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కి ధన్యవాదాలు తెలియజేసిన తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై13 :**తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది 15 రోజుల క్రితం వరినారులు పోసి నీరు లేక ఇబ్బంది పడుతున్న రైతులను దృష్టిలో పెట్టుకొని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్ట రాగమయి కి తెలియజేయగా ఈ విషయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కి విన్నపించగా వారు వెంటనే స్పందించి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను విడుదల చేయడం జరిగింది. గోదావరి జిల్లాలు విడుదలతో రైతులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి తుమ్మల నాగేశ్వరావు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్ సూచించడం జరిగింది

# రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షులుగా గూడెపు బూదయ్య నియామకం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 13 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గూడెపు బూదయ్య, ఉపాధ్యక్షుల ుగా దిటీ నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా పెద్ద మైసన్న గారి అశోక్, కోశాధికారి గా చిన్న కర్రోళ్ల రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గూడెపు బూదయ్య మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని సంఘ సభ్యులు అందరూ తనకు తన కార్యవర్గానికి సహకరించాలని కోరారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి కుల సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం కుల బాంధవులు పాల్గొన్నారు

# 42 శాతం బీసీ రిజర్వేషన్లతో రాజకీయాలలో మారనున్న బీసీల దశ

- సామాజిక న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు బీసీలు రుణపడి ఉంటారు
- నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 13 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట కట్టుబడి తూచా తప్పకుండా ఎన్ని అడ్డంకులుఎదురైనా అధిగమించుతూ అమలు చేస్తూ ఉంటే... గత పదేళ్లుగా మాయమాటలు చెప్పి ప్రజలను మోసగించి అబద్దాలతో పాలన సాగించారని అన్నారు ముఖ్యమంత బీసీ రిజర్వేషన్ లో తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో రాజకీయంగా బీసీలకు మహర్దశ రానుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ నలభై రెండు శాతం రిజర్వేషన్లలోను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ సామాజిక న్యాయం దిశగా పాలన చేస్తు అన్ని వర్గాలకు పెద్ద పీట వేస్తూ సమన్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటూ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ ప్రజానీకమంతా ఋణపడి ఉంటామన్నారు. గత ఎన్నికల సమయంలో, భారత్ జోడో యాత్రలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కులగన చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం కులగనన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో చేసినట్లు దేశ మొత్తం కులగన చేసే విధంగా పోరాటం చేస్తామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎరుగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరి శెట్టి తిరుపతి, బీసీ అధికార ప్రతినిధి కాంగ్రెస్ నాయకులు పర్శ హన్మండ్లు, పట్టణ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, నాయకులు అక్కపెల్లి బాలయ్య, ఒరిగంటి నర్సింలు,సోషల్ మీడియా గౌరీ శంకర్, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, గుండెల్లి ప్రవీణ్ కుమార్, పెద్దవేని రాజమల్లయ్య, అజ్మీర భాస్కర్, రాజనర్సు, ఏడబోయిన ప్రభాకర్, లక్కం నాంపల్లి, వేషాల వెంకటి తో పాటు ఇతరులు పాల్గొన్నారు

# వాంకిడి లో విలువైన మద్యం పట్టివేత



**వాంకిడి జూలై 13 (తెలంగాణ పత్రిక):-** మహారాష్ట్ర నుండి అక్రమంగా తరలిస్తున్న 12 కాటన్ డబ్బాల మద్యం సీసాలను వాంకిడి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి సమయ స్ఫూర్తి తో పట్టుక ున్నారు. 363 జాతీయ రహదారి పై రాత్రి పెట్రోలింగ్ చేసే సమయం లో ఆసిఫాబాద్ వైపు అనుమానాస్పదంగా వెళుతున్న కారును ఆపి తనిఖీ నిర్వహించగా , కారులో విలువైన 12 కాటన్ డబ్బాల మద్యాన్ని గుర్తించాం అని ఎస్సై గారు అన్నారు .మద్యం సీసాల విలువ సుమారు 1.04 లక్షలు ఉంటుందని , ఇద్దరిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ గారు పేర్కొన్నారు. పెట్రోలింగ్ లో వాంకిడి ఎస్సై ప్రశాంత్ గారు, ఏ ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మాజీ ఎంపీ రావుల



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 13:** పెబ్బేరు పట్టణంలోని 10వ వార్డు లోని అబ్దుల్ ఖదీర్ మరణించిన వార్త మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పద్మ వేణు ద్వారా తెలుసుకొని మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆ కుటుంబానికి 5000 బీఆర్ఎస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించారు, భవిష్యత్తులో అబ్దుల్ ఖదీర్ కుటుంబానికి అండగా ఉంటాము అని రావుల చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వి.దిలీప్ కుమార్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల కర్రేస్వామి మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి వేణు గోపి బాబు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విశ్వరూపం సొప్పరి బీచ్ పల్లి మన్యం శేఖర్ గౌడ్ సాయిరెడ్డి ఎల్లయ్య బసవరాజు కిషోర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# అడగగానే బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 13) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కు వేములవాడ నుండి గంగాధర వయా దేశాయిపల్లి, రత్నంపేట, రామన్నపేట, బోయినిపల్లి, తడగొండ మీదుగా గంగాధర, కు బస్సు సౌకర్యానికి ప్రత్యేక చొరవ తీసుకోని అధికారుల తో మాట్లాడి బస్సు ప్రారంభనికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కి మా గ్రామస్థుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు..

# తన కుటుంబ సభ్యులతో కలిసి మహంకాళి అమ్మవారికి బంగారు ఆభరణాలను సమర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు



**సదాశివపేట, జూలై 13, (తెలంగాణ పత్రిక ) :**సదాశివపేట పట్టణం లోని మహంకాళి జాతర మహెూత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మహంకాళి అమ్మవారికి కమ్మలు మరియు ముక్కుపుడక వంటి బంగారు ఆభరణాలను స్వంతంగా చేయించి అమ్మవారికి సమర్పించి, తన సతీమణి పులిమామిడి మమత, కుమార్తె మాధవి, తనయుడు మనోజ్ తో కలిసి ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఓడి బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు వారి మిత్రులు పిల్లోడి విశ్వానాథం, బగిలి విష్ణు, నర్సింలు, తాలెల్మ రాము, బోయిని రమేష్, రాగం అనిల్, పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# సకాలంలో వర్షాలు కురవాలని శ్రీ విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు





**జమ్మికుంట జూలై 13 (తెలంగాణ పత్రిక) :** జమ్మికుంట బొమ్మల గుడి శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో సకాలంలో వర్షాలు కురవాలని కరువు కాటకాలు పోవాలని శ్రీ అన్నపూర్ణావిశాలక్ష్మి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి 15 పర్యాయాలు శ్రీ లలితా సహస్రనామ పారాయణం ఉదయం 08:30ని మిషాలకు నుండి మధ్యాహ్నం 02:30ని ముషాల వరకు పారాయణం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి వారు, భవానీ భజన మండలి భక్తులు పారాయణ చేశారు. కార్యక్రమం అనంతరం ఆలయ ప్రధాన అర్చకులుమండలేముల వేణుగోపాల్ శర్మ తీర్థ ప్రసాదం వితరణ అనంతరం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన లష్కర్ బోనాలు..

- అమ్మవారికి బోనం సమర్పించిన : డాక్టర్ కోట నీలిమ





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై13 తెలంగాణ పత్రిక :** చరిత్రాత్మకమైన సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బోనాల నేపథ్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ మూడు రోజులుగా ఆలయంలోనే తిష్ట వేసి మరీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 4 గంటలకు వేదమంత్రోచ్చరణల మధ్య ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ద్వారాలు తెరుచుకున్నాయి. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి తొలి పూజ చేసి బోనం సమర్పించారు. ఆ తర్వాత కోట నీలిమ సైతం అమ్మవారికి బోనం సమర్పించ ారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ఇతర మంత్రులకు ఆలయ సిబ్బందితో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కోట నీలిమ మాట్లాడుతూ అనాదిగా హైదరాబాద్లో బోనాల పరంపర కొనసాగుతుందన్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసామని తెలిపారు. ఆదివారం బోనాలు, సోమవారం రంగం కార్యక్రమంలో భాగంగా భవిష్యవాణి ఉంటుంది,ఈ ఈ కార్యక్రమం వీక్షించడానికి తెలంగాణ నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు పాల్గొంటారని తెలిపారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది అని నీలిమ పేర్కొన్నారు. ఇందులో భాగంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం ఆరు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. ఇందులో రెండు క్యూలైన్లు బోనాలతో వచ్చే మహిళల కోసం, ఒకటి వీఐపీ పాసులతో వచ్చే వారికి, మిగతావి సాధారణ భక్తులకు కేటాయించరు. బోనాలతో వచ్చే మహిళలతోపాటు ఐదుగురు కుటుంబ సభ్యులను అనుమతించామని కోట నీలిమ తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులు, దేవాలయం మొత్తం రంగులు, పువ్వులు,విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు 24 గంటలు పారిశుధ్య పనులు నిర్వహించేలా సిబ్బందిని నియమించారని పేర్కొన్నారు. మొబైల్ టాయిలెట్లతో ఏర్పాట్లు చేయడంతో పాటు జలమండలి అధికారులు ఐదు ప్రాంతాల్లో మంచినీటి శిబిరాలను ఏర్పాటు చేసి వాటర్ బాటిళ్లు,మంచినీటి ప్యాకెట్లు అందించారని చెప్పారు. మహంకాళి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో డీఎంఅండ్ హెచ్ వో ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి డాక్టర్లను అందుబాటులో ఉంచామని, మరోవైపు అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్సులను సిద్ధంగా పెట్టామన్నారు. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో భక్తులను అలరించేందుకు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసి తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు ప్రతిబింబించేలా కళాకారులతో కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. శివసత్తులు,జోగినుల కోసం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు అధికారులు ప్రత్యేక సమయాన్ని కేటాయించారని ఆమె తెలిపారు. అనంతరం ఘటాల ఊరేగింపు,ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించామని కోట నీలిమ తెలిపారు. బోనాలు,ఘటాల ఊరేగింపు, ఫలహారంబండి కార్యక్రమాలకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యారని ఆమె పేర్కొన్నారు. సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని ఆలయంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ సందర్భంగా కోట నీలిమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..



RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## టి బి జె పి రాష్ట్ర నూతన అధ్యక్షుడి పర్యటనను జయప్రదం చేయండి



మఠంపల్లి, జూలై 13(తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు యన్. రామచంద్ర రావు పర్యటనను జయప్రదం చేయాలని మఠంపల్లి మండల బి జె పి ప్రధానకార్యదర్శి రావుల హుస్సేన్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పలుగ్రామాలలోని పార్టీ కార్యకర్తలను కలసిన అనంతరం మఠంపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సి, నూతన పార్టీ అధ్యక్షులు నారాపరాజు రామచంద్రరావు తన స్వంత జిల్లా ఐన సూర్యాపేట కు విచ్చేయుచున్న సందర్భంగా మండలంనుండి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లి ఘన స్వాగతం పలకాలని కోరారు. ఈ సమావేశంలో మండల ఎస్సి మోర్చా అధ్యక్షులు ఆరాల సైదులు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు దుండిగల యల్లయ్య ఉన్నారు.

## రాజన్న ఆలయంలోని పలు విభాగాలను తనిఖీ చేసిన ఈఓ శ్రీమతి రాదాబాయి



వేములవాడ జూలై 13 తెలంగాణ దినపత్రిక :వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంనకు సంబంధించిన శ్రీ లక్ష్మీ నరాసింహ స్వామి టెంపుల్ గోశాలలో అభివృద్ధి పనులను ,శ్రీ బద్దీ పోచమ్మ టెంపుల్, భీమేశ్వరసదన్ వసతి గృహాలను ఈఓ శ్రీమతి రాదా బాయి ఆకస్మిక తనిఖీ చేసినారు ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో పని చేసే సిబ్బంది కి సూచనలు చేస్తూ సమయ పాలన పాటించాలని భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలి అని సూచించారు భక్తులకు ఇబ్బంది కలిగితే సంబంధింత ఉద్యోగుల పై చర్యలు తీసుకొంటాని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గోన్నారు.

## శంభీపూర్ గ్రామంలో ఘనంగా ఆషాడ బోనాల జాతర

- బోనాల వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ గ్రామంలో నిర్వహించిన ఆషాడ బోనాల ఉత్సవాలకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, భౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శాంభీపూర్ క్రిష్ణ, బుచ్చి రెడ్డి, మహేందర్ యాదవ్,125 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మరియు సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల వైభవంగా ఉరడమ్మ బోనాల మహోత్సవం





తెలంగాణ పత్రిక జూలై 13 :రాయికోడ్ :మండలకేంద్రమైన రాయికోడ్ లోని గ్రామ దేవత ఉరడమ్మకు ఆషాఢమాసంను పురస్కరించుకుని ఆదివారం గ్రామస్తులు బోనాల మహోత్సవంను వైభవంగా నిర్వహించడం జరిగింది,ముందుగా గ్రామస్తులు దప్పుచప్పుళ్లతో వాగుకు వెళ్లి గంగమ్మ తల్లికి పూజాకార్యక్రమాలు నిర్వహించి నైవేద్యం పెట్టి ఆ నీటిలో తెప్పేను విడిచి,నిండు కుండలో జలాన్ని తెచ్చి అమ్మవారికి అభిషేకం చేసి,ప్రత్యేక పూజాకార్యక్రమాలు గావించి,ఘటంను సమర్పించారు,అనంతరం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఉరడమ్మ అమ్మవారికి ఒడి బియ్యం పోసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు,తదనంతరం డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకలు,పోతురాజుల విన్యాసాలు, పిల్లలు,పెద్దలు,యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపుగా వచ్చి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు,ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించారు.

## రెడ్డిపల్లి కొత్తపల్లి మధ్య మైలురాయి తొలగింపు

- నిద్ర అవస్థలో ఆర్ అండ్ బి అధికారులు



వీణవంక ప్రతినిధి, జులై 13( తెలంగాణ పత్రిక) : వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ పరిధిలోని కరీంనగర్ కు వెళ్లే మార్గ మధ్యంలో డిబిఎం కెనాల్ దాటి వెళ్లే కొత్తపల్లి మార్గంలో జమ్మికుంట - కరీంనగర్ ప్రధాన రహదారి పక్కన, చల్లూరు 7 కిలోమీటర్ల దూరాన్ని సూచించే మైలురాయి ని తొలగించారు. మైలురాని తొలగించి, ప్రక్కన పడవేశారు. ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి ప్రభుత్వం సూచించిన రోడ్డు, నిబంధన మరిచిపోయి వ్యవసాయదారులు ఇష్టం వచ్చినట్లుగా, భూమిని కలుపుకోవడం, చెట్లను నరకడం జరుగుతుంది. కానీ, మైలు రాయి ని తొలగించాల్సిన అవసరం ఏముందని, వాహనదారులు, ప్రయాణికులు గుసగుసలాడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి సంఘటనలు కో కొల్లలుగా జరుగుతున్నాయని, ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు మేల్కొని, రోడ్డు భద్రతలో భాగంగా ఆక్రమిత రోడ్డు పక్కన స్థలాలను గుర్తించి, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బాగిర్తి పల్లి లో వనమోహత్సవంలో పాల్గొన్న షబ్బీర్ అలీ



కామారెడ్డి ,జులై 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి నియోజకవర్గం భిక్నూర్ మండలం భగీర్తిపల్లి గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మొక్కని నాటారు ఈ కార్యక్రమంలో షబ్బీర్ లతోపాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బద్దం ఇంద్రకరణ్ రెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఇక్కడూరు మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## దోమకొండలో విజయ పాల ఉత్పత్తి కేంద్రాన్ని పున ప్రారంభించిన షబ్బర్ అలీ



కామారెడ్డి, జులై 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలో విజయ పాల బి ఎం సి కేంద్రాని పునర్ ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. విజయ డైరీ చైర్మన్ తో మాట్లాడి దొమకొండ మండలానికి గ్రామీణ పాల సమీకరణ కేంద్రాలను మంజూరు చేయించినారు. విజయ పాల కేంద్రాల ద్వారా రైతులకు ఎంతో లాభదాయకం. రైతుల నుండి నేరుగా గ్రామాల్లోని పాలు సేకరించడం ద్వారా రైతులకు సంపాదన చేకూర్చుకోవచ్చు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలుకొరే ప్రభుత్వం అని తెలిపారు.

## చాముండేశ్వరి దేవికి పట్టు వస్త్రాలు సమర్పించిన ష్షబ్బర్



కామారెడ్డి ,జూలై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని చాముండేశ్వరి బోనాల పండుగ సందర్భంగా ఆదివారం అమ్మవారికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పట్టు వస్త్రాలను సమర్పించారు ఆలయ అర్చకులు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పాలకమండలి సభ్యులు షబ్బీర్ అలికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన సభ్యులు కి పాలకమండలి సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి మొమ్మెంటాను అందజేశారు
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి సభ్యులు స్థానిక మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి మా జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు స్వామి శ్రీకాంత్ సీతారాం మధు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు నాయకులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆశాఢ మాస బోనాలు

- ఉత్సవాలల్లో పాల్గొన్న సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి
- మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్



జహీరాబాద్ ప్రతినిధి జూలై13(తెలంగాణ పత్రిక) :జహీరాబాద్ పట్టణంలోని గడి విధి లో ఆదివారం జరిగిన ఆశాఢ మాస ఊరడమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్ తో కలిసి దర్శించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్ మహిపాల్ రెడ్డి అక్తర్ గోరి రంగా అరుణ్ కాశీనాథ్ ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి అశ్విన్ పాటిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి అక్బర్ జావిద్ హఫీజ్ జుబేర్ రాజు నాయక్ మల్లికార్జున్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కిరణ్ గౌడ్ జగదీశ్వర్ రెడ్డి నథానెయల్ అక్షయ్ జాడే విష్ణువర్ధన్ రెడ్డి నర్సింహా యాదవ్ పాండు యాదవ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి జులై 13(తెలంగాణ పత్రిక) :జహీరాబాద్ పట్టణంలో బోనాల ఉత్సవాల సందర్భంగా ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం గడి వీధిలో గల ఉరడమ్మ తల్లిని దర్శించుకుని అమ్మ వారి దయ వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చెర్మెన్ శ్రీకాంత్ రెడ్డి నాయకులు శివకుమార్ చెంగల్ జైపాల్ బాల్ రాజ్
సుధాకర్ పవన్ పాండు మహ్మద్ ఇమ్రాన్ షాహీద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

## మందమర్రి మున్సిపాలిటీ లో మంత్రి వివేక్ వెంకటస్వామి, మార్నింగ్ వాక్

- సమస్యలపైఅధికారులకు కఠిన సూచనలు



మందమర్రి టౌన్ జూలై 13 (తెలంగాణ పత్రిక) :మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీలో ఈరోజు కార్మిక, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మార్నింగ్ వాక్ నిర్వహించారు.ఈ సందర్భంగా,23వ వార్డు,బురుదగూడెం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రిని ప్రత్యక్షంగా అడిగి వివరించారు. అధికారుల నిర్లక్ష్యంపై అసంతృప్తిని వ్యక్తం చేసిన ప్రజలు, సమస్యలను విన్న మంత్రి వెంటనే స్పందించారు.రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పరిశుభ్రత వంటి మౌలిక సదుపాయాల కొరతపై అధికారులను తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
మంత్రి పేర్కొన్న, వర్షాకాలం నేపథ్యంలో వైరల్ ఫీవర్లు పుట్టుకొచ్చే ప్రమాదం ఉన్నందున కాలనీల్లో పరిశుభ్రత పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి.డ్రైనేజీలు క్లియర్ చేయించి, మురుగునీరు నిల్చేలా లేకుండా చర్యలు తీసుకోవాలి.టెండర్లలో పాల్గొన్న కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేస్తే బ్లాక్‌లిస్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని, ఎవరైనా బాధ్యతల నుండి తప్పించుకోలేరని హెచ్చరించారు.గడ్డం వివేక్ వెంకటస్వామి,

## అంగరంగ వైభవంగా బోనాల జాతర



మందమర్రి టౌన్ జులై 13 (తెలంగాణ పత్రిక) :మందమర్రి ఊరు రామకృష్ణ పూర్, రోడ్డు లక్ష్మీ నరసింహ స్వామి, దేవాలయము ప్రాంగణంలో ఉన్న కనకదుర్గ,అమ్మవారికి మహిళలు బోనలు సమర్పణ మహిళా భక్తులు, బొనంతో అమ్మవారికి భక్తి శ్రద్ధల తో శివ సత్తులతో(రేణుక) అర్ధం నారిశ్వ రుడి, తో బోనం తో కోలాహలంగా మారిన మందమర్రి,ఊరు రామకృష్ణ పూర్,ప్రాంత దేవాలయం నృత్యం తో అంగరంగ వైభవంగా బొనల జాతరనిర్వహించారు సముద్రాల సంతోష్, ఆచార్య, అమ్మవారికి అభిషేకం నిర్వహించారు,

## కుమ్మరి సంఘం ఆలేరు మండల కన్వీనర్ గా గంగదారి సుధీర్ కుమార్



ఆలేరు జూలై 13 (తెలంగాణ పత్రిక) :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రం నందు దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రి.నెం.87/2018 (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తించబడినది) ఆదేశాల మేరకు ఆలేరు మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, సభ్యులు గుమ్మడి రమేష్, జివికపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో నూతన ఆలేరు కుమ్మర సంఘం మండల కన్వీనర్ గా గంగదారి సుధీర్ కుమార్, కో-కన్వీనర్ గా కొరుటూరు ఉపేందర్ , జివికపల్లి సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు ఆలేరు మండల కమిటీ సభ్యులుగా కందికొండ సాగర్, కొరుటూరు శ్రీనివాస్, విజ్జగిరి లక్ష్మీనారాయణ, శనిగారం రవీందర్, తేరాల రమేష్, గంగదారి మహేందర్, గంగదారి రాజు, గంగదారి పరమేష్, గంగదారి శ్రావణ్, గంగదారి సాగర్, గంగదారి సాయి కిరణ్ , శనిగారం సత్యనారాయణ, పారెల్లి ఆంజనేయులను ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ కుమ్మరి సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. నూతన మండల కన్వీనర్ ఎన్నికైన గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో సందడి చేసిన కలివి వనం మూవీ టీం

- బద్ది పోచమ్మకు బోనం తీసిన హీరోయిన్ నాగదుర్గ



వేములవాడ జూలై 13 తెలంగాణ దినపత్రిక :ఏ.ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై నిర్మితమై త్వరలో విడుదల కాబోతున్న పక్క ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ మూవీ కలివి వనం టీం సభ్యులు ఆదివారం వేములవాడలో సందడి చేశారు. టీం సభ్యులందరూ కలిసి ఆషాడ మాసం సందర్భంగా శ్రీబద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు రాజు నరేంద్ర తో పాటు హీరోయిన్.... మాట్లాడుతూ మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిల నిర్మాణ సారథ్యంలో గ్రామీణ నేపథ్యంతో పాటు చిన్నారులే ఇతివృత్తంగా తీసిన ఈ సినిమా త్వరలోనే విడుదల కాబోతుందని, ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ గా, చిన్నారులను ఆకట్టుకునేలా ముందుకు వస్తున్న ఈ సినిమాను ప్రజలందరూ ఆదరించాలని కోరారు.

## క్రెడా ఆధ్వర్యంలో బోనాల పండుగ మహోత్సవం



కామారెడ్డి టౌన్, జులై 13 (తెలంగాణ పత్రిక ) : కామారెడ్డి టౌన్ కొత్త బస్టాండ్ సమీపంలో గల మైసమ్మ తల్లి బోనాల పండుగ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఇట్టి బోనాల పండుగ మహోత్సవాన్ని కామారెడ్డి రియల్ ఎస్టేట్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున బోనాలు ఊరేగింపుతో తీసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి కన్నుల పండుగగా జరిపారు.

# శిశు మందిర్ తల్లి లాంటిది

- మేము చెట్టు కొమ్మల చిగురుస్తున్నాము
- 1997- 1998 పదవ తరగతి విద్యార్థుల సమ్మేళనం



**జమ్మికుంట జూలై 13 (తెలంగాణ పత్రిక) :**జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 1997 - 98 పదవ తరగతి విద్యార్థి విద్యార్థుల సమ్మేళనం లో విద్యార్థుల అనుభవాలను వెల్లుబుచ్చుతూ మా గురువుల బోధన వల్ల మా సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ మీ స్థిరపడ్డామని అలాంటి మా పాఠశాలను మా తల్లిదండ్రుల కంటే ఎక్కువ ఆహ్వానిస్తూ మా గురువు చెప్పిన విద్యను మా పిల్లలు కూడా అందించాలని సంకల్పంతో, మా పిల్లలను కూడా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్థానికంగా ఉన్న కొంతమందిని చదివిస్తున్నామని వారు అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో ఆవాల రాజా రెడ్డి, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్,ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్,పూర్వాచార్యులు బుర్ర శివయ్య, వీరప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి మొదలగువారు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా బీర్ల ఫౌండేషన్ సేవలు



**ఆలేరు జులై 13 (తెలంగాణ పత్రిక) :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన బోడ మల్లయ్య అనారోగ్య రీత్యా రోజు బయోప్యాప్ మిషన్ రోజు వాడాలని డాక్టర్ల చెప్పడంతో మిషన్ కొనడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారిని కలిసి సమస్య చెప్పగా వెంటనే స్పందించిన ఆయన మిషన్ కొనడానికి 25000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి పేద కుటుంబానికి అండగా బీర్ల ఫౌండేషన్ ఉంటుందని, విద్య, వైద్యం, పేదింటి ఆడపిల్ల పెళ్లికి పెళ్లి కనుక లకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఫౌండేషన్ ముందుకు సాగుతుందని, అంతేకాకుండా పేదలకు ఎలాంటి కష్టమొచ్చినా బీర్ల అనిత సారథ్యంలోని బీర్ల ఫౌండేషన్ అండగా ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం బోడ శ్యామల మరియు శర్బానపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మరియ బీర్ల ఫౌండేషన్ ఛైర్మన్ బీర్ల అనిత ఐలయ్య గార్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదల్ మండల అధ్యక్షుడు సైదాపురం సురేష్, గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్, మండల నాయకులు నాయకులు బుగ్గ నవీన్, బోడ నరేష్, సీత సత్యనారాయణ, బోడ నర్సింహులు తదితరులు ఉన్నారు.

# నంగునూరులో కప్ప తల్లి ఆట ఆడిన చిన్నారులు

- వానలు కురవాలని కప్పల ఊరేగింపు
- కప్పల పెళ్ళి చేసి నీటిలో వదిలిన బాలలు



**నంగునూరు, జులై 13 (తెలంగాణ పత్రిక):**కార్తులు కరిగి పోతున్నాయి. వానాకాలం తరిగి పోతోంది. అయినా సరైన వర్షాలు కురవక పోవడంతో రైతులు అల్లాడి పోతున్నారు. వర్షాభావ పరిస్థితుల నుంచి గట్టేకించి వానలు కురిపించాలని వేడుకుంటూ ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో రైతు కుటుంబాలకు చెందిన చిన్నారులు కప్ప తల్లి ఆట ఆడారు. కప్పల ఊరేగింపు నిర్వహించి కప్పల పెళ్ళి జరిపారు. నంగునూరులోని కొంగల చింత వీధిలో చిన్నారులు కప్ప తల్లి ఆట ఆడారు. కప్పలను రోకలికి కట్టారు. రోకలిని మోస్తూ కప్పలకు, గ్రామ దేవతలకు, బొడ్రాయికి పూజలు చేశారు. వర్షాలు కురవాలని వేడుకొన్నారు. వర్షాలు కురవాలని పూజలు చేస్తూ, దేవుళ్ళను ప్రార్థిస్తూ పాటలు పాడారు. వానలు కురవాలి వానదేవుడా మా పంట చేళ్లన్నీ పండాలి వానదేవుడా అని పాడుతూ ఇంటింటికీ తిరిగారు. ఇంటి ముందు వచ్చినప్పుడు మహిళలు బిందెలతో నీళ్ళు తెచ్చి కప్పలకు, పిల్లలకు జలాభిషేకాలు చేశారు. అనంతరం కప్పల పెళ్ళి నిర్వహించి నీళ్ళలో వదిలి వేశారు. దీనిని "కప్పల పెళ్లి" లేదా "కప్పల ఊరేగింపు" అని కూడా అంటారు. నంగునూరులో వర్షాలు కురవాలని రైతు కుటుంబాలకు చెందిన పిల్లలు ఈ వినూత్న కార్యక్రమం చేపట్టారు. వర్షాల కోసం రైతులు కప్ప తల్లి వివాహం నిర్వహిస్తే వాన దేవుడు కరుణించి సకాలంలో మంచి వర్షాలు కురుస్తాయని ప్రజల నమ్మకం. కప్పలు నీటికి ప్రతీక అని వాటికి వివాహం జరిపితే తప్పక వర్షాలు కురుస్తాయని వారి విశ్వాసం.

# ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర పోరాటం

- సిద్దిపేట జిల్లా మహాసభలను విజయవంతం చేయండి
- గడిపే మల్లేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ




**హుస్నాబాద్, జూలై 13 (తెలంగాణ పత్రిక) :**ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ గడిపే మల్లేష్ అన్నారు. ఆదివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు ఈ నెల 16 న జరిగే సిద్దిపేట జిల్లా మహాసభలు హుస్నాబాద్ పట్టణం లోని కేజేఆర్ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభల ద్వారా కార్మిక, కర్షక, సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణకు మరియు వారి సమస్యలపై సిపిఐ పార్టీ చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలను అన్ని సామాజిక వర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు, కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# దోమకొండ చాముండేశ్వరి ఆలయానికి పోటెత్తిన బోనాలు



**కామారెడ్డి జూలై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయానికి అమ్మవారికి ఆదివారం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి ఒక బోనం అమ్మవారికి సమర్పించారు మహిళలు అతి పవిత్రమైన ఒక్క పొద్దుతో పరిశుభ్రంగా ఉండి అలంకరించిన బోనాలను అమ్మవారికి రెండు గంటల పాటు లైన్లో నిల్చుని సమర్పించి వెళ్లారు వేల సంఖ్యలో మహిళలు బోనాలను అమ్మవారికి సమర్పించడానికి ఆలయానికి రాగా ఆలయం అంతా బోనాలు మహిళలు భక్తులతో నిండిపోయింది చాముండేశ్వరి బోనాల పండుగ సందర్భంగా ఆదివారం ఆలయ కంటి వారు ఉదయం అమ్మవారికి అభిషేకాలు అలంకరణతో ప్రారంభించారు ఉత్సవాలను ఏడు గంటలకు ఘటం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించడం జరిగింది 10 గంటల 30 నిమిషాలకు రంగం కార్యక్రమం నిర్వహించారు అనంతరం కావు కార్యక్రమం నిర్వహించారు మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులు బోనాలను అమ్మవారికి బోనాలు సమర్పించడానికి బారులు తీరారు బోనాల ఉత్సవాలలో వేలాది మంది భక్తులు ఇతర ప్రాంతాలు గ్రామాల నుండి చేరుకొని పాల్గొన్నారు బోనాల ఉత్సవాలలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు పట్టు వస్త్రాలతో సభ్యులకు ఆలయ కమిటీ ప్రతినిధులు స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనను కంటి చైర్మన్ పాలకవర్గం సభ్యులు శాలువా
మేమంటతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు
స్వామి శ్రీకాంత్ రెడ్డి నాయకులు నర్సారెడ్డి సీతారామ ది మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి
మాజీ ఎంపీటీసీలు నల్ల శ్రీనివాస్ రామస్వామి గౌడ్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ లో ఘనంగా పోచమ్మతల్లి భోనాల జాతార

- బోనాల జాతరకు కు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు



ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కు మున్నూరు కాపు సంఘం పెద్దలు శాలువాతో సత్కరించారు.

**కరీంనగర్ టౌన్,జూలై13 (తెలంగాణ పత్రిక) :**దప్పుచప్పుల్లు, శివసత్తుల పూనకాలు,పోతురాజుల వేశాలు,బోనాలెత్తిన మహిళలతో ఆషాడమాసంలో పోచమ్మతల్లి భోనాలు అట్టహాసంగా సాగాయని బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కళ్ళుషాక, కోడి పుంజు యాటలతో మొదటి మొక్కులు అందుకునే పొలిమేర దేవత పోచమ్మతల్లి భోనాల జాతర కరీంనగర్ నగరంలో ఘనంగా జరిగింది. ఆషాడమాసంలో మూడోవ ఆదివారం రోజు నగరంలోని భగత్ మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో జరిగిన పోచమ్మ తల్లి భోనాల జాతరకు బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నెత్తిన బోనమెత్తి,బోనాల ఊరేగింపును ప్రారంభించారు. పెద్ద ఎత్తున మహిళలతో కలిసి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు బోనమెత్తుకొని ఊరేగింపు తో పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పోచమ్మతల్లి భోనాల జాతరకు సౌకర్యాలు కల్పించిన సునీల్ రావు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సంధర్భంగా బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ భగత్ నగర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మతల్లి భోనాల జాతర మహోత్సవం లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున మహిళలు భోనాలు ఎత్తుకొని శివసత్తుల పూనకాలతో దప్పు చప్పుల్ల మద్య బోనాల పండగ వైభవంగా జరిగిందని తెలిపారు. పోచమ్మతల్లి, పెద్దమ్మతల్లి, ఎల్లమ్మతల్లి, మైసమ్మతల్లి, మహాకాళి అమ్మవారకి ఇలా భోనాలు, కళ్ళు శాఖ, యాజ పుంజులతో ప్రజలు మొక్కులు చెల్లించుకోవడం తెలంగాణ రాష్ట్ర ప్రజల సంస్కృతి సాంప్రధాయం అన్నారు. ప్రతి కుటుంబంలో ఎలాంటి శుభకార్యక్రమం ప్రారంభం చేసిన మొట్ట మొదటి సారిగా పోచమ్మతల్లిని కొలుస్తారని అన్నారు. ఆషాడమాసంలో ప్రత్యేకంగా ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి... పంటలు పండి ప్రజలు ఆరోగ్యంగా జీవించాలనే ఉద్దేశంతో అమ్మవార్లకు భోనాలతో మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితిగా వస్తుందన్నారు. మున్నూరు కాపు సంఘం పోచమ్మతల్లి దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తానని సునీల్ రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వెంకన్న, సంఘ ఉపాధ్యక్షులురవీంధర్, సంఘ నాయకులు తోట వెంకట రాములు, కర్ర సత్తయ్య, అంజనే యులు, స్థానికులు ఉపెందర్, వెంకటరావు, రాజ్ ప్రభాకర్, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిరిసిల్ల డిపో నుంచి దైవదర్శన టూర్ ప్యాకేజీ




**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూలై 13 :**సిరిసిల్ల డిపో నుండి స్పెషల్ టూర్ ప్యాకేజీ లో భాగంగా ఆదివారం ఐదవ బస్సును డిపో మేనేజర్ ఏ ప్రకాష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇంతక ముందు వెళ్లినటువంటి టూర్ ప్యాకేజీ బస్సులో ప్రయాణించినటువంటి ప్రయాణికులు చెప్పినటువంటి విజ్ఞప్తులు ఏమనగా చిలుకూరు బాలాజీ, భద్రాచలం,పంచరామాలు, సింహాచలం,అన్నవరం,రామప్ప,లక్నవరం ఇలాంటి సందర్శనలు మునుముందు ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్కువ బస్సులు కల్పించాలన్న కోరిక మేరకు ఈ ఐదవ బస్సును ప్రారంభించామని అంతే కాకుండా సిరిసిల్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే యాదగిరిగుట్ట-సురేంద్రపురి-బంగారు శివ లింగం-స్వర్ణగిరి టెంపుల్స్ దర్శనానికి స్పెషల్ డీలక్స్ బస్సును నడుపుతున్నట్లు సిరిసిల్ల డీఎం తెలిపారు.తేది 20-07-2025 ఆదివారం రోజున ఉదయం 5 గంటలకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుంచి డీలక్స్ బస్సు బయలుదేరి యాదగిరిగుట్ట, సురేంద్రపురి, బంగారు శివ లింగం, స్వర్ణగిరి దేవాలయాల దర్శనానంతరం తిరిగి అదే రోజు రాత్రి సిరిసిల్లకు చేరు తుందని తెలిపారు. పెద్దలకు రూ.750, పిల్లల కు రూ.450 చార్జీ ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్టిఐ వర్జిలాల్,టిఐ3 బాపురెడ్డి, టిడిపి చైర్మన్ రామ్ రెడ్డి నాయక్ , సంతోష్ నాయక్ , మల్లేష్ ,ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# డేంజర్ జోన్ లో ట్రాన్స్ ఫార్మర్లు



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గాజుల రామారం సర్కిల్ పరిధిలోని ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. సర్కిల్ పరిధిలోని మహదేవపురం, బాలయ్యభస్తి లలో ఓ ప్రైవేటు స్కూల్ పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతి సరిగ్గా లేకపోవడంతో చుట్టూ చెత్తాచెదారం చెట్లు పెరిగి ప్రమాద అంచులో ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణ లోపించి తమకు శాపంగా మారుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 901 ట్రాన్స్ ఫార్మర్లు ఉండగా ఇందులో సగానికి పైగా ప్రమాదకరంగా మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలోని 55 లక్షలకు పైగా విద్యుత్ కనెక్షన్లు ఉండగా వాటికి విద్యుత్ సరఫరా కోసం లక్ష 30 వేలకు పైగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నాయి. వీటి నిర్వహణ కోసం సెక్షన్, సబ్ డివిజన్, డివిజన్ సర్కిల్ కార్యాలయాలు ఉన్నాయి. 9 సర్కిల్ లు 25 డివిజన్ లో పరిధిలో లక్ష 30 వేలకు పైగా డిటిఆర్ లలో సగానికి పైగా రక్షణ వలయం లేకపోవడంతో ప్రమాదం అంచుల్లో ఉన్నాయి. బస్తీలు, కాలనీలు, స్కూల్ పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను పట్టించుకునే వారే కరువయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలోని జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, కూకట్పల్లి, మేడ్చల్ తదితర ప్రాంతాలలో ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయని స్థానిక ప్రజల నుంచి వస్తున్న ఆరోపణలు. నియోజకవర్గంలోని గృహాలకి, స్కూల్స్ కి సమీపంలో ఏర్పాటుచేసిన ట్రాన్స్ ఫార్మర్లతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని జనం బెంబేలెత్తుతున్నారు. ట్రాన్స్ ఫార్మర్ల కింద ఏర్పాటు చేసిన ఫ్యూజ్ బాక్స్ లకు మూతలు లేకపోవడమే కాకుండా అవి చిన్న పిల్లలకు అందే ఎత్తులో ఉండడం గమనార్హం. రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో చుట్టూ చెత్తాచెదారం ఉండటం చెట్లు పెరగడం రక్షణ వలయం లేకపోవడంతో ప్రమాద గంటికలు మోగిస్తున్నాయి. గతంలో ట్రాన్స్ ఫార్మర్ల వద్ద మూత్ర విసర్జన చేస్తూ అనేక ప్రమాదాలు జరిగాయి. ఇలాంటి వాటిని మార్చాలని అప్పట్లో నిర్ణయం తీసుకున్నప్పటికీ అధికారుల అలసత్వం కారణంగా మర్చిపోయారు. ప్రమాదం జరిగినప్పుడు పరుగులు పెట్టడం, అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనంలా కనిపిస్తుందని స్థానికుల ఆరోపణ. ట్రాన్స్ ఫార్మర్ల నిర్వహణ కోసం నిధులు మంజూరు అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహదేవపురం బాలయ్య నగర్ పలు బస్తీలలో ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయని స్కూల్స్ పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల నిర్వహణ సరిగ్గా లేక ఎలాంటి ప్రమాదాలు వస్తాయోనని ప్రజల ఆవేదన. ఈ ట్రాన్స్ ఫార్మర్ల సమీపంలోనే ప్రజలు, మూగజీవాలు ఎక్కువగా తిరగటం ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్ ఫార్మర్లు ఎలా పనిచేస్తాయి...
ట్రాన్స్‌ఫార్మర్ అనేది విద్యుత్ శక్తిని ఒక సర్క్యూట్ నుండి మరొక సర్క్యూట్‌కు బదిలీ చేసే ఒక విద్యుత్ పరికరం. విద్యుత్ పంపిణీ వ్యవస్థలలో వోల్టేజీని మార్చడానికి, ఎలక్ట్రానిక్ పరికరాలలో వోల్టేజీని సర్దుబాటు చేయడానికి, పారిశ్రామిక పరికరాలలో వోల్టేజీని నియంత్రించడానికి ఉపయోగపడతాయి.ట్రాన్స్ ఫార్మర్లు ఎందుకు ప్రమాదమైనవి...మెకానికల్ ఫెయిల్యూర్ ఎలక్ట్రికల్ సమస్యల కారణంగా ట్రాన్స్ ఫార్మర్లు మంటలను ఆర్పుతాయి. కాబట్టి వీటిని సరిగ్గా నిర్వహించకపోతే మంటలకు కారణం అవుతాయి. మెరుపు దాడులు ఇతర చెడు వాతావరణాలు కూడా ట్రాన్స్ ఫార్మర్లు కాల పరిమితిలో 2.4 శాతం అగ్ని ప్రమాదానికి కారణం అవుతాయని అంచనా వేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ముఖం చాటేసిన రుతుపవనాలు

- ఆందోళనలో అన్నదాతలు
- మొలకెత్తిన విత్తనాలు ఎండిపోతున్నాయి



**హుస్నాబాద్ జులై 13 (తెలంగాణ పత్రిక) :**రుతుపవనాలు ముందే రావడంతో అక్కడక్కడా వర్షాలు పడడంతో రైతన్నలు ముందుగానే విత్తనాలను నాటుతున్నారు పత్తి మొక్కజొన్న తదితర పంటలను వేసిన ప్రస్తుతం వర్షాభావం లేకపోవడంతో రుతుపవనాలు ముఖం చాటేయడంతో రైతన్నలు వర్షాల కోసం ఎదురుచూసి ఆందోళన చెందవలసిన పరిస్థితి ఏర్పడింది. హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా గత 12 రోజుల క్రితం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఇక వర్షాలు కురుస్తాయనే ఆశతో విత్తనాలు విత్తారు. ప్రస్తుతం ఎండలు దంచి కొడుతుండడంతో పత్తి, మొక్కజొన్న విత్తనాలు మొలకెత్తక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. తొలకరి వర్షాలు కురియడంతో పత్తి, మొక్కజొన్న విత్తనాలు నాటిన రైతులు, తర్వాత వరుణుడు ముఖం చాటేయడంతో మొలకలు కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. వర్షాలు పడకపోవడంతో ఆకాశం వైపు చూస్తున్నారు. కొన్ని గ్రామాల్లో వర్షాలు కురియాలని కప్పతల్లి ఆటలు ఆడుతున్నారు. వానాకాలంలో సుమారు 12 రోజుల క్రితం కురిసిన వర్షాలకు దాదాపుగా రూములు సాగు చేసే విత్తనాలు విత్తుకున్నారుఎండలకు మాడిపోతున్న మొలకలు.!
విత్తనాలు నాటిన దగ్గర నుంచి నేటి వరకు వర్షాలు కురియకపోవడంతో విత్తనాలు మొలకెత్తడం లేదని, మొలకెత్తిన విత్తనాలు ఎండలకు మాడిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. దీంతో పత్తి, మొక్కజొన్న విత్తనాలు కాపాడుకునేందుకు రైతులు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. బావుల్లో ఉన్న నీటితో స్పింక్లర్లు ఏర్పాటు చేసి మొక్కలకు నీరు అందిస్తున్నారు. మరికొంత మంది రైతులు నీళ్లు పారిస్తున్నారు. వ్యవసాయ బావుల్లో సైతం నీరు లేదు. వర్షాలు కురిస్తేనే భూగర్భ జలాలు పెరిగి బావుల్లో నీటి మట్టం పెరిగే అవకాశం ఉందని రైతులు అంటున్నారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# పాల్వంచలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘువేందర్ విస్తృత పర్యటన

■ పలు కుటుంబాలను పరామర్శించిన వనమా రాఘవ






కొత్తగూడెం ఆర్ సి జూలై 13 (తెలంగాణ పత్రిక ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 1) పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ పెద్దమ్మ గుడి చైర్మన్ గంగిరెడ్డి సుందర్ రెడ్డి సోదరుడు గంగిరెడ్డి వెంకటరెడ్డి యాక్సిడెంట్లో రాత్రి మరణించగా ఆయన మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన వనమా రాఘువేందర్2) పాత సూరారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్. నాయకులు శివ నాయనమ్మ నువ్వుల నాగరత్నం ఆకస్మిక మృతి పట్ల సంతాపం తెలియజేసి ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన వనమా రాఘవ3) పాల్వంచ మండలం పుల్లయ్య గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నీరుడు రామారావు ఇటీవలే ఆక్సిడెంట్ లో ఇటీవల మృతి చెందారు, రామారావు కుటుంబానికి ధైర్యం చెప్పి చిత్రపటానికి నివాళి అర్పించిన వనమా రాఘువేందర్

4) పాత పాల్వంచ నివాసి దండోరా బజార్ కు చెందిన మాజీ మున్సిపల్ కార్మికుడు కంచర్ల సాయిలు అనారోగ్యంతో నిన్న రాత్రి మృతి చెందారు, వారి కుటుంబానికి ధైర్యం చెప్పి పార్థివదేహానికి ఘన నివాళి అర్పించిన వనమా రాఘువేందర్

5) అనారోగ్యంతో బాధపడుతున్న పాత పాల్వంచ నివాసి చర్ల ముత్తయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి వారి బాగోగులు వనమా రాఘువేందర్ వాకబు చేశారు,ఈ కార్యక్రమంలో,వనమా రాఘవ, వెంట పాల్వంచ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పూసల విశ్వనాథం,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డిష్ నాయుడు, బి ఆర్ ఎస్ వి. నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్, తెలంగాణ సురేష్, డాక్టర్ యుగంధర్ రెడ్డి, కలగట్ల నాగిరెడ్డి, మార్గం అంకయ్య, శ్రీశైలం, పాత సూరారం మాజీ సర్పంచ్ గుగులోతు రాంబాబు,జక్కుల వెంకటేశ్వర్లు, నీరుడు రామకృష్ణ, కాసుమల్ల ఉదయ భాస్కర్, నీరుడు కృష్ణ, శెట్టిపల్లి రాంబాబు, వీరన్న,పాండురంగాపురం చిన్నారెడ్డి, తంబళ్ల నాగ సత్యం, గంగపురి బ్రహ్మం, కంచర్ల వెంకన్న, వాసుమల్ల గౌతమ్, కంచర్ల ప్రవీణ్, కంచర్ల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# సిరి పిల్లల ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



మల్లాపూర్, జూలై 13 : (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో ఆదివారం మెట్పల్లికి చెందిన సిరి పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య 90 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిలుక చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరూ అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం చేయవద్దని సూచించారు. ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు పిల్లలకు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ చిలుక చైతన్యను వివిధ పార్టీల నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, మాజీ జడ్పీటీసి సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, పద్మశాలి మండల అధ్యక్షుడు అయ్యోరి దశరథం, వీడీసీ చైర్మన్ గంగరాజం, నాయకులు పూండ్ర శ్రీనివాస్ రెడ్డి, ముద్దం శరత్, కోటగిరి ఆనంద్ గౌడ్, లవంగ శివ, సరికెళ్ల మహిపాల్, ముద్దం సత్యం, ఆర్ఎంపీలు నరేందర్, గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

# బోనాలపండుగ,విశిష్టత,సామాజిక ఐక్యత

■ లెక్చరర్ ఉమాశేషారావు వైద్య



కామారెడ్డి ,జూలై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్రానికి చెందిన బోనాల పండుగ జాతీయ మరియు సాంస్కృతిక వైభవం కుప్రతీక.ప్ర పజలురోగ ాలు,వ్యాధులు, సమస్యలు తలెత్తకుం డా అమ్మవారిని రక్షణ ఉండ మ ని బోనాలతో తమ మొక్కు తీర్చుకోవడ ందీనిఉద్దేశం.జీవితం కాపాడితే బోనం సమర్పి స్తాం అని మొక్కుతారు.ఈ పండుగమహంకాళి,ఎల్లమ్మ ,మైసమ్మ వంటి శక్తి దేవతల కు ప్రతి రూపంగా చేస్తారు.శక్తి స్వరూపమైన అమ్మవారిని పూజించడంవల్లరక్షణ,ఆరోగ్యం,శాంతి లభిస్తాయని నమ్మ కం. బోనం అనగా మెత్తటి ఇత్త డి,మట్టిపాత్ర లోఅన్నము, బెల్లం,పెరుగు ,పులిహోరమొదలై నవి నింపి దానిపై నిమ్మకాయ ఉంచి మహిళలుతలపైఉంచు కొని అమ్మవారికి సమర్పిస్తా రు.పండుగ సందర్భంగా కోలా టాలు,డప్పువాయిద్యాలు,పో తారాజులవిన్యాసలు,పోతారాజులనుఅమ్మవారికి ప్రతినిధు లు గాభావిస్తారు.వారుపసుపు బట్టలు ,కొరడాలు తో తాండ వం చేస్తారు.స్త్రీలు పట్టు చీర లు ధరించి,కళ్ళకు పసుపు ధరించి సంప్రదాయ దుస్తుల్లో అగుపిస్తారు.హైదరాబాద్లో గోల్కొండ,లాల దర్వాజ,అక్కన్న,మాదన్న ,ఉజ్జయినీ,వరంగ ల్ భద్రకాళి,వాటిలో బోనాల పండుగఘనంగా జరుగుతుంది.అ మ్మవారి కి ప్రభుత్వం పట్టు వస్త్రాలనుసమర్పిస్తుంది.బోనా లతో రంగం ఒక ప్రత్యేకత, శివ సత్తులు భవిష్యవాణిచెపు తారు.ఇది ఎంతో మంది ఆసక్తి గా తిలికిస్తారు.ఇది అమ్మవారే పలికించినట్లు నమ్ముతారు తెలంగాణ లోమరో ప్రత్యేక ప్రాంతం కామారెడ్డి జిల్లాలో ని దోమకొండ లో పెద్ద ఎత్తున మహంకాళి అమ్మవారికి పెద్ద ఎత్తున బోనాల పండుగ నిర్వహిస్తార ు.మహారాష్ట్ర,బీవండి,పూణే, సరిహద్దు జిల్లాల కరీంనగర్, సిరిసిల్ల,మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తా రు. ఈ రోజే అంటే ఆశాడం రెండవఆదివారం రోజు జరు పుతారు.బంధ ువులు,ఆడపిల్ల లను పిలిచి బట్టలు పెట్టడం,

విందు బోజనాలను ఏర్పాటు చేసుకుంటారు.ఈ రోజు బి.సి,ఎస్.సీ.ఎస్.టి,మైనారిటీ ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ అలీషబ్బీర్ గారు ప్రత్యేక అతీతులు గాఅమ్మవా రికిపట్టువస్త్రాలుసమర్పించారు.కామారెడ్డి ,నిజామాబాద్జిల్లా లో ఒక ప్రత్యేక స్థానం దోమకొండ బోనాలు,తెలంగాణ సంస్కృతివైభవచిహ్నంబోనాలు.

# ఒకే వేదికపై హాజరైన పూర్వ విద్యార్థులు

■ అ"పూర్వ" సమ్మేళనం



రాయికల్ జూలై 13(తెలంగాణ ప్రతిక):ఇరవై ఎనిమిది ఏళ్ల క్రితం..అంతా ఒకే బడిలో..ఒకే తరగతి లో చదువుకున్న విద్యార్థులు ..పెళ్లిళ్లు, ఉద్యోగాలు,కుటుంబ బాధ్యతల్లో ఎవరికి వారు ఇన్నాళ్లు కాలం గడిపారు.ఒక్కసారి ఆనాడు చదువుకున్న బాల్య స్నేహితులందర్నీ కలవాలన్నా ..పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి నాంది పలికింది.జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం బాలుర పాఠశాలలో 1996 -1997 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులందరూ ఆదివారం మండలంలోని మూట పెల్లి గ్రామంలో వేదికగ సమావేశం అయ్యారు.పాఠశాల దశలో చేసిన అల్లరి పనులు,ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు,ఎవరెవరు ఎక్కడ స్థిరపడ్డారన్న విషయాలు,ఇలా ఎన్నో అంశాలు ఇరవై ఎనిమిది సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు ఎంతో సంతోషంగా ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థి దశలో జరిగిన సంఘటనను గుర్తుకు తెచ్చుకున్నారు.ఒకనాటి స్నేహాన్ని... అప్పట్లో జరిగిన మధురానుభూతులను ఒక్కొక్కటిగా స్మరించుకుంటూ...ఆనంద డోలికల్లో మునిగి పోయిన పూర్వ విద్యార్థులు... ఇందుకు ఒక వేదికను ఏర్పాటు చేసుకుని చిన్న నాటి అనుభవాలు, విద్యా భోదన చేసిన గురువులతో సాగిన సంఘటనలను యాది చేసుకుంటూ... ఆడుతూ పాడుతూ కేరింతలు కొడుతూ సందడిగా గడిపారు.ఈ సమ్మేళనానికి దుబాయ్,ముంబై, హైదరాబాద్ కరీంనగర్,జగిత్యాల,కోరుట్ల,మెట్ పెల్లి,పరిసర ప్రాంతాల నుండి విద్యార్థులు అంతా తరలి వచ్చారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుర్రం రత్నాకర్,చౌటుపల్లి మహేష్,మచ్చ శేఖర్,మండ రమేష్,రాచర్ల ఆంజనేయులు, చిలివేరి సురేష్,కడార్ల శ్రీనివాస్,సాంబారు శ్రీనివాస్,దేవ రాజాం,పదాల రమేష్,సింగిడి రమేష్, బెజ్జంకి హరికృష్ణ,దొంతి మధు, బైరి శ్రీనివాస్,పూరెల్లి శ్రీనివాస్, యాచమనేని శ్రీనివాసరావు,నరేంధర్ ,జగన్,పోచయ్య , తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టి వైద్య సమస్యలను పరిష్కరించాలి

■ ప్రైవేటు వైద్య దోపిడి సాగనివ్వద్దు

■ ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్




చర్ల జులై 13(తెలంగాణ పత్రిక) :భద్రాచలం నియోజకవర్గ దుమ్ముగూడెం, చర్ల ఏజెన్సీ మండలాలలో వర్షాకాలం నేపథ్యంలో సీజన్ వ్యాధులు ప్రారంభలే అవకాశం ఉందని ప్రగతిశీల యువజన సంగం పీ వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా చర్ల మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గోదావరి వరదల కారణంగా ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందనీ వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలను ప్రభుత్వం చేపట్టాలని సతీష్ అన్నారు. గ్రామాలలో పంచాయితీ పాలకవర్గాలు లేకపోవడం మూలంగా పారిశుధ్య సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు తీవ్రంగా సమస్యలు ఉన్నాయన్నారు. వెంటనే గ్రామాలలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, బ్లీచింగ్ పౌడర్, చల్లించి, దోమల మందు పిచికారి చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది ఆదివాసీలు, గిరిజనులు, అమాయక పేద ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారని, విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది రకరకాల జబ్బులు వచ్చి ప్రాణాలు కోల్పోతున్నరని, వెంటనే దోమతెరలను పంపిణీ చేయాలన్నారు. చర్ల మండలంలో పల్లె దవాఖానాలు మొదలుకొని మండలకేంద్రంలో ఉన్న పీ హెచ్ సీ సెంటర్లు అనేక సమస్యలతో నడుస్తున్నాయని, చర్ల దుమ్ముగూడెం మండల కేంద్రాలలో 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలని, ప్రభుత్వ వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, సిబ్బంది కొరత లేకుండా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి, అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం మూలంగా ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళు తున్నారని, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో విపరీతమైన బిల్లులు వేసి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ముసలి సతీష్ అన్నారు. వైద్య రంగ సమస్యలు పరిష్కరించే వరకు ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) దశల వారి ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వాసవి క్లబ్ కార్యక్రమాలపై తీవ్ర అభ్యంతరం తెలిపిన విశ్వ బ్రాహ్మణులు



గజ్వేల్, జులై 13,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ కుకునూర్ పల్లి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణుల కుల దైవమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవింద మాత దేవాలయములో కుకునూర్ పల్లి గ్రామానికి చెందిన వైశ్యులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయము ముందు ఫ్లెక్సీలు, పరదాలు, చెట్ల కొమ్మలతో స్వామి వారి దేవాలయాన్ని వాసవి క్లబ్ గా మార్చిన కుకునూర్ పల్లి వైశ్యుల తీరు కుకునూరుపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం తీవ్ర అభ్యంతరం తెలిపింది. గతంలో కూడా వారు ఇలాగే దేవాలయానికి పరదా కట్టిన విషయం పై వారికి అలా కట్టకూడదని చెప్పడం జరిగిందన్నారు. అయిన వారు పదే పదే ఇలా చేయడం వల్ల విశ్వబ్రాహ్మణుల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీయలనీ చూస్తున్నారన్నారు. ఇలా చేయడం తగదని, విశ్వబ్రాహ్మణులను గాని, కుల దైవమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాన్ని గాన్ని వైశ్యులు చులకన చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని వారు తెలిపారు.

# ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం సమాజసేవ చేయాలి

■ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి జూలై 13 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని. జగన్నాథపురం ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో. ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ. ఉద్యోగులు 61 సంవత్సరాలు దాటిన తరువాత పదవీ విరమణ అనంతరం సమాజసేవ చేయాలి అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. కే టి పి ఎస్ రిటైర్డ్ గ్రేడ్-1 ఫోర్ మెన్ మల్లెల వీరనారాయణ,ఉద్యోగ విరమణ, షష్టిపూర్తి, సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో,కొత్వాల,మాట్లాడారు. ఆదివారం పాల్వంచ మండలం పరిధి జగన్నాథపురం లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో,వీరనారాయణ, కు,కొత్వాల, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా,కొత్వాల మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.,వీరనారాయణ, దంపతులకు ఉద్యోగ విరమణ షష్టిపూర్తి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ వి ఎస్ కే.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెన్కో. సెక్రటరీ చారుగుండ్ల రమేష్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, జగన్నాథం అజిత్, కొత్వాల శివేంద్ర వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న నాటి మిత్రుడు క్లాస్ మెంట్ మల్లెల,వీరనారాయణ షష్టిపూర్తి వేడుకల్లో పాల్గొన్న

■ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని



కొత్తగూడెం ఆర్ సి జూలై 13 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. పాలవంచలోని , మల్లెల వీరనారాయణ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని వీరనారాయణ దంపతులకు పదవి విరమణ షష్టిపూర్తి,శుభాకాంక్షలు తెలిపి వారు మాట్లాడుతూ వీరనారాయణ దంపతులు ఆయురారోగ్యాలు తో సంతోషంగా ఉండాలని ప్రజల కోసం కార్మికుల కోసం సేవ చేయాలని అన్నారు, వారితోపాటు పాల్గొన్నవారు సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబు సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు. ఎస్.కె,లాల్ పాషా వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించి, షష్టి పూర్తి చేసుకున్న రాజేశ్వరరావు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన

■ కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్,కాపు సీతాలక్ష్మి




కొత్తగూడెం ఆర్ సి జూలై 13 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. ,రామవరం సీఆర్పీ క్యాంపుకు చెందిన సాయి టైలర్ కుమార్తె ఓణీల వేడుక ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం రామవరం సింగరేణి ఫంక్షన్ హాల్లో జరిగిన మద్దెల రాజేశ్వరరావు దంపతుల షష్టిపూర్తి కార్యక్రమానికి హాజరై ఆ దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు చెప్పారు.

# ఎం జె పి ప్రిన్సిపాల్ గా మంగ



లక్షెట్టిపేట జులై 13 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- లక్షెట్టిపేట మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ గా ఆదివారం మంగ పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన మంగ మేడంకు ఉపాధ్యాయ సిబ్బంది పూలగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఇప్పటివరకు ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా పనిచేసిన రోనాల్డ్ కిరణ్ పూర్తి బాధ్యతలు అప్పజెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి మనోహర్ రావు మృతి పట్ల వారి కుటుంబసభ్యులను పరామర్శించిన

- ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి, రేణుకా చౌదరి
- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి జూలై 13 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండల కేంద్రంలోని ప్రముఖ కాంట్రాక్టర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ రావు, ఇటీవల మరణించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి రాజ్యసభ సభ్యులు,శ్రీమతి గారపాటి రేణుకా చౌదరి శనివారం రోజున వారి స్వగృహానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రేణుకా చౌదరితోలి కలిసి,మనోహర్, చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారుడు పాల్వంచ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బి.సిలకు 42% రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పులిమామిడి రాజు



సదాశివపేట, జూలై 13, (తెలంగాణ పత్రిక ) :సంగారెడ్డి నియోజకవర్గ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మెదక్ పార్లమెంట్ ఎం. పి. కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలంమధు సమక్షంలో తన అనుచరులతో కలిసి మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని తనినివాసంలో కలిసి వారిని శాలువాతో సన్మానించి, చిరు జ్ఞాపికను అందిస్తూ సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలందరి పక్షాన సి. ఎం గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి నిర్ణయంతో రాజకీయంగా బి. సి. లకు మంచి అవకాశాలు ఉంటాయని పులిమామిడి రాజు తన హర్షాన్ని వ్యక్తపరిచారు. ఇట్టి కార్యక్రమంలో సలహాదారులు చొప్పరి శంకరన్న, మిత్రులు బోయిని రమేష్, సంతోష్, సుమన్, పవన్,ఊట్ల మహేష్, రాము, అనిల్, రమేష్, శ్రీనివాస్, మల్లేష్, తిర్మల్, వెంకన్న మరియు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ యూనియన్ నూతన సంఘం ఏర్పాటు

- శ్రీమణికంఠ మున్సిపల్ యూనియన్ అధ్యక్షునిగా ఎండి.ఆయూబ్





తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 13: పెబ్బేర్ శ్రీమణికంఠ మున్సిపల్ యూనియన్ నూతన సంఘం ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు హాజరయ్యారు, ఈ సందర్భంగా మండల రాజు మాట్లాడుతూ కార్మికులకు ఒక యూనియన్ ఉండడం అదేవిధంగా ఆ యూనియన్‌లో ప్రతి కార్మికుడు భాగమై ఉండాలి అని, కార్మికులకు ఏ సమస్య వచ్చినా యూనియన్ కార్మికుడికి అండగా ఉంటది. పెబ్బేరు మున్సిపల్ కార్మికులకు శ్రీ మణికంఠ మున్సిపల్ యూనియన్ సంఘంలో నూతన సంఘం ఏర్పాటు ఆదివారం నాడు జరిగింది. శ్రీమణికంఠ మున్సిపల్ యూనియన్ అధ్యక్షునిగా ఎండి.ఆయూబ్, గౌరవ అధ్యక్షునిగా జివి.భగవంతు, ఉపాధ్యక్షులుగా జి.బక్కన్న, జి.బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా గంగన్న, కోశాధికారిగా వి.రాజు మీడియా కన్వీనర్‌గా దిలీప్, ప్రచార కార్యదర్శులుగా డి.కృష్ణ, ఎ.శేఖర్, జయశ్రీ, సమయ కార్యదారులు జి.రంజిత్ కుమార్, భాస్కర్, ఈశ్వర్, ఈశ్వరమ్మ, కమిటీ సభ్యులుగా ఎన్.నాగరాజు, జి.రాముడు (జంగిడి), సి.రాములు, ఎస్.కృష్ణ, వై.కురుమూర్తి, డి.తిరుపతి, ఎస్.లక్ష్మి, జి.భాగ్యమ్మ, రాజశేఖర్ (ఫిట్టర్), పెంటమ్మ, చిన్న మన్నెమ్మ, సంజయ్, రవిప్రసాద్ నాగమ్మ, గౌరవ సలహాదారులుగా గంధం రాములు, సిద్ది రంజిత్, ఏకగ్రీవంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మడిలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



మల్లాపూర్ జూలై 13 (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన రజక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో మడిలేశ్వర స్వామికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, నాయకులు బద్దం నర్సారెడ్డి, కోటగిరి నందు గౌడ్, గంగారెడ్డి, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం సంరక్షణకు కృషి చేయాలి

- రాష్ట్ర హై కోర్టు జడ్జి పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్
- ప్రతి పౌరుడికి అందుబాటులో న్యాయ వ్యవస్థ
- పెండింగ్ కేసులు పరిష్కారానికి అందరూ సహకరించాలి
- ఓదెల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు జడ్జి









పెద్దపల్లి, ప్రతినిధి జూలై 13( తెలంగాణ పత్రిక) :న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా మనమంతా కృషి చేయాలని రాష్ట్ర హై కోర్టు జడ్జి పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ అన్నారు.ఆదివారం ఓదెల మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరించేందుకు రాష్ట్ర హై కోర్టు జడ్జి %e% పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్, హై కోర్టు జడ్జిలు ఎన్.వి. శ్రావణ్ కుమార్, ఈ.వి.వేణు గోపాల్ , జే. శ్రీనివాస్ రావు లతో కలిసి విచ్చేశారు. రాష్ట్ర హైకోర్టు జడ్జిలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.తిరుపతి రెడ్డిలు స్వాగతం పలకగా, పండితులు వేదమంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు జడ్జి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.రాష్ట్ర హై కోర్టు జడ్జి %e% పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ మాట్లాడుతూ, ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పడటం చారిత్రాత్మిక అంశమని, దీని వల్ల ప్రజల సమీపంలో న్యాయం అందే అవకాశాలు మెరుగవుతాయన్నారు. పెద్దపెల్లి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, న్యాయవ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి మౌలిక వసతుల మెరుగుదల, నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని ,న్యాయవాదులు, ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు. న్యాయ వ్యవస్థలో రూల్ ఆఫ్ లా అందరికీ సమానంగా అమలు కావాలని, సమాజంలోని ప్రతి పౌరునికి, వెనుకబడిన వర్గాల ప్రజలకు సమానంతరంగా న్యాయ సేవలు తప్పనిసరిగా అందాలని తెలిపారు. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని, కోర్టులో న్యాయవాదులు, జడ్జిల ప్రవర్తన మార్గదర్శకాలు మేరకు మర్యాద పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు.ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని తయారు చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగానికి హై కోర్టు జడ్జి అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర హైకోర్టు హైకోర్టు జడ్జి లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అందరు న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, జిల్లాలోని అందరు బార్ అసోసియేషన్ సభ్యులు, డిసిపి కరుణాకర్, ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సన్మాన సభ కరపత్రం విడుదల

- మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో






గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 13 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మాదిగ హక్కుల దండోరా, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు జరగబోయే ఆత్మీయ సన్మాన సభ కరపత్రాన్ని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడెల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాన్ని చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ జూలై 16 బుధవారం రోజున సుప్రభాత్ హోటల్ హబ్సిగూడ హైదరాబాదులోజరగబోయే ఆత్మీయ సన్మాన సభలో అడ్లూరి లక్ష్మణ్ పాల్గొంటారు మంత్రివర్గంలో మాదిగలకు స్థానం కల్పించడంతోపాటు నలుగురు దళిత ప్రతినిధులను మంత్రులుగా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ జరిగే ఈ ఆత్మీయ సన్మాన సభకు మాదిగ ప్రజాప్రతినిధులు దళిత బహుజన సంఘాల నాయకులు అతిథులుగా పాల్గొంటారు కావున ప్రతి ఒక్క మాదిగ హక్కుల దండోరా దళిత సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# న్యాయ వ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం సంరక్షణకు కృషి చేయాలి

- రాష్ట్ర హై కోర్టు జడ్జి పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్
- ప్రతి పౌరుడికి అందుబాటులో న్యాయ వ్యవస్థ పెండింగ్ కేసులు పరిష్కారానికి అందరూ సహకరించాలి
- ఓదెల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు జడ్జి








పెద్దపల్లి, ప్రతినిధి జూలై 13( తెలంగాణ పత్రిక) :న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా మనమంతా కృషి చేయాలని రాష్ట్ర హై కోర్టు జడ్జి పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ అన్నారు.ఆదివారం ఓదెల మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరించేందుకు రాష్ట్ర హై కోర్టు జడ్జి %e% పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్, హై కోర్టు జడ్జిలు ఎన్.వి. శ్రావణ్ కుమార్, ఈ.వి.వేణు గోపాల్ , జే. శ్రీనివాస్ రావు లతో కలిసి విచ్చేశారు. రాష్ట్ర హైకోర్టు జడ్జిలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.తిరుపతి రెడ్డిలు స్వాగతం పలకగా, పండితులు వేదమంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు జడ్జి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.రాష్ట్ర హై కోర్టు జడ్జి పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ మాట్లాడుతూ, ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పడటం చారిత్రాత్మిక అంశమని, దీని వల్ల ప్రజల సమీపంలో న్యాయం అందే అవకాశాలు మెరుగవుతాయన్నారు. పెద్దపెల్లి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, న్యాయవ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి మౌలిక వసతుల మెరుగుదల, నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని ,న్యాయవాదులు, ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు. న్యాయ వ్యవస్థలో రూల్ ఆఫ్ లా అందరికీ సమానంగా అమలు కావాలని, సమాజంలోని ప్రతి పౌరునికి, వెనుకబడిన వర్గాల ప్రజలకు సమానంతరంగా న్యాయ సేవలు తప్పనిసరిగా అందాలని తెలిపారు. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని, కోర్టులో న్యాయవాదులు, జడ్జిల ప్రవర్తన మార్గదర్శకాలు మేరకు మర్యాద పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు.ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని తయారు చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగానికి హై కోర్టు జడ్జి అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర హైకోర్టు హైకోర్టు జడ్జి లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అందరు న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, జిల్లాలోని అందరు బార్ అసోసియేషన్ సభ్యులు, డిసిపి కరుణాకర్, ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్నం గౌడ బస్తీలో ఘనంగా మహంకాళి బోనాల ఉత్సవాలు

ఇబ్రహీంపట్నం, జూలై 13 ( తెలంగాణ పత్రిక):-మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించారు.మున్సిపాలిటీ పరిధిలోని మంచాల రోడ్డు సమీపంలో మహంకాళి అమ్మవారి దేవాలయంలో భక్తులు బోనాలను సమర్పించి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.గౌడ బస్తి వాసులు అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు తాళ్ల మహేష్ గౌడ్,తాళ్ల భాను ప్రకాష్ గౌడ్,గంగాపురం శేఖర్ గౌడ్,ముఖేష్,శేఖర్,శివ,కాలనీవాసులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డేంజర్ జోన్ లో ట్రాన్స్ ఫార్మర్లు...

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గాజుల రామారం సర్కిల్ పరిధిలోని ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. సర్కిల్ పరిధిలోని మహదేవపురం, బాలయ్యభస్తి లలో ఓ ప్రైవేటు స్కూల్ పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతి సరిగ్గా లేకపోవడంతో చుట్టూ చెత్తాచెదారం చెట్లు పెరిగి ప్రమాద అంచులో ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణ లోపించి తమకు శాపంగా మారుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 901 ట్రాన్స్ ఫార్మర్లు ఉండగా ఇందులో సగానికి పైగా ప్రమాదకరంగా మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలోని 55 లక్షలకు పైగా విద్యుత్ కనెక్షన్లు ఉండగా వాటికి విద్యుత్ సరఫరా కోసం లక్ష 30 వేలకు పైగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నాయి. వీటి నిర్వహణ కోసం సెక్షన్, సబ్ డివిజన్, డివిజన్ సర్కిల్ కార్యాలయాలు ఉన్నాయి. 9 సర్కిల్ లు 25 డివిజన్ లో పరిధిలో లక్ష 30 వేలకు పైగా డిటిఆర్ లలో సగానికి పైగా రక్షణ వలయం లేకపోవడంతో ప్రమాదం అంచుల్లో ఉన్నాయి. బస్తీలు, కాలనీలు, స్కూల్ పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను పట్టించుకునే వారే కరువయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలోని జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, కూకట్పల్లి, మేడ్చల్ తదితర ప్రాంతాలలో ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయని స్థానిక ప్రజల నుంచి వస్తున్న ఆరోపణలు. నియోజకవర్గంలోని గృహాలకి, స్కూల్స్ కి సమీపంలో ఏర్పాటుచేసిన ట్రాన్స్ ఫార్మర్లతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని జనం



బెంబేలెత్తుతున్నారు. ట్రాన్స్ ఫార్మర్ల కింద ఏర్పాటు చేసిన ఫ్యూజ్ బాక్స్ లకు మూతలు లేకపోవడమే కాకుండా అవి చిన్న పిల్లలకు అందే ఎత్తులో ఉండడం గమనార్హం. రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో చుట్టూ చెత్తాచెదారం ఉండటం చెట్లు పెరగడం రక్షణ వలయం లేకపోవడంతో ప్రమాద గంటికలు మోగిస్తున్నాయి. గతంలో ట్రాన్స్ ఫార్మర్ల వద్ద మూత్ర విసర్జన చేస్తూ అనేక ప్రమాదాలు జరిగాయి. ఇలాంటి వాటిని మార్చాలని అప్పట్లో నిర్ణయం తీసుకున్నప్పటికీ అధికారుల అలసత్వం కారణంగా మర్చిపోయారు. ప్రమాదం జరిగినప్పుడు పరుగులు పెట్టడం, అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనంలా కనిపిస్తుందని స్థానికుల ఆరోపణ. ట్రాన్స్ ఫార్మర్ల నిర్వహణ కోసం నిధులు మంజూరు అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహదేవపురం బాలయ్య నగర్ పలు బస్తీలలో ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయని స్కూల్స్ పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల నిర్వహణ సరిగ్గా లేక ఎలాంటి ప్రమాదాలు వస్తాయోనని ప్రజల ఆవేదన. ఈ ట్రాన్స్ ఫార్మర్ల సమీపంలోనే ప్రజలు, మూగజీవాలు ఎక్కువగా తిరగటం ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్ ఫార్మర్లు ఎలా పనిచేస్తాయి...

ట్రాన్స్ఫార్మర్ అనేది విద్యుత్ శక్తిని ఒక సర్క్యూట్ నుండి మరొక సర్క్యూట్‌కు బదిలీ చేసే ఒక విద్యుత్ పరికరం. విద్యుత్ పంపిణీ వ్యవస్థలలో వోల్టేజీని మార్చడానికి, ఎలక్ట్రానిక్ పరికరాలలో వోల్టేజీని సర్దుబాటు చేయడానికి, పారిశ్రామిక పరికరాలలో వోల్టేజీని నియంత్రించడానికి ఉపయోగపడతాయి. ట్రాన్స్ ఫార్మర్లు ఎందుకు ప్రమాదమైనవి...మెకానికల్ ఫెయిల్యూర్ ఎలక్ట్రికల్ సమస్యల కారణంగా ట్రాన్స్ ఫార్మర్లు మంటలను ఆర్పుతాయి. కాబట్టి వీటిని సరిగ్గా నిర్వహించకపోతే మంటలకు కారణం అవుతాయి. మెరుపు దాడులు ఇతర చెడు వాతావరణాలు కూడా ట్రాన్స్ ఫార్మర్లు కాల పరిమితిలో 2.4 శాతం అగ్ని ప్రమాదానికి కారణం అవుతాయని అంచనా వేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర

- శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- బంగారు బోనం సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి
- తొలి బోనం,పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం
- ముఖ్యమంత్రితో కలిసి బోనం సమర్పించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించిన కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి సతీమణి..
- అమ్మవారిని దర్శించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,ఆయన కుమార్తె
- భక్తులతో కిక్కిరిసిన శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయం..
- బోనాల సమర్పించేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న భక్తులు..









**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై13 తెలంగాణ పత్రిక :** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి,అమ్మవారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు సిఎంకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనం పలికారు.దర్శనానికి విచ్చేసిన సిఎం కు ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్రపంచాయితీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూర్య (సీతక్క), ముఖ్యమంత్రి సలహాదారువేం నరేందర్ రెడ్డి లు అమ్మవారిని దర్శించుకున్నారు.

అంతకు ముందు హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్,మల్కాజ్గిరి ఈటల రాజేందర్,

హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి,సాంస్కృతిక సారథిచైర్మన్ వెన్నెల,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్.మల్లా రెడ్డి, సనత్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే,ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రామగుండం మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంత రావు,అంజన్ కుమార్ యాదవ్,మాజీ ఎమ్మెల్సీ పి.ఎల్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ కొమరయ్య,కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్,మాజీ మేయర్ బండా కార్తీక్ రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు,కార్పొరేటర్లు చీర సుచిత్ర శ్రీకాంత్, కొంతందీపక నరేష్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. హైకోర్టు జస్టిస్ ఎస్.నందా కుటుంబ సమేతంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో అర్చకులు ఈ సందర్భంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పలువురు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు, సికింద్రాబాద్ ఉజ్జయిని మహాంకాళి జాతరకు తెలంగాణ రాష్ట్ర నలుమూల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున అధికారయంత్రాంగం గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా సకల ఏర్పాట్లు కల్పించింది, వేసవినితలపించిన విధంగా ఉండటంతోఆలయ పరిసరాలలో ఐదు ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి, వాటిలో తగినన్ని మందులను నిలువ ఆరోగ్యమైన భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నారు.అలాగే దేవాలయమునకు భక్తులు వచ్చే రహదారుల లో త్రాగునీటి పాయింట్స్ చేపట్టారు.పారిశుద్ధ్య సిబ్బందితో ఎప్పటికప్పుడు ఆలయం,ఆలయ పరిసర ప్రాంతాల్లో నిరంతరం పనులు కొనసాగుతున్నాయి.అలాగే అన్ని శాఖల అధికారులు,సిబ్బంది కి దశలవారీగా విధులు కేటాయించారు,ఆలయ పరిసరాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ శాఖభారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.ఇందుకు పోలీస్ శాఖ ఉన్నత అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు,ఆలయ ఆవరణలో ఫైర్ ఇంజన్,అంబులెన్స్ సిద్ధంగా ఉంచారు.అధిక భక్తులు విచ్చేస్తున్నందునవిద్యుత్ కు అంతరాయం కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య, కమిషనర్ ఐ.వెంకటరావు,జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్,ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మి పెరుమాళ్,

దేవాలయ చైర్మన్ రామేశ్వర్,సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం,ఈవో మనోహర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ ఉపాధ్యక్షురాలు బానుక నర్మదా మల్లికార్జున్, సికింద్రాబాద్ బీజేపీ నేత మేకలసారంగపాణి, కే.నాగేశ్వర్ రెడ్డి, బి.ఎన్.శ్రీనివాస్,కంటోన్మెంట్ బోర్డు హెల్త్ సూపరెంట్ ఎం.దేవేందర్,విద్యుత్,జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ,మెడికల్,ఫైర్,పోలీస్ తదితర శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు..

# సిసాస ఆధ్వర్యంలో "దర్పణం"ఆవిష్కరణ

**సిరిసిల్ల టౌన్ జూలై 13 (తెలంగాణ పత్రిక) :** రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి ఆధ్వర్యంలో దర్పణం పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. గాంధీనగర్ హనుమాన్ మందిర్ లో జిల్లా సాహితీ సమితి అధ్యక్షులు డాక్టర్ జనపాల శంకరయ్య అధ్యక్షతన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ కార్య నిర్వహణలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కోనరావుపేటకు చెందిన మల్లేష్ చక్రాల రచించిన దర్పణం కవిత పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు జనపాల శంకరయ్య మాట్లాడుతూ నేటి సమాజంలో దర్పణం పుస్తకం యువతకు దిక్సూచిలా నిలుస్తుంది అన్నారు." కాయం గాయం అయినా గాని జీవం ఇచ్చిన అమ్మ తనం ద్వేషం కోపం ఏమోగానీ భాష్యం పంచు ఆమె గుణం"అనే కవితలో లోతుగా ఆలోచిస్తే కన్నీళ్లు తెప్పిస్తుందన్నారు. మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణ చందర్ మాట్లాడుతూ ఈ దర్పణం నిజంగా మానవుల సామాజిక అంశాలకు దర్పణంగా నిలుస్తుంది అన్నారు. ప్రతి పదంలో ప్రశ్నార్థకం సమాజంలో అరాచకాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందని పేర్కొన్నారు. ఇది అందరూ చదవాల్సిన పుస్తకం అన్నారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడ రవీందర్ మాట్లాడుతూ కవిత్వం సమాజంలో తప్పొప్పులను ఎత్తి చూపించేదిగా ఉండాలని సామాజిక శ్రేయస్సు కోసం పాటుపడాల్సిన దిశగా దర్పణం నిలుస్తుందన్నారు. సాహిత్యంతో నేటి యువత సద్వినియోగం చేసుకొని సమాజంలోని



అసమానతలు తొలగించేలా కృషి చేయాలన్నారు. బాల సాహిత్య వేత్త వాస ర వేణి పరుశురాములు మాట్లాడుతూ పుస్తక రచయిత తన అక్షరాలను పూల మల్లికల కూర్చి న విధానం అలిశెట్టి ప్రభాకర్ ను గుర్తు చేస్తుందన్నారు.

చేనేత వస్త్ర వ్యాపార సంఘం ఉపాధ్యక్షులు ఏనుగుల ఎల్లయ్య పోవడం నారాయణాలు మాట్లాడుతూ సిరిసిల్ల మానేరు కవులు రచయితలకు పుట్టినిల్లుగా అభివర్ణించారు. కవి బూర దేవానందం కవితను ఆలపించారు. గడ్డం పరశురాములు, మల్లేష్, లెక్చరర్ గోపాల్ రెడ్డి కవితలు వినిపి ంచారు. వ్యాఖ్యాతగా వ్యవహరించిన వెంగల లక్ష్మణ్ చక ్కని కవితను ఆలపించారు.అంకారపు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎం జె పి ప్రిన్సిపాల్ గా మంగ

**లక్షెట్టిపేట జులై 13 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** లక్షెట్టిపేట మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ గా ఆదివారం మంగ పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన మంగ మేడంకు ఉపాధ్యాయ సిబ్బంది పూలగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఇప్పటివరకు ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా పనిచేసిన రోనాల్డ్ కిరణ్ పూర్తి బాధ్యతలు అప్పజెప్పారు.

## రేగాను పరామర్శించిన టియుడబ్ల్యూజే ఐజేయు బృందం



**కొత్తగూడెం ఆర్ సి జూలై 13 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ. ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో టియుడబ్ల్యూజే ఐ జే యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు రేగా కాంతారావును ఆదివారం నాడు కరకగూడెం వారి స్వగృహంలో పరామర్శించారు. పరామర్శించిన వారిలో అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు వంగూరి నాగేశ్వరరావు, మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిండిగ వెంకట్, బిఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి, ఐజేయు నాయకులు నాగేందర్ లు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**మల్లాపూర్ జూలై 13 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని :** వాల్గొండ గ్రామానికి చెందిన కుమ్మరి స్వామికి చెందిన రూ. 23,500/- విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు లబ్దిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎండి చిన్న జమాల్, లంబాడిపెల్లి రాజేందర్, ఇస్లావత్ ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉషోదయ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** ఉషోదయ కాలనీ ఫేజ్ 3 సోషల్ అండ్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీని అభినందించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు రవికాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ లోవ కుమార్, జనరల్ సెక్రటరీ సురేష్, ఖజానాదారు నర్సింహాచారి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి



**( జూలై 13 ) మంచిర్యాల జిల్లా :** ఖానాపూర్ మండలం తర్లపాడు రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇంధన్ పల్లి,మురిమడుగు గ్రామాలకు చెందిన లక్ష్మణ్, జస్వంత్ ప్రమాదంలో అక్కడికక్కడే మరణించారు. లక్ష్మణ్, జస్వంత్ పెళ్లి పత్రికలు ఇవ్వడానికి వెళ్లే క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగింది.లక్ష్మణ్ కు ఈ నెల 18న వివాహం జరగాల్సి వుంది. అంతలోనే లక్ష్మణ్ మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

## మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా పిట్ల విఠల్





**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 13(తెలంగాణ పత్రిక) :** ముస్తాబాద్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్ష పదవికి ఎన్నికలు రసవత్తమ్ గా జరిగాయి. పోటీలో పిట్ల విఠల్, చాడ శ్రీనివాస్ పాల్గొనగా పిట్ల విఠల్ గెలుపొందారు.మండలంలోని 24 గ్రామాల సంఘాల ఓట్లకు గాను పిట్ల విఠల్ కి 13 ఓట్లు రాగా, చాడ శ్రీనివాస్ కి 11 ఓట్లు పోలయ్యాయి. 2 రెండు ఓట్ల తేడాతో పిట్ల విఠల్ గెలుపొందారు.అధ్యక్షులుగా పిట్ల విఠల్,ఉపాధ్యక్షులు కంచం నరసింహులు,జింక మల్లేశం,ఈర్ల విద్యాధర్,గాడిచర్ల రామచంద్రం,ప్రధాన కార్యదర్శిగా జింక పవన్,జెల్లా శ్రీకాంత్,సహాయ కార్యదర్శి గా జాల బిక్షపతి,నిమ్మల రాములు,గీస బిక్షపతి,సోమరిపేట నర్సింలు,కోశాధికారి బోయిని గంగాధర్ గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘ సంక్షేమానికి కృషి చేస్తామని,సంఘం అభివృద్ధి కి మరియు సంఘం లో ఏ సమస్యలు ఉన్న కార్యవర్గ సభ్యుల్ని అందరిని కలుపుకొని సంఘం అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాజి మండల అధ్యక్షులు పిట్ల రాంగోపాల్,గజ్జల రాజు,మాజీ ఎంపీటీసీ గాడిచర్ల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియా చేతివాటం లైసెన్స్ కావాలంటే లంచం పెట్టాల్సిందే



**గద్వాల అర్బన్, జూలై 13:** మెడికల్ షాప్ లైసెన్స్ కావాలంటే లంచం ఇవ్వాల్సిందేనని మెడికల్ అసోసియోషన్ నిర్మొహమాటంగా చెప్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఏ మూలాన అయినా సరే మెడికల్ షాపు పెట్టాలంటే వారికి కప్పం కట్టాలని.. లేనట్లయితే లైసన్స్ జారీ చేసే విషయంలో కాలయాపన చేస్తున్నారని దరఖాస్తుదారులు వాపోతున్నారు. జాప్యానికి కారణమేంటని మెడికల్ అసోసియేషన్ సభ్యులను ఆరతీయగా పలానా వారికి డబ్బులు ముట్టచెప్పారా, లేనట్లయితే లైసన్స్ ఎలా వస్తుందని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొ లైసన్స్ కోసం రూ.30 వేల నుంచి రూ.50 వరకు ఖర్చవుతున్నట్లు తెలుస్తున్నదిఔషధ నియంత్రణ కార్యాలయానికి సంబంధించి గతంలో అన్నీ తానై వ్యవహారాలు నడిపిన వ్యక్తే.. ప్రస్తుతం లైసన్స్ జారీ చేసే వ్యవహారంలో కూడా కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. దరఖస్తుదారుల వివరాలు సేకరించి వారి వద్ద పైసలు వసూలు చేసి లైసన్స్ ఇచ్చేవారికి ముట్టచెప్పడం అతని వృత్తిలా మారిపోయింది. ఇలా జిల్లాలో కొన్ని వందల లైసెన్సులు జారీ చేసి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసిన్నట్లు సమాచారం. అలాగే తనీఖిలు నిర్వహించిన అనంతరం మెడికల్ షాపు నిర్వహకుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

# కార్మికుల పక్షాన ఎల్లవేళలా పోరాడుతా

## ఆటో డ్రైవర్ల సమస్యలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, జూలై 13 :** ఎన్నికల ముందు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ సేఫ్టీ టాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని హృదయపూర్వకంగా కలిసి తమ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు.వెంటనే ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులనశాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన ఎల్లవేళలా పోరాడుతానని మీకు తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా కార్మికులకు సోషల్ సెక్యూరిటీ ఇన్సూరెన్స్ కింద ఐదు లక్షల ఇన్సూరెన్స్ స్కీమును రెన్యువల్ చేయాలని.. డ్రైవర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసే విధంగా పోరాడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అత్తిన మోని నగేష్ కుమార్, వీరయ్య, షఫీహుద్దీన్, రాజు యాదవ్, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్ రూమ్‌లో భార్యతో గొడవ.. ఆరేళ్ల కుమారుడ్ని కొట్టి చంపిన తండ్రి




**పాట్నా:** హెూటల్ రూమ్‌లో బస చేసిన భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తి ఆరేళ్ల కుమారుడ్ని కొట్టి చంపాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ హెూటల్ వద్దకు చేరుకున్నారు. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. ప్రభాకర్ మహతో అనే వ్యక్తి తన భార్య, ఆరేళ్ల కుమారుడితో కలిసి పాట్నా చూసేందుకు శనివారం అక్కడకు చేరుకున్నాడు. పాట్నా రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక హెూటల్‌లో వారు బస చేశారు.కాగా, శనివారం రాత్రి ఆ హెూటల్ గదిలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన ప్రభాకర్ ఆరేళ్ల కుమారుడైన సన్నీని దారుణంగా కొట్టాడు. ఆ తర్వాత నేలపైకి అతడ్ని విసిరేశాడు. అనంతరం ఆ హెూటల్ నుంచి పారిపోయాడు.మరోవైపు ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఆ హెూటల్‌కు చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన బాలుడ్ని హాస్పిటల్‌కు తరలించారు. అయితే చికిత్స పొందుతూ సన్నీ మరణించాడు. ఈ నేపథ్యంలో భార్య ఫిర్యాదుతో భర్త ప్రభాకర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు : కలెక్టర్ రాహుల్ రాజ్



**పాపన్నపేట, జూలై 13 :** రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడించారు. ఆయన ఆదివారం మండల పరిధిలోని పొడిచానుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం లక్ష్మీ నగర్‌లోని ఫర్టిలైజర్ షాప్‌ను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఎలాంటి ఎరువులకొరత లేదని స్పష్టం చేశారు. రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. లక్ష్మీనగర్ ఫర్టిలైజర్ షాప్‌లో యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలు ఈ పాస్ యంత్రంలో నమోదు వివరాలను ఆయన పరిశీలించారు.ప్రస్తుతం యూరియా, కాంప్లెక్స్ ఎరువులతోపాటు పొటాష్ అందుబాటులో ఉన్నాయని, కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలుయూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు. పాపన్నపేట మండలంలోని వివిధ గ్రామాల ఎరువుల విక్రయ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని, వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వాహకులు ప్రతి రోజు సమయపాలన పాటించి, వచ్చిన ఎరువులను క్రమ పద్ధతిలో రైతులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కిట్లను పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ మీనాక్షి గాడ్గే




**ఆదిలాబాద్ :** బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్లు బాలింతలకు, శిశువులకు ప్రయోజనకరంగా మారగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిలిపివేసింది. దీంతో బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు స్వయంగా కేసీఆర్ కిట్ల పంపిణీ శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా( కే )మాజీ సర్పంచ్ మీనాక్షి గాడ్గే, మాజీ ఎంపీటీసీ గాడ్గే సూభాష్ దంపతులు గ్రామంలో 24 మంది బాలింతలకు కేసీఆర్ కిట్లు అందజేశారు. తల్లి, శిశువుకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువులను ఈ కిట్లో పొందుపరిచారు.ఒక్కో కిట్టు విలు రూ.7 వేలు ఉంటుందని మాజీ సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా మీనాక్షి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా 24 మంది మహిళలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశామన్నారు. బాలింతల కోసం మానవీయ కోణంలో అలోచించి నాడు కేసీఆర్ ప్రభుత్వం డెలివరీ అయినా ప్రతి మహిళలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేసేదన్నారు.కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు కేసీఆర్ కిట్లను ఇవ్వడం బంద్ చేసి రేవంత్ రెడ్డి మోసం చేసాడని విమర్శించారు. ప్రభుత్వ దవాఖానలో ప్రసుతి అయిన ప్రతి మహిళకు కేసీఆర్ కిట్ ఇచ్చి ఆదుకొన్న గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అదే మహిళలకు మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఇక నుంచి గ్రామంలో డెలివరీ అయిన ప్రతి మహిళకు 'గిఫ్ట్ ఏ స్మైల్' లో భాగంగా కేసీఆర్ కిట్లను పంపిణీ చేస్తామని మీనాక్షి తెలిపారు.

# మిషన్ గోషామహల్ హ్యాట్రిక్ స్థానంపై బీజేపీ ఫోకస్



**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ లో బీజేపీకి పట్టున్న నియోజకవర్గాల్లో గోషామహల్ ఒకటి. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ స్థానంలో హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది ఆ పార్టీ. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గోషా మహల్ స్థానం ఒకటే బీజేపీ పరువు నిలబెట్టింది. అలాంటి స్థానంపై రాజాసింగ్ రాజీనామాతో పట్టు కోల్పోకూడదని భావిస్తోంది కమలం పార్టీ. అందుకే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాజకీయ వ్యూహంలో భాగంగానే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అభినందన సభను నేతలు గోషామహల్‌లో ఏర్పాటు చేశారు.ఎంఐఎంకు కంచుకోటలాంటి పాతబస్తీలో తన హిందుత్వ అజెండాతో సై అంటే సై అంటూ రాజకీయం నడిపించారు రాజాసింగ్.. దీంతో గత హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో గోషా మహల్ పరిధిలోని అన్ని కార్పొరేట్ స్థానాలను కైవసం చేసుకుంది భారతీయ జనతా పార్టీ. వచ్చే ఎన్నికల్లో కూడా అదే ఉత్సాహంతో పనిచేసి పాతబస్తీలో తన పట్టును నిలుపుకోవాలని ఆ పార్టీ భావిస్తోంది. అదే లక్ష్యాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పార్టీ శ్రేణుల ముందు ఉంచారు.సిట్టింగ్ స్థానంపై పట్టు నిలుపుకునే ప్రయత్నం.. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్‌లో బీజేపీకి బలమైన నేతలతో పాటు క్యాడర్ ఉంది. హైదరాబాద్ కార్పొరేషన్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు ఎంపీ లక్ష్మణ్, ప్రస్తుత రాష్ట్ర చీఫ్ రామ్‌చందర్‌రావు వంటి లీడర్లు భాగ్యనగరం నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గ్రేటర్‌లో ఆ పార్టీ 40 మందికి పైగా కార్పొరేటర్లు ఉన్నారు. పాతబస్తీలో ఎంఐఎం తర్వాత రెండో స్థానంలో తన ఉనికిని చాటుకుంటోంది బీజేపీ. అందుకే అక్కడ బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలని భావిస్తోంది. అక్కడ ఎంఐఎం పార్టీని ఢీకొడితే గ్రేటర్‌లో మంచి పట్టు వస్తుందని లెక్కలు వేసుకుంటోంది అలాగే గోషామహల్ బీజేపీకి సిట్టింగ్ స్థానం కావడంతో ఆ సీటును ఎలాగైనా నిలబెట్టుకోవాలని భావిస్తోంది. అందుకే పక్కాగా వ్యూహాలు రచిస్తున్నారు. మరి గోషామహల్‌లో ఓ వైపు రాజాసింగ్‌ను మరోవైపు ఎంఐఎంను ఎదుర్కొనే ఆ నేత ఎవరో చూడాలి.

# దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ ఉచితంగా రూ.50 వేలు అందజేత




**హైదరాబాద్:** దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబిగా మారేందుకు తెలంగాణ ప్రభుత్వం మరోసారి ముందుకొచ్చింది. వ్యవసాయం, సేవా రంగాలు, స్వయం ఉపాధి పరిశ్రమల ద్వారా వారికీ జీవనోపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి పునరావాస పథకాలను చేపట్టింది. దివ్యాంగులు సాధారణంగా జీవించేందుకు, ఉపాధి అవకాశాలు పొందేందుకు ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రత్యేక సబ్సిడీ పథకం అందిస్తోంది. కరీంనగర్ జిల్లాలో 21 యూనిట్లు మంజూరయ్యాయి.పథకం సబ్సిడీ వివరాలుపథకం వివరాల విషయానికి వస్తే బ్యాంకు లింకేజీ అవసరం లేకుండానే 100 శాతం సబ్సిడీతో రూ.50,000, 80 శాతం సబ్సిడీతో రూ.1,00,000, 70 శాతం సబ్సిడీతో రూ.2,00,000, 60 శాతం సబ్సిడీతో రూ.3,00,000 వరకు లోన్ సదుపాయాన్ని కల్పిస్తోంది. ఈ పథకం కోసం జూలై 14 నుండి 31, 2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మరింత సమాచారం కోసం ఈ లింక్ ను సందర్శించండి.పథకానికి అర్హతలు.అర్హతల విషయానికి వస్తే కనీసం లబ్ధిదారులకు 40% దివ్యాంగత్వం ఉండాలి. వయసు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు లోపు, పట్టణాల్లో రూ.2 లక్షలు లోపుగా ఆదాయ పరిమితి నిర్దేశించారు. గత 5 సంవత్సరాల్లో ఏ ఇతర ప్రభుత్వ సబ్సిడీ తీసుకోకుండా ఉండాలి. దరఖాస్తుల పరిశీలన అనంతరం, జిల్లా స్థాయి సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేయనున్నట్టు జిల్లా అధికారులు తెలిపారు నిరుద్యోగ ట్రాన్స్‌జెండర్ల కోసం నైపుణ్య శిక్షణ..మరోవైపు నిరుద్యోగ ట్రాన్స్‌జెండర్ల ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు ప్రభుత్వం వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ కల్పించనుంది. ఇందులో భాగంగా డ్రైవింగ్, ఫోటోగ్రఫీ వీడియో గ్రాఫీ, బ్యూటీషియన్, జ్యూట్ బ్యాగ్ టైలరింగ్, లాజిస్టిక్స్ సప్లై చైన్ వంటికి కోర్సులను నేర్పించేందుకు ప్రభుత్వ చర్యలు చేపట్టింది. వీటిలో శిక్షణ పూర్తయిన తర్వాత ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుంది. జూలై 23,2025తో వీటి దరఖాస్తు తేదీ ముగుస్తుంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన నిరుద్యోగ ట్రాన్స్‌జెండర్లకే ఈ అవకాశం ఉంటుంది.సంబంధితశిక్షణపై ఆసక్తి, ప్రాథమిక అర్హత ఉండాలి.

# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు సాక్ష్యం: కేటీఆర్



**హైదరాబాద్:** పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని.. అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు ఏమాత్రం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. నిజమైన నాయకుడు ఒక తరం లేదా ఒక ఎన్నిక గురించి మాత్రమే ఆలోచించరని చెప్పుకొచ్చారు. తరతరాలపాటు తెలంగాణ రాష్ట్రానికి ప్రయోజనాలు కలిగించే ప్రణాళికలే నిజమైన నాయకుడి పనితనమని తెలిపారు కేటీఆర్.ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. అలాంటి నాయకుడు కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా రెండు అద్భుత ఫలితాలను తెలంగాణ ఈరోజు సాధించిందని ఉద్ఘాటించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు మరో జీవన సాక్ష్యమని నొక్కిచెప్పారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మోటార్లు ఆన్ చేయడంతో.. ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి, వ్యవసాయ భూమికి సాగునీరు అందుతోందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలోని మరో అద్భుతం యాదాద్రి థర్మల్ ప్లాంట్. దామరచర్ల అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌లోని యూనిట్ వన్‌లో 72 గంటల కోడ్ ని విజయవంతంగా పూర్తి చేసిందని చెప్పుకొచ్చారు. తమ నాయకుడు కేసీఆర్ పాలన, విజన్ మా అందరికీ గర్వకారణమని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం: హరీష్‌రావుకేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలంగా చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తెలిపారు. ఎట్టకేలకు సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి నీళ్లు అందించడంతో రైతులు కేసీఆర్ కృషిని గుర్తు చేసుకుంటున్నారని చెప్పుకొచ్చారు. గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసే ఈ ప్రాజెక్టు విలువ ఏమిటో ఇప్పుడు అనుభవంలోకి వచ్చిందని అన్నారు. నదీ జలాల సద్వినియోగానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టు ఓ సజీవ సాక్ష్యమని ఉద్ఘాటిం చారు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్లే, కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురు చూస్తున్న రైతాంగాన్ని రేవంత్ ప్రభుత్వం ఆదుకోవాలని హరీష్‌రావు కోరారు.

# శాసనమండలి చైర్మన్ గుత్తాకు ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు



**హైదరాబాద్:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫిర్యాదు చేశారు. మండలి ఛైర్మన్ ఇంటికెళ్లి మరీ ఎమ్మెల్సీ ఫిర్యాదు చేశారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుగోబోమని తీన్మార్ మల్లన్నను ఈ సందర్భంగా కవిత హెచ్చరించారు. మహిళలు రాజకీయాల్లో మాట్లాడకూడదా? అంటూ ప్రశ్నించారు.ప్రజలపై కాల్పులు జరిపేంత క్రూరత్వం ఏంటి? అని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డను ఇష్టమొచ్చినట్లు మాట్లాడి.. మాండలికం అంటే ఎట్లా? అని కవిత ప్రశ్నించారు. ఆడబిడ్డలను గౌరవించడం నేర్చుకోండన్న కవిత.. తీన్మార్ మల్లన్న తనపై దారుణంగా మాట్లాడారని చెప్పుకొచ్చారు. వెంటనే అతన్ని అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి విచక్షణతో మాట్లాడాలని తీన్మార్ మల్లన్నకు కవిత సలహా ఇచ్చారు.మల్లన్నకు కవిత వార్నింగ్‌బీసీ అయినంత మాత్రాన.. మల్లన్న ఏది పడితే అది మాట్లాడితే కుదరదని కవిత అన్నారు. 'నన్ను బయట తిరగనివ్వను అనటానికి మల్లన్న ఎవరు?. ఈరోజు ఏం జరిగిందో చూశారు కదా.. పరుష పదజాలాన్ని తెలంగాణ ప్రజలు క్షమించరు. వెంటనే తీర్మార్ మల్లన్నను అరెస్ట్ చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నాం.ముఖ్యమంత్రి ఇంటి బిడ్డలకు ఒక న్యాయం. ఇతరులకు మరొక న్యాయమా? మల్లన్నను అరెస్ట్ చేయకుంటే.. మల్లన్న వెనుక ముఖ్యమంత్రి ఉన్నారుకోవాల్సి ఉంటుంది. మల్లన్నపై జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం. శాసనమండలి చైర్మన్ తన విచక్షణ ఉపయోగించి మల్లన్నను ఎమ్మెల్సీగా డిస్ క్వాలిఫై చేయాలి. ఆడబిడ్డలు అనుకుంటే మల్లన్న ఇంట్లో నుంచి బయటకురారు. ఆవేశం వచ్చి జాగృతి కార్యకర్తలు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపారు. అంతమాత్రాన కాల్పులు జరుపుతారా?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.రాజకీయాలంటే.. మేకప్ వేసుకుని చేసే డ్రామా కాదని మల్లన్న గుర్తుంచుకోవాలని కవిత ఆక్షేపించారు. 'నేను బీసీ ఉద్యమం చేస్తుంటే మల్లన్న తట్టుకోలేకపోతున్నారా? ఏదైనా ఉంటే.. ఇష్యూ మీద మాట్లాడాలి. ఆడబిడ్డలు రాజకీయాల్లోకి రావొద్దా?. నేను ఏనాడు మల్లన్నను ఒక్క మాట కూడా అనలేదు. నన్ను ఎందుకు టార్గెట్ చేస్తున్నారు? బీసీల కోసం ఆయన మాదిరే నేను పోరాటం చేస్తున్నా. ఘటనపై విచారణ జరపాలని డీజీపీని డిమాండ్ చేస్తున్నా' అని కవిత స్పష్టం చేశారు.కవితకు తీన్మార్ మల్లన్న కౌంటర్ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ అనంతరం తీన్మార్ మల్లన్న కౌంటర్ ఇచ్చారు. 'ఎథిక్స్ కమిటీ సిఫార్స్ చేయాలన్న మీరు ఏ ఎథిక్స్ తో మా మీద దాడికి పంపారు. నా మీద ఎక్కడైనా ఫిర్యాదు చేయండి. మా మీద దాడి చేసి శాసన మండలి చైర్మన్ కు ఫిర్యాదు చేయడం ఏంది?. శాసన మండలి చైర్మన్ దాడి చేయమని చెప్పారా?. బీసీల మీద దాడి చేయమని కవితనే ప్రోత్సహించారు. ఈ ఘటన మీద సీఎం స్పందించాలంటున్న కవిత.. ఆమెనే నా కార్యాలయం మీద దాడి చేయమని చెప్పారా?. ఆమె వెనక్కి తగ్గడం కాదు, రేపటి నుంచి బీసీల తడాఖా ఏంటో చూపిస్తాం' అంటూ కవితపై తీన్మార్ మల్లన్న ఎదురుదాడికి దిగారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


# డీజిల్ లోడుతో వెళ్తున్న గూడ్స్ రైలులో మంటలు



**చెన్నై:** తమిళనాడులోని తిరువల్లూరు సమీపంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. డీజిల్ తరలిస్తున్న గూడ్స్ రైలులో మంటలు అంటుకున్నాయి. ఇండియన్ ఆయిల్ కంపెనీ డీజిల్‌తో 52 వ్యాగన్లతో కూడిన గూడ్సు రైలు చెన్నై పోర్టు నుంచి బెంగళూరుకు వెళ్తున్నది. ఈ క్రమంలో తిరువల్లూరు సమీపంలో రైలోలోని ఓ వ్యాగన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి ఐదు వ్యాగన్లకు వ్యాపించడంతో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో నల్లటి పొగలు దట్టంగా అలముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేసేందుకు యత్నిస్తున్నారు. రెండు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా, ప్రమాదం నేపథ్యంలో అప్రమత్తమైన రైల్వే అధికారులు ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అదేవిధంగా చెన్నై-అరక్కోణం మధ్య రైళ్ల రాకపోకలను ఆపివేశారు. ప్యాసింజర్ రైళ్లను దారిమళ్లిస్తున్నారు. ఈఘటనకుసంబంధించిపూర్తి వివరాలు తెలియ్సా ఉన్నది.

# వృద్దుల కోసం బహుళ సేవల డే కేర్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ



**మెదక్ రూరల్ జూలై 13:** మెదక్ జిల్లాలో వృద్దుల కోసం బహుళ సేవల డే కేర్ కేంద్రాల ఏర్పాటు కోసం ఎన్జీఓలు దరఖాస్తులు చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమ అధికారి హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా, శిశు ,దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో డే కేర్ కేంద్రాలలో వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు, వినోద కార్యక్రమాలు, కౌన్సెలింగ్, పోషకాహారం దినసరి జీవన సహాయ సేవలు అందించబడతాయి.కనుక మెదక్ జిల్లాలో ప్రతి కేంద్రంలో 50 మంది వృద్దుల కోసం బహుళ సేవల డే కేర్ కేంద్రాల స్థాపనకు ఏర్పాటు చేయుటకు అర్హత గల స్వచ్ఛంద సంస్థల (ఎన్జీఓ లు) దరఖాస్తులను నేటి నుండి జూలై 17. సాయంత్రం 5.00 గంట లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నందు సమర్పించాలి. కావున అర్హులైన ఎన్జీఓ లు ఇట్టి సదావకాశా న్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.

# రూ.500 కోట్ల ప్రాజెక్టుకు పగుళ్లు కూలిన ఎయిర్‌పోర్ట్ గోడ



**భోపాల్:** కొత్తగా నిర్మించిన విమానాశ్రయం సరిహద్దు గోడలోని కొంత భాగం కూలిపోయింది. దీంతో రూ.500 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి పనుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. కొన్ని నెలల కిందట ప్రారంభమైన రేవా విమానాశ్రయం చుట్టూ సరిహద్దు గోడ నిర్మిస్తున్నారు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి కట్టిన గోడలోని కొంత భాగం కూలిపోయింది. కింద ఉన్న మట్టి కుంగిపోవడంతో ఆ గోడ భాగం కూలినట్లు స్థానికులు తెలిపారు. ఎయిర్‌పోర్ట్ చుట్టూ కడుతున్న గోడ నిర్మాణం నాణ్యతపై అనుమానం వ్యక్తం చేశారుకాగా, భారీ వర్షాలకు ఎయిర్‌పోర్ట్‌లోని రన్‌వేతోపాటు చాలా భాగం నీట మునిగింది. అలాగే ప్రారంభానికి ముందు కూడా గత ఏడాది వర్షాలకు ఎయిర్‌పోర్ట్‌కు నష్టం వాటిల్లింది. అయితే రికార్డు స్థాయిలో 18 నెలల్లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ప్రస్తుతం భోపాల్ నుంచి ఖజురహో, జబల్పూర్‌ను రేవాతో అనుసంధానించారు. 19 సీట్లు ఉన్న రెండు విమానాలు నడుపుతున్నారు. రాబోయే నెలల్లో ఇక్కడి నుంచి 72 సీట్ల విమానాలు నడిపేందుకు ప్రణాళికలు చేస్తున్నారు.

# కార్మికులకు రూ.5 వేలు ఈపీ ఎఫ్ ఇవ్వాలి : శివంది సత్యం



**రామాయంపేట, జూలై 13 :** బీడీలు చేసే కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్‌ను నెలకు రూ.5 వేలకు తగ్గకుండా ఇవ్వాలని నూతన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివంది సత్యం పేర్కొన్నారు. ఆదివారం రామాయంపేట పట్టణంలోని బీడీ కారా?నలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికుల పట్ల పూర్తి వివక్షను చూపిస్తుందని అన్నారుపొద్దంతా కష్టపడితే వెయ్యి బీడీలకు కనీస వేతనం కూడా రావడం లేదని అలాంటి కార్మికులపై పక్షపాత ధోరణిగా వ్యవహరించడం కేంద్రంకు తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీడీ పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.బీడీలు చుట్టేవారితో పాటు గంపచాట్, ప్యాకర్స్ వారికి కూడా ఈపీఎస్ ఐదువేలు వర్తించే విదంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవలాన్నారు.బీడీలు చుట్టే కార్మికులకు నెలలో 25 రోజులపాటు పనులను కల్పించాలన్నారు.సమాన పనికి సమాన వేతనాన్ని కార్మికులకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యాలతో ఇప్పించాలన్నారు.

# చచ్చినట్టా..!? చంపినట్టా..!?

- సిద్దిపేట లోహిత్ సాయి హాస్పిటల్ లో ఏం జరిగింది..!
- వైద్యం జరుగుతున్న క్రమంలోనే కిమ్స్ హాస్పిటల్ కి ఎందుకు పంపినట్టు
- పరిస్థితి చేజారిందని తెలిసి పేషెంట్ ను చంపినట్టేనా..?



మృతుని ఫైల్ ఫోటో



ఆసుపత్రి ప్రధాన గేటు మూసివేసిన దృశ్యం



మరొక గేటు దగ్గర పోలీసులు పహారా

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 13 (తెలంగాణ పత్రిక):**

**అసలు ఏం జరిగింది... ఏ తప్పు లేకుండానే ఎందుకు పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు. సిద్దిపేట లోహిత్ సాయి హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో పోలీసులకు కిరిపోయారు. అంత భారీ పికెటింగ్ ఏర్పాటు చేయడానికి పరోక్షంగా తప్పును అంగీకరిఒచినట్టేనా..? ఇదిలా ఉండగా వైద్యునితో పలువురు రాజకీయ నాయకులు రహస్య మంతనాలు ఎందుకు జరిపినట్టు.? వైద్యం వికటించిందని నిర్ధారించినట్టేనా.? చెప్పకనే చెప్పినట్టు చావుకు కారణం తామేనని సదరు ఆసుపత్రి వైద్యులు తప్పుఒప్పుకున్నట్టేనా అనే కోణంలో సిద్దిపేటలో పలువురు చర్చించుకుంటున్నారు.**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రి వైద్యం వికటించి నిలువున నిండు ప్రాణాలను మింగిందనే చెప్పాలి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణానికి చెందిన అహ్మద్ ఇర్ఫాన్ ఉద్దీన్ పటేల్ అపెండెక్స్ ఆపరేషన్ కోసం వెళ్ళినాడని... ఆపరేషన్ చేసి కూడా తాను ఆపరేషన్ చేయలేదని తప్పించుకొని బిపి పల్స్ తీవ్రంగా తగ్గిపోయింది వెంటనే హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ కి తరలించాలని హుటాహుటిన పంపించారు. తాను ఆపరేషన్ చేసి కూడా పరిస్థితి విషమించడంతో తప్పించుకునే ప్రయత్నం చేసి నిండు ప్రాణాన్ని మింగారని కుటుంబీకులు బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రాణాలు పోతాయని తెలిసి కూడా తప్పు తమపై పడకుండా ఉండేందుకే పుట్టాహుటిన తొందరపెట్టి కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లాలని సూచించడంతో అక్కడికి వెళ్లి చికిత్స పొందుతుండగా ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. అసలు అంత చిన్న ఆపరేషన్ కి ఎందుకు ప్రాణాలు పోయాయో... అందుకు కారణమేంటో సదరు ఆసుపత్రి వైద్యులు తెలపాలని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పలువురు పట్టణవాసులు అసలు లోహిత్ సాయి హాస్పిటల్ చుట్టూ ఎందుకు ముందు జాగ్రత్తగా పోలీసులను పెట్టుకున్నాడో అర్థమవుతుందని... పూర్తిగా లోహిత్ సాయి హాస్పిటల్ వైద్యుడే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నారు. హాస్పిటల్ గేట్లని మూసి వేసుకొని... మనుషులను ఎవరిని అక్కడికి రాకుండా పోలీస్ పహారా ఎందుకు ఏర్పాటు చేశారు అర్థం కావటం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముమ్మాటికి తప్పు అని నిర్ధారించడానికి సిద్దిపేట పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ రాజకీయ నాయకులను ఆసుపత్రికి పిలిపించుకొని మంతనాలు జరపాల్సిన అవసరం ఏంటని ప్రశ్నిస్తున్నారు. లోహిత్ సాయి హాస్పిటల్ వ్యవహారం ఎలా ఉండబోతుందో వేస్ట్ చూడాల్సిందే మరి.

# బీజేపీకి నమ్మకం లేకే రాజ్యాంగంపై నిర్లక్ష్యం : మాజీ ఎంపీ సుభాషిణి ఆలీ





**జోగులాంబ గద్వాల :** భారత రాజ్యాంగం పై బీజేపీ నమ్మకం లేదని అందుకనే రాజ్యాంగం అమలులో నిర్లక్ష్యం చేస్తుందని మాజీ ఎంపీ సుభాషిణి ఆలీ ఆరోపించారు. ఆవాజ్‌రాష్ట్ర 3 వ మహాసభల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని మక్కా మసీదు నుంచి పట్టణ పుర విధులలో ర్యాలీ నిర్వహించి, తేరు మైదానంలో బహిరంగ సభను నిర్వహించారు. ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్ సభాధ్యక్షతన నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు.రాజ్యాంగం స్థానంలో బీజేపీ మనుస్మృతి అమలులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. సీఏఏ చట్టం వల్ల మైనార్టీ హక్కులకు భంగం కలిగిందని అన్నారు. పరదచాటున ఉన్న మైనార్టీ మహిళలు తమ హక్కుల కోసం రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మైనారిటీ ల దేశభక్తిని ఎవరూ గుర్తించవలసిన అవసరం లేదని తెలిపారు. తాము భారతదేశ పౌరులమని అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తమకు సర్వ హక్కులు కల్పించారని అన్నారు.స్వశక్తి తో అన్ని రంగాలలో మహిళలు ముందుకు వెళుతుంటే బీజేపీ మాత్రం మహిళ హక్కులను నిరాకరిస్తున్నదని విమర్శించారు. భేటీ పడావో.. భేటీ బచావో అంటూ నినాదాలు ఇస్తున్న బీజేపీ అధికారంలో ఉన్న యూపీ, బీహార్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఆడ పిల్లలపై జరుగుతున్న అరాచకాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారుతెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి సరితమ్మ , గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జబ్బార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, జేపీసీ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు తాహేర్, పాలమూరు అధ్యయన వేదిక ఇక్బాల్ పాషా, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు సుభాన్, వివిధ సామాజిక ప్రజా

# ప్రియుడితో లేచిపోయిన భార్య విడాకులు తీసుకుని భర్త ఏం చేశాడంటే



**అసోం:** కట్టుకున్న భార్యమాటిమాటికి ప్రియుడితో లేచిపోతుండటంతో అతడు విసిగిపోయాడు. ఆమెతో తాను కాపురం చేయలేనని, విడాకులు కావాలని కోర్టు ను ఆశ్రయించాడు. అతడి మొర ఆలకించిన కోర్టు ఎట్టకేలకు విడాకులు మంజూరు చేసింది. ఈ సందర్భాన్ని అతడు వినూత్నంగా సెలెబ్రేట్ చేసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళ్తే.. అసోం రాష్ట్రం నల్బరి జిల్లాకు చెందిన మానిక్ అలీ అనే వ్యక్తి తన భార్య ప్రవర్తనతో విసిగిపోయాడు. పెళ్లయిన తర్వాత ఆమె రెండు సార్లు ప్రియుడితో లేచిపోయినా తిరిగొచ్చిన తర్వాత మందలించి అక్కున చేర్చుకున్నాడు. తాజాగా మరోసారి ఆమె లేచిపోయింది. దాంతో మానిక్ అలీ ఆమెతో కాపురం వద్దని నిర్ణయించుకున్నాడు .అనుకున్నదే తడవుగా కోర్టులో విడాకుల కోసం పిటిషన్ వేశాడు. పలు దఫాల వాయిదాల అనంతరం కోర్టు అతడికి విడాకులు మంజూరు చేసింది. మానిక్ అలీ ఈ విషయాన్ని తన లాయర్ ద్వారా తెలుసుకున్నాడు. అంతే ఇక అతడి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ శుభ సందర్భంలో అతడు పాలతో స్నానం చేశాడు.తన ఇంటి ముందు ఓ ప్లాస్టిక్ సీట్లో నాలుగు పాల బకెట్లు పెట్టుకుని, ఒకటి తర్వాత ఒకటి నాలుగు బకెట్ల పాలతో స్నానం చేసుకున్నాడు. ఈ రోజు తనకు స్వేచ్ఛ లభించిందని చెప్పుకుంటూ పాలు నెత్తిలో పోసుకున్నాడు. ఆమె ప్రియుడితో లేచిపోయినా తన కుటుంబ శాంతి కోసం భరించానని చెప్పాడు. ఈ ఘటనను మొత్తం తన మొబైల్‌లో బంధించాడు.ఆ తర్వాత ఆ

# మంత్రి బెడ్‌రూమ్‌లో బ్యాగు నిండా నోట్ల కట్టలు



**ముంబై:** ఒక మంత్రి తన ఇంట్లోని బెడ్‌రూమ్‌లో స్మోక్ చేశారు. ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడారు. ఆయన బెడ్ సమీపంలో ఉన్న బ్యాగులో డబ్బుల కట్టలున్నాయి. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.బీజేపీ పాలిత మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగింది. శివసేన షిండే వర్గానికి చెందిన సామాజిక న్యాయ శాఖ మంత్రి సంజయ్ శిర్సాత్ తన ఇంట్లో బెడ్‌పై కూర్చొన్నారు. ఒక చేతిలోని సిగరెట్‌ను స్మోక్ చేస్తూ మరో చేతిలోని మొబైల్‌ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నారు. ఆ బెడ్ పక్కన నేలపై ఉన్న తెరిచిన ట్రావెల్ బ్యాగ్ నిండా నోట్ల కట్టలు కనిపించాయి. మరో ట్రావెల్ బ్యాగ్ కూడా అక్కడ ఉన్నది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆయనపై ఆరోపణలు వెల్లువెత్తాయి.కాగా, శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ ఈ వీడియో క్లిప్‌ను షేర్ చేశారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వీడియో చూడాలని కోరారు. 'దేశంలో ఏం జరుగుతోంది? మహారాష్ట్ర మంత్రికి సంబంధించిన ఈ వీడియో చాలా చెబుతోంది' అని విమర్శించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు ట్యాగ్ చేశారు మరోవైపు మహారాష్ట్ర మంత్రి సంజయ్ శిర్సాత్ సంపద రూ.31 కోట్లకు పెరుగడంపై ఆదాయపు పన్ను శాఖ నుంచి ఆయనకు నోటీస్ అందింది. ఒక రోజు తర్వాత ఈ వీడియో క్లిప్ వైరల్ కావడంపై ఆయన స్పందించారు. ఉద్దేశపూర్వకంగా తనను టార్గెట్ చేశారని ఆరోపించారు. 'వీడియోలో కనిపిస్తున్న ఇల్లు నాదే. అది నా ఇంటి బెడ్‌రూమ్. ఆ వీడియోలోని కుక్క కూడా నాదే. నేను రిలాక్స్‌గా కూర్చున్నా. డబ్బు ఉంటే, దానిని ఉంచడానికి నా ఇంట్లో అల్మారాలు ఉన్నాయి. ఇలా బ్యాగ్‌లో నేను డబ్బు ఎందుకు ఉంచుకోవాలి?' అని ప్రశ్నించారు.కాగా, శివసేన ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకుని నిఘా పెడుతున్నారని మంత్రి సంజయ్ శిర్సాత్ ఆరోపించారు. 'నా ఇల్లు ఎల్లప్పుడూ తెరిచి ఉంటుంది. చాయ్, స్నాక్స్ కోసం అందరూ వస్తారు. పార్టీ కార్యకర్తలు వచ్చి సందర్శిస్తారు. ఎవరి కోసమో ఇలా చేసి ఉంటారు' అని ఆరోపించారు.మరోవైపు కొంతమంది ఫిర్యాదు వల్ల తనకు ఐటీ నోటీస్ వచ్చిందని మంత్రి సంజయ్ శిర్సాత్ తెలిపారు. ఆ నోటీసుకు సమాధానం ఇవ్వడానికి సమయం అడిగినట్లు చెప్పారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# యూరియా సరఫరా సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు

■ కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా జూలై 13 తెలంగాణ పత్రిక :యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూరియా నిల్వలు, సరఫరా, రైతులకు అందుబాటు వంటి అంశాలపై వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులకు అవసరమైన పరిమాణంలో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా యూరియా నిల్వలు డిమాండ్ సరఫరా వివరాలను సమగ్రంగా విశ్లేషించి సమయానికి ఎరువులు అందేలా చూడాలని అధికారులను సూచించారు. అలాగే నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ అంశం లో వ్యవసాయ శాఖ అధికారులు ముందుండి పని చేయాలన్నారు. రైతులు ఎరువుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల ద్వారా సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈపాస్ విధానం ద్వారానే యూరియా సరఫరా చేయాలన్నారు. యూరియా సరఫరా నివేదిక ప్రతిరోజు సమర్పించాలన్నారు.
యూరియా సరఫరా సజావుగా జరుగుటకు గ్రామాల వారిగా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే రైతులను రద్దీ తగ్గించుటకు ముందుగానే టోకెన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.సంబంధిత అధికారులు తరచుగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి ఇన్చార్జ్, జిల్లా ఉద్యానవనాధికారి శ్రీనివాస రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల ఉద్యానవ నాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద పోచమ్మ తల్లి బోనాలు

రాయికల్ జూలై 13(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద పోచమ్మ తల్లి బోనాలు మరియు వన భోజన మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనం నెత్తిపై పెట్టుకుని డప్పు చప్పుళ్లతో డిజె పాటలతో పోతు రాజుల విన్యాసల మధ్య మార్కండేయ దేవాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి పొచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం వనబోజన కార్యక్రమం వీరాపూర్ రోడ్డులోని మామిడి తోటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, యువజన సంఘం అధ్యక్షుడు సామల సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడేపు రాజీవ్, కోశాధికారి బొమ్మకంటి నవీన్, ఉపాధ్యక్షులు సింగని సతీష్, ఎలిగేటి సతీష్, కార్యదర్శులు అనుమల్ల చంద్రతేజ గంట్యాల ప్రవీణ్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు తాటిపాముల విశ్వనాథం, శ్రీరాముల సత్యనారాయణ, మామిడాల లక్ష్మీనారాయణ, మ్యాకల రమేష్, ఎలిగేటి రాజకిషోర్, అష్టమవాడ పెద్దలు గూడూరి పొట్టయ్య, సామల్ల రాజేశం, సిరిపురం రఘు, ఆడేపు నర్సయ్య, సామల్ల గోపాల్, గజెంగి అశోక్, గోపాల్, సత్యనారాయణ సంఘ సభ్యులు మహిళా సంఘం, పోపా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

■ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు నారాయణ



చిన్నకోడూరు/ సిద్దిపేట, జులై 13 (తెలంగాణ పత్రిక):ఇటీవల అల్లీపూర్ గ్రామ భవన నిర్మాణ కార్మికుడు కామ రామచంద్రం అనారోగ్యంతో మృతి చెందాడు. చిన్నకోడూరు మండలం గ్రామాల భవన నిర్మాణ కార్మిక యూనియన్ నాయకులు ఆదివారం మృతుని భార్య లక్ష్మీకి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు . చిన్నకోడూర్ మండల భవన నిర్మాణ కార్మిక యూనియన్ అధ్యక్షుడు చెరుకు నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను చిన్నచూపు చూడడం ఎంతో బాధాకరం అన్నారు. కార్మికులు అంటేనే ప్రభుత్వానికి చిన్నచూపు చూడటం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవాలని, కార్మిక శాఖ తరపున రావలసిన బెనిఫిట్స్ అన్ని సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకరయ్య, లింగం, పరశురాములు, లింగం, లింగయ్య, రాజు, రాజమల్లు, నరసయ్య, అల్లిపూర్ గ్రామ అధ్యక్షుడు నీలయ్య, చౌడారం చిన్న మల్లయ్య, వడ్లూరు నర్సింహులు, బై రోజు రమేష్, పిల్లి శ్రీనివాస్, అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఉజ్జాయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న తలసాని



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై13 తెలంగాణ పత్రిక : సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉజ్జాయినీ మహంకాళి అమ్మవారి ని దర్శించుకున్నారు.ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆయన సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జాయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయన కు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పరిసరాలలో కలియతిరుగుతూ భక్తులను ఆప్యాయంగా పలకరించి ఏర్పాట్లపై ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా భక్తులు ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్ లో నిల్చున్న భక్తులకు వాటర్ బాటిల్స్ ను ఆయన పంపిణీ చేశారు..

# మా అనాధ వృద్ధాశ్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ జన్మదిన వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 13 : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అజ్మతుల్లా హుస్సేన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు ముందుగా వృద్ధాశ్రమ ంలోని వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేశారు అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వృద్ధులు అజ్మతుల్లా హుస్సేన్ నీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆశీర్వదించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ మా అభాగ్యుల వృద్ధ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలుపుతూ వృద్ధుల ఆశీస్సులతో మరింత ఉన్నత శిఖరాలకు ఎదిగి మరిన్ని గొప్ప పదవులు
చేపట్టి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించేలా చూడాలని ఆ దేవుడిని కోరుకుంటున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన మండల అధ్యక్షులుగా చిట్యాల తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

నల్లబెల్లి జులై 13 తెలంగాణ పత్రిక :నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రోజు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఈఎన్నికలలో నల్లబెల్లి మండల అధ్యక్షులుగా చిట్యాల తిరుపతిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ లు వైనాల అశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్ కదుర్ కటయ్య ప్రధాన కార్యదర్శిమాలోతు మోహన్ ఉపాధ్యక్షులుపుల్ సింగ్ పెంతల కొమరారెడ్డి కార్యదర్శిజిల్లా మునేందర్ జెట్టి రామ్మూర్తి కోశాధికారి మామిళ్ల రాజిరెడ్డి నియామకం అయ్యారు.



# రెడ్డి మహిళా సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు



నంగునూరు, జులై 13 (తెలంగాణ పత్రిక) : సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో రెడ్డి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి మహిళా సంఘం నాయకురాళ్లు వల్లపురెడ్డి స్వప్న, చౌడు చర్ల మమత మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా వచ్చిన గోరింటాకుతో ఆషాఢ మాస గోరింటాకు సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. రసాయనాలను కలిపి తయారు చేసిన గోరింటాకు కోన్ లను వాడకుండా ప్రకృతి సిద్ధంగా వచ్చిన గోరింటాకుతో సంబరాలు నిర్వహించారు. గోరింటాకును రోట్లో దంచి, చిన్న పెద్ద అందరూ కలసి సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మహిళలు తెలిపారు. గోరింటాకు రంగు ఎర్రగా తేలడం శుభ సూచకమని చెప్పారు. దీనిని స్త్రీల ఆరోగ్యానికి, కుటుంబ సంక్షేమానికి మంగళ ప్రదంగా భావిస్తామన్నారు. ప్రతి సంవత్సరం గోరింటాకు సంబరాలు జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మమత, స్వప్న, వర్షిత, స్వాతి, సమత, మాధవి, లచ్చవ్వ, లక్ష్మి, కవిత, నవనీత, శశికళ, రెడ్డి సంఘం మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ





కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 13 :బాన్సువాడ పట్టణ కేంద్రంలోని సంగమేశ్వర కాలనీలో ఆషాఢ మాసం బోనాల పండుగలో సతీసమేతంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు నియోజకవర్గ శాసన సభ్యుల దంపతులు పోచారం శ్రీనివాస రెడ్డి పుష్పమ్మ దంపతులు ఆలయంలోని ప్రత్యేక పూజలు చేసి బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా బయలుదేరి దుర్గామాత ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం మాట్లాడుతూ... పట్టణంలోని కాలనీలోని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలలో ఉండాలని దేవుని ప్రార్థించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులందరూ ఎల్లవేళలా అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. అనంతరం పోచారం శ్రీనివాస్ రెడ్డి శంబురెడ్డి దంపతులకు కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోచారం శంభు రెడ్డి ప్రేమల, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సురేందర్ రెడ్డి కాసుల రోహిత్ బాన్సువాడ పట్టణ నాయకులు ప్రజా ప్రతినిదులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని బీరప్ప ప్రత్యేక పూజలు



తెలంగాణ పత్రిక జూలై 13 రాయికోడ్ మండల: పరిధిలోని షాపూర్ లో పసుక పండుగలో భాగంగా వర్షాలు సమృద్ధిగా కురవాలని బీరప్ప భగవానునికి మొక్కులు తీర్చుకున్న షాపూర్ గ్రామ పెద్దలు మరియు యువకులు

# జులై 27న బాన్స్ వాడలో మాలల ఆత్మీయ సమ్మేళనం



కోటగిరి తెలంగాణ పత్రిక జులై 13 : బాన్స్ వాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాల సంఘం నాయకులు మూల సంఘం వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ డివిజన్ అధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం సందర్భంగా మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ.... కామారెడ్డి జిల్లాలో తొలిసారిగా జులై 27 న బాన్స్ వాడ పట్టణంలో మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకట స్వామి వస్తున్నారని తెలిపారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో ఉన్న మాలలు అధిక సంఖ్యలో హాజరై మాలల ఐక్యతను చాటి,
కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం బాన్స్ వాడ డివిజన్ అధ్యక్షులు మిర్జాపూర్ సాయన్న రాష్ట్ర కార్యదర్శి గౌడి నర్సింలు మాల సంఘం సీనియర్ నాయకులు మ ల్లూరు సాయిలు కోటగిరి నసురుల్లాబాద్ మండలాల అధ్యక్షులు దండు భూమేష్ బాల సా యిలు, జుక్కల్ ఇంచార్జ్ జాతీయ మాలల ఐక్య వేదిక అధ్యక్షులు గైని ప్రవీణ్ కుమార్ పుప్ప ల సైదయ్య పాల గంగారాం భైరపూర్ బేగరి గంగారాం గున్న సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ మల్టీపర్పస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

■ అధ్యక్షులుగా షేక్ బషీర్ ఉపాధ్యక్షులుగా వనపర్తి జగదీష్ ఏకగ్రీవం ఎన్నిక



తెలంగాణ పత్రిక జులై 13 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :తిరుమలాయపాలెం మండల గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండలంలోని 40 గ్రామపంచాయతిల సిబ్బంది సమావేశమై నూతన అధ్యక్షుడు ఉపాధ్యక్షుళ్ళు కార్యదర్శిని. సలహాదారున్ని కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడుగా కాకరవాయి ఎస్.కె బషీర్ ని ఉపాధ్యక్షులు గా దమ్మాయిగూడెం వనపర్తి జగదీష్ తిప్పారెడ్డిగూడెం పోలెపొంగు శ్రీను కార్యదర్శిగా పిండిప్రోలు మీగడ సైదులు సలహాదారుడిగా కోక్కిరేణి ఎస్.కె పాషా కార్యవర్గ సభ్యులుగా మాచర్ల శీను భాషబోయిన వెంకటేశ్వర్లు సిహెచ్ఎల్లయ్య జిఉప్పలయ్య ధరావత్ సురేష్ జి మోహన్ కొమ్ము రవి వీరన్న సంగయ్య తావూరి అనంతారపు భాగ్యలక్ష్మి డి సుధాకర్ నీ మొత్తం మండల గ్రామ పంచాయతీ సిబ్బంది 140 మంది కలిసి ఎన్నుకోవడం జరిగింది
ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎన్నికైన ఎస్ కే బషీర్ ఉపాధ్యక్షులు వనపర్తి జగదీష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల హక్కుల సాధనకై తాము శక్తివంచ లేకుండా కృషిచేసి పని చేస్తామని వారు తెలిపారు

# ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ ప్రారంభోత్సవం

■ ఆరోగ్యమే మహాభాగ్యం విశాల శ్రావణ్ రెడ్డి




తెలంగాణ పత్రిక/షాద్ నగర్ :షాద్నగర్ పట్టణం మహబూబ్నగర్ రోడ్డులో గుండు మహేష్, ఉదయ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ శనివారం ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పీటీసీ సభ్యుడు విశాల శ్రావణ్ రెడ్డి ప్రత్యేక పూజల అనంతరం జిమ్ను ప్రారంభించి, యాజమాన్యాన్ని శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామాన్ని దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలి. వ్యాయామం మన శరీరానికే కాదు, మనస్సుకూ శ్రేయస్కరం. ఇటువంటి ఆధునిక జిమ్ కేంద్రాలు యువత ఆరోగ్య అభివృద్ధికి ఉపయోగపడతాయి" అని అన్నారు.ప్రాంత యువత ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి ఫిట్నెస్ కేంద్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు.

# జానపహాడ్ గ్రామం లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




పాలకవీడు:బి జులై 13(,తెలంగాణ పత్రిక ) :లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జాన్పహాడ్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లు లయన్ బట్టు మధు, లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మండల పరిధిలో ని మారుమూల గ్రామ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.ఈ శిబిరంలో లయన్ కంటి ఆసుపత్రి, సూర్యాపేట వైద్య బృందం సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించబడ్డాయి. అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్స కూడా అందించబడుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలంటూ సూచించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ షేక్ యూసుఫ్, కోశాధికారి లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు, విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి, క్యాంప్ ఆర్గనైజర్ లయన్ బాణాల వీరేందర్ చారి, బాల వెంకటేశ్వర్లు చారి మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# సానిక్ష ఫౌండేషన్ కు ప్రోత్సాహక పత్రం

■ వ్యవస్థాపకుడు డాక్టర్ శివ




చిన్న శంకరంపేట. జులై 13. (తెలంగాణ పత్రిక) :సానిక్ష ఫౌండేషన్ కు ప్రోత్సాహక పత్రం తోపాటు మెమో రెంట్ రంజిత్ అండ్ వీల్స్ యూట్యూబర్ డాక్టర్ సంపత్ కుమార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని సానిక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ శివ నేడో ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కి వెళ్ళిన షేరింగ్ సర్వీసింగ్ ఫౌండేషన్ నాలుగవ సంవత్సర వార్షికోత్సవం సందర్భంగా 2 తెలుగు రాష్ట్రాల్లో ఉండే స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రోత్సాహక పట్టాలతో పాటు మెమొరెంట్ పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈ ప్రోత్సాహంతో ఇంకా రెట్టింపు బాధ్యత తమపై పెరిగిందని డాక్టర్ శివ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాఖ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ శివ, ప్రకాష్ సుదర్శన్ సోనియా డాక్టర్ రజిత నాయకులు పాల్గొన్నారు.

## బీసీలను మభ్యపెట్టడానికి 42% రిజర్వేషన్లు



తెలంగాణ పత్రిక జూలై 13అందోల్ :లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ బిసి రిజర్వేషన్ పై బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కపట నాటకానికి తెరతీసింది ప్రజలందరూ గమనించాలి150 సంవత్సం-ాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే గత 20 నెలలుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ఒత్తిడి చేయడంలేదు ఎందుకు ఒప్పించలేకపోతున్నారురాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టి పెట్టుకొని బీసీల ఓట్ల కోసం బిసి రిజర్వేషన్ అంటూ ఆచరణ కానీ హామీలతో కపట నాటకాన్ని మొదలుపెట్టి కాంగ్రెస్ తమ నైజాన్ని బయటపెట్టుకున్నారుఆర్టికల్ 200 ప్రకారం బిల్లు కేంద్ర ప్రభుత్వం వద్ద బిల్లు పెండింగ్ లో ఉంటే దానికి సంబంధించిన ఆర్డినెన్స్ తేవడానికి వీలు లేదు అని భారత రాజ్యాంగంలో ఉంది ఈ కార్యక్రమంలో ఆందోల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం ఆందోల్ మాజీ ఎంపీపీ రామ గౌడ్ , మునిపల్లి మండల అధ్యక్షులు పైతర సాయికుమార్ టేక్మల్ మండల అధ్యక్షులు బత్తుల వీరప్ప అల్లాదుర్గం రైకోడ్ వట్పల్లి చౌటకూర్ మండల అధ్యక్షుడు శివకుమార్ ఆయా గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మల్లాపూర్ లో దుర్గామాత ఆలయంలో బోనాల పండుగ



మల్లాపూర్ జూలై 13 (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండల కేంద్రంలో దుర్గామాత ఆలయంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామంలో పాడిపంటలు పశువులు పిల్లలు చల్లగా చూడాలని వేడుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామంలో ఇలాంటి అధికారులు రాకుండా కాపాడమని గ్రామ ప్రజలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



ఆలేరు జులై 13 (తెలంగాణ పత్రిక) :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే పాల్గొన్నారు.టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన పల్లె శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆత్మీయ సమ్మేళన సమావేశంలో పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి,సీఐకి ఘన సన్మానం



ఎల్లారెడ్డి, జులై13(తెలంగాణ పత్రిక ):సదాశివనగర్ మండల నూతనంగా ఇటీవలే బాధ్యతలను చేపట్టిన ఎస్సై పుష్పరాజ్,సీఐ సంతోష్ కుమార్ ను ఆదివారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలు అమూల్యమైన వని,ప్రజా సమస్యల పరిష్కారానికి న్యాయ పరంగా కృషి చేయాలని ఎస్సైని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంగ్యానాయక్,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు భాగయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కవీన్, నియోజకవర్గ యూత్ మాజీ అధ్యక్షుడు సంపత్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్ గౌడ్,విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా

- హుజురాబాద్ నియోజకవర్గ మల్లన్న టీం వైస్ ఇంచార్జ్ కొండపాక మున్నూరు కాపు జనరల్ సెక్రెటరీ దాట్ల శ్రీనివాస్



వీణవంక ప్రతినిధి, జులై 13( తెలంగాణ పత్రిక). :బీసీల కొరకు గల మెత్తిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అతనికి సంబంధించిన మెడిపల్లిలోని క్యూ న్యూస్ ఛానల్ ఆఫీస్ పై దాడి చేసిన జాగృతి కార్యకర్తలు, ఎమ్మెల్సీ కవిత అనుచరుల మీద తక్షణమే పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లన్న టీం నియోజకవర్గ వైస్ ఇన్చార్జ్ కొండపాక మున్నూరు కాపు జనరల్ సెక్రెటరీ దాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భ ంగా దాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్యూ న్యూస్ ఆఫీస్ పై జాగృతి గుండాలు దాడి చేసి ఆఫీసులోని పర్మిషన్ ధ్వంసం చేయడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి సిబ్బందినీ భయభ్రా ంతులకు గురిచేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తీవ్రం గా ఖండిస్తున్నామన్నారు. బడుగుల గొంతుక వినిపించే న్యూస్ ఛానల్ పై దాడి చేయడం అంటే రెండు కోట్ల మంది బీసీల మీద దాడి చేయడమేనని అన్నారు. ఈ దుశ్చర్య మీద ప్రభుత్వం దృష్టి సారించి తక్షణమే దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## నికార్సైన గన్మెన్లకు సెల్యూట్ తెలంగాణ శ్రీనివాస్ నాయక్



నర్సంపేట జులై 13 తెలంగాణ పత్రిక :కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న( చింతపండు నవీన్) పై జరిగిన దాడిని ఖండిస్తూ... నికార్సైన గన్ మెన్ లకు సెల్యూట్ చేస్తున్నానని అంటూనే..దేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా కొనియాడ పడుతున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పై దాడి చేయడం హేయ మైనా చర్యా అని నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి, సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మీడియా దాడిని ఖండించారు.. దేశ ప్రజలతో పాటు పార్టీలకతీతంగా క్షేత్రస్థాయిలో దేశ ప్రజలకు న్యాయం జరగడం కోసం , జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి వారి కుటుంబాలను పక్కనపెట్టి నీతి, న్యాయం, ధర్మం కోసం తపన పడుతున్నది మీడియా అని కొనియాడారు... క్యూ న్యూస్ పై దాడి చేయడం మహా తప్పిదమని ఏ పార్టీ కార్యకర్త అయినా సరే తక్షణమే వారిని గుర్తించి చట్ట ప్రకారంగా చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి విన్నవిస్తున్నానని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు

## ఎమ్మెల్యేను కలిసిన ఏఐబిఎస్ జిల్లా అధ్యక్షుడు



ఎల్లారెడ్డి, జులై13(తెలంగాణ పత్రిక ):కామారెడ్డి జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు రాథోడ్ సురేందర్ ఆదివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు మదన్ మోహన్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించి అయన ఎమ్మెల్యే కు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛన్ని అందించారు.కేతావత్ దేవిసింగ్, తేజవత్ విజయ్ నాయక్,మాలోత్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## పరుశురాం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పదవ తరగతి క్లాస్మేట్స్



కూసుమంచి, జూలై 13 ( తెలంగాణ పత్రిక న్యూస్ ) :కూసుమంచి మండలం ధర్మ తండా గ్రామంలో గతనెల 29.06 2025 న బిడ్డకు వైద్యం చెయించలేక బలవర్మరణానికి పాల్పడిన జర్పుల పరుశురాం కుటుంబానికీ 1997-98 10వ తరగతి మిత్రులు వారి గృహానికి వచ్చి పరామర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చినారు. పరశురాం భార్యకు ధైర్యం చెప్పి ఆర్థికంగా అండని ఇచ్చినారు. పరుశు రామ్ బిడ్డ వైద్యానికి 40 వేలరూపాయలు, 50 కిలోల బియ్యం ,నిత్య అవసరాల సరుకులు పరుశురం భార్యకు అందిచడం జరిగింది. అలాగే బిడ్డ ఆరోగ్యం కోసం అధైర్యపడకుండ ముందుకు సాగాలని , పరుశురాం కుటుంబానికి ఎల్లవెల్లల అండగా ఉంటామని భరోసా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పరుశురాం మిత్రులు తారచంద్, నాగేశ్వరావు, తులసి రామ్ కృష్ణ , రమేష్ ,లచ్చు,ఉపేందర్, శ్రీను, ఉపేంద్ర,షకీరా, సుశీల ,లలిత, శ్రీను, మరి యు వారి మిత్ర బృందం ,గ్రామస్తులు భద్రు నాయ క్,పూల్ సింగ్ ,వేణు,వెంకన్న, నాగంరాజు మిగత బంధువులు పాల్గొనడం జరిగింది.

## చెట్లు నాటిన ప్రముఖ శాస్త్రవేత్త



కామారెడ్డి టౌన్ జులై 13, (తెలంగాణ పత్రిక) : కామారెడ్డి పట్టణ ఆధ్వర్యంలో ఉన్నటువంటి యోగ భవన్ ఆవరణలో ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి చెట్లను నాటడం జరిగింది తదనంతరం మాట్లాడుతూ యోగ భవన్ నిర్మించిన తీరును ఉన్నటువంటి పరిసరాలను అక్కడ నిర్వహిస్తున్నటువంటి కార్యకలాపాలను చూసి వారిని ఎంతో అభినందించారు. ఇలాంటి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగ చేయడం వలన అందరికి ఎంతో ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే చెట్ల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని చెట్లను నాటడం వలన భూతాపం తగ్గడమే కాకుండా వర్షాలు పెరుగుతాయని మనకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుందని తెలియజేశారు. యోగ భవన్ యొక్క అభివృద్ధికి తను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నిర్వాహకులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు యోగారాంరెడ్డి, కార్యదర్శి రఘుకుమార్ కోశాధికారి రమేష్ కుమార్, మాజీ సర్పంచ్ సిద్ధ గౌడ్, రాజకుమార్, సురేందర్,వెంకటేశం పాల్గొన్నారు

## మల్లాపూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో పత్రిక సమావేశం



మల్లాపూర్ జూలై 13 (తెలంగాణ పత్రిక) : మల్లాపూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలోబీఆర్ఎస్ నాయకులు పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మల్లాపూర్ మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిన్న జువ్వాడి నర్సింగ్ రావు . ఎమ్మెల్యే డా.సంజయ్ మరియు విద్యాసాగర్ రావు పట్ల మాట్లాడిన మాటలను ఖండించారు. మా నాయకులను విమర్శించే కనీస స్థాయి నీకు లేదన్నారు.రాష్ట్ర చరిత్రలోనే వరసగా అయిదు సార్లు ఓడిపోయిన నువ్వు. ఓటమి ఎరగని మా నాయకులని విమర్శించడం సిగ్గుచేటని, నీ మీద ప్రెస్ పెట్టి మాట్లాడటం మాకే అసహ్యం గా ఉందన్నారు.నిన్ను చూస్తే నీ కాంగ్రెస్ పార్టీ నాయకులే పట్టించుకుంటలేరు,నీ పక్కనున్న చోట మోట నాయకులకు ఎమ్మెల్యే గురించి మాట్లాడే కనీస అర్హత వారికీ లేదనీ వాళ్ళు దెగ్గరుండీ 3వ స్తానం నుండి నిన్ను 4వ స్థానానికి తీసుకెల్లుడు కాయం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా రైతు బంధు సమితి మాజీ సభ్యులు దేవా మల్లయ్య,పార్టీ అధికార ప్రతినిధి కాటిపెల్లి ఆదిరెడ్డి,మార్కెట్ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య,వైస్ చైర్మన్లు శరత్ గౌడ్,లక్ష్మణ్, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నగేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బండి లింగ స్వామి,చింతల రమేష్ నాయకులు బిట్ల నరేశ్,బైరి రవికు మార్ యాదవ్, బదినపెల్లి ప్రేమ్,కొంపల్లి రాజు,కొమ్ముల జీవన్,రఫీ,యువజన విభాగం అధ్యక్షులు సతీష్,పుందరి కం,శ్రీరాముల సురేష్,ఉయ్యాల లక్ష్మణ్,రాంరెడ్డి,దేవా సునీల్,మహమ్మద్ రఫీ తదితరులు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



గుండాల, తెలంగాణ పత్రిక: మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో ఆదివారం మహంకాళి అమ్మవారి కి ఆషాడ మాసం సందర్భంగా గ్రామ మహిళలు డప్పు చప్పుల్లు,పోతరాజుల విన్యాసాలతో అంగరంగ వైభవంగా బోనం చెల్లించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ ఎస్ మండల నాయకులు శ్యామల శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ పాల బిందెల లక్ష్మయ్య, మొగులయ్య, అనిల్ గౌడ్ నాగరాజు రాజమల్లు మహేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కి ఘన సన్మానం



హుజురాబాద్ జూలై 13 (తెలంగాణ పత్రిక) :సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఎంపిక కావడం పట్ల జమ్మికుంట పట్టణంలోని చాణిక్య మరియు విస్డం కళాశాల యజమాన్యం శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల యజమాని దెబ్బట రవీందర్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించడంలో పాటు గత 20 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో రాణిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అధికారులు స్పందించి సత్వర చర్యలు అందించేలా కృషి చేస్తున్న గండి రంజిత్ కుమార్ గౌడ్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విస్డం కళాశాల ప్రిన్సిపల్ విజేందర్ రెడ్డి,తో పాటు ప్రభాకర్, మల్లారెడ్డి, రవీందర్, శ్రీనివాస్, సదానందం, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రివర్యులు వాకిటి శ్రీహరి



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జులై 13: మదనపురం మండల పరిధిలోని గోపాన్ పేట్ గ్రామంలో ఆదివారం మంత్రివర్యులు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి విగ్రహా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలి, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే ఈరోజు మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది, ఏర్పడ్డ రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ నియమ నిబంధనలను అనుసరించి, రిజర్వేషన్లు అన్నీ కూడాను అంబేద్కర్ ఆలోచన విధానం రాగానే జరుగుతున్నాయని కొనియాడారు. అదేవిధంగా విగ్రహ దాత దండు అయ్యన్న ఈ కార్యక్రమానికి హాజరయ్యారు టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు కేశం నాగరాజు గౌడ్ అదేవిధంగా ఎండి రహమతుల్లా, మండల అధ్యక్షుడు పరమేష్, నల్గొండ శీను, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ తులసి రాజు, యాదవ్ ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ అధ్యక్షుడు దాసరి కొండన్న, అంబేద్కర్ యూత్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈ సి శేఖర్ గౌడ్ (మామ)



ఇబ్రహీంపట్నం జులై 13 (తెలంగాణ పత్రిక):- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ (మామ)అన్నారు.ఆదివారం ఇబ్రహీం పట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకున్న సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసి శేఖర్ గౌడ్ (మామ) మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.అనంతరం ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,తెలంగాణ రాష్ట్రమంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె రజనీకాంత్ గౌడ్, జోగుల సురేష్,పల్లె సాయి బాబా గౌడ్,గుడిదేవుని దర్శన్ గౌడ్,గజ్జల బాబు,పల్లె సత్తి గౌడ్,ముత్యాల శ్రీహరి,జి.నరసింహ,పుట్ట సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.వి రామన్ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రివర్యులు వాకిటి శ్రీహరి



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జులై 13: ఆత్మకూరు మండల కేంద్రంలో నూతనముగా ఎం.వి.రామన్ స్కూల్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రివర్యులు వాకిటి శ్రీహరి. అనంతరం స్కూల్ లో లైబ్రెరీ, కంప్యూటర్ ల్యాబ్ లను పరిశీలించిన అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కల్చరల్ ఆక్టీవిటీస్ లో పాల్గొని పిల్లల నృత్యలను వీక్షించిన మంత్రివర్యులు వాకిటి శ్రీహరి. అదేవిధంగా ఎం.వి రామన్ పాఠశాల అధినేత మోగిలి శ్రీధర్ గౌడ్ వాకిటి శ్రీహరిను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ నాయకులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ మట్టి ఇసుక రవాణా పై కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- అక్రమంగా తరలిస్తున్న 10 మట్టి త్రవ్వే యంత్రాలు మరియు వాహనాలు సీజ్
- మట్టి రవాణా చేసే వారి పై కేసులు నమోదు చేసిన వేములవాడ ఆర్డిఓ



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 13 :జిల్లాలో అక్రమ మట్టి మరియు ఇసుక చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.వేములవాడ రూరల్ మండలంలోని కొడి ముంజ అనుపురం గ్రామ పరిసరాల్లో అక్రమ రవాణా చేస్తున్న 10 మట్టి త్రవ్వే యంత్రాలు మరియు వాహనాలను వేములవాడ ఇంచార్జి ఆర్డిఓ రాధాబాయి ఆదివారం సాయంత్రం సీజ్ చేశారు.ఇందిరమ్మ ఇళ్లకు అని బ్యానర్ తో అక్రమంగా తరలిస్తున్న మట్టి 4 టిప్పర్లు 2 ట్రాక్టర్లు 2 జెసిబి లు 2 హిటాచి యంత్రాలను వేములవాడ ఆర్డిఓ రాధాభాయి సీజ్ చేసి వారి పై కేసులు నమోదు చేశారూ.జిల్లాలో ఎవరు అనుమతి లేకుండా అక్రమ మట్టి మరియు ఇసుక రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అన్నెపు ప్రభు

- అన్నెపు ప్రభును సన్మానించిన జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు
- శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి



రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 13 తెలంగాణ పత్రిక :భవన నిర్మాణ కార్మిక సంఘం విస్తృత కౌన్సిల్ సమావేశంలో శంషాబాద్ పట్టణానికి చెందిన అన్యపు ప్రభు ముదిరాజు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ప్రభును శంషాబాద్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి ఇతర నాయకులు సన్మానించారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ శంషాబాద్ పట్టణం రోజు రోజుకు విస్తరిస్తున్నది భవన నిర్మాణ కార్మికులు సంఖ్య గణనీయంగా తిరుగుతున్న నేపథ్యంలో అన్యపు ప్రభు జిల్లా అధ్యక్షుడు కావడం గర్వకారణమని కష్టపడి కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు.మరెన్నో పదవులను పొందడానికి ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. సన్మాన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లేష్ జిల్లా సీనియర్ నాయకులు శంకరయ్య,బాబురావు రాజేందర్ గౌడ్ ప్రవీణ్ గౌడ్, అరుణ్ కుమార్,గిలక రాజు, తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
సోమవారం, జూలై 14, 2025
కరీంనగర్



## ఘనంగా రాళ్లగూడలో పోచమ్మ బోనాల ఉత్సవం

- కార్మిక నేత అన్నెపు ప్రభు ముదిరాజ్ ప్రత్యేక పూజలు



**షాద్ నగర్. తెలంగాణ పత్రిక :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని రాళ్లగూడ గ్రామ ంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం శోభాయమానంగా జరిగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఘనంగా జరిపారు. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ హాజరై పోచమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాళ్లగూడ శాఖ అధ్యక్షుడు బిక్షపతి, సాయి కుమార్, కార్తీక్, భారత్ తదితరులు అతిథికి సాదరంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు శుభాశీస్సులు అందజేశారు. అన్నెపు ప్రభు మాట్లాడుతూ "పోచమ్మ బోనం మన గ్రామీణ సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం. భక్తి, భౌతికంగా కలిసిన ప్రజలు అన్నీ వర్గాల ఐక్యతకు ప్రతీకగా ఈ పండుగ నిలుస్తోంది. గ్రామ అభివృద్ధికి కార్మిక సంఘం తరఫున సహకారం అందిస్తాం" అని పేర్కొన్నారు.

## హైకోర్టు జడ్జిలను మర్యాదపూర్వకంగా కలసిన సీపీ అంబర్ కిషోర్ ఝా




**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 13 ( తెలంగాణ పత్రిక ) :** పెద్దపల్లి జిల్లా జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్టు క్లాసు కోర్టు ఓదెల మండల కేంద్రంలో ప్రారంభోత్సవానికి ఓదెల కు చేరుకున్న శ్రీ జస్టిస్ కె లక్ష్మణ్, హై కోర్ట్, తెలంగాణ, అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, ని పెద్దపల్లి రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు.

## పెద్దమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు





**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 13 ( తెలంగాణ పత్రిక ) :** పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ వద్ద గల శ్రీ.శ్రీ.శ్రీ. పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం రోజున బోనాల మహోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు పెద్దపల్లి రైతాంగం సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కోరుకున్నారు అనంతరం ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, ముదిరాజ్ సంఘం సభ్యులు, ముదిరాజ్ కులస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్లో మండల వాసికి చోటు



**తెలంగాణ పత్రిక జులై 13( ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ సమావేశం కల్లూరు పట్టణంలో కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం నివాసి బోడపట్ల సతీష కు ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ లో ప్రచార కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోడ పట్ల సతీష్ చిన్నతనం నుండే 2004 సంవత్సరం నుండి ఫోటోగ్రఫీ నేర్చుకొని అంచలంచెలుగా ఎదుగుతూ మండలంలో పలు దఫాలుగా ఫోటోగ్రాఫర్ అధ్యక్షులుగా పనిచేసిన సతీష్ పనితనాన్ని మెచ్చుకొని జిల్లా ఫోటోగ్రాఫర్ ప్రచార కార్యదర్శిగా ఎన్నుకోబడ్డాడు బోడపట్ల సతీష్ ఫోటోగ్రాఫర్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారికి వెన్నింటి ఉండి అనేక ఆర్థిక సహాయ సహకారాలు అందించిన వ్యక్తి ఈ సందర్భంగా బోడపట్ల సతీష్ మాట్లాడుతూ నన్ను ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ లో ప్రచార కార్యదర్శిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కమిటీకి మరియు కార్యవర్గ సభ్యులకి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మారగాని వెంకట్ పిన్నం కనకారావు నీరుడు తిరుపతిరావు బోడపట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి సీనియర్ నాయకురాలు బండారు కవితా రెడ్డి ఆర్థిక సహాయం



**అనంతగిరి : జూలై 13 :** అనంతగిరి మండల పరిధిలోని బొజ్జ గూడెం తండా గ్రామానికి చెందిన మాండన్ కనిరామ్ దశ దిన కర్మ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు బండారు కవితా రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిరామ్ కుటుంబానికి పార్టీ అండదండగా ఉంటుందని అన్నారు. కార్యకర్త కష్టాల్లో ఉన్నప్పుడు ఎల్లప్పుడూ పార్టీ వారిని ఆదుకుంటుంది అని అన్నారు. వారికి బండారు కవిత రెడ్డి వ్యక్తిగతంగా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు గోదేశి లక్ష్మణ్ , భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ కొండ్లే. రవికుమార్, వీరబాబు, మాండన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాశ వద్దు, అప్రమత్తంగా ఉండాలి మందమర్రి ఎస్సై రాజశేఖర్

**మందమర్రి టౌన్ జూలై 13 (తెలంగాణ పత్రిక) :** అత్యాశ, అవగాహన లేకపోవడం వలనే సైబర్ నేరాలు పెరుగుతున్నాయని మందమర్రి ఎస్సై రాజశేఖర్ అన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు స్వీయ అప్రమత్తత, అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రజలు 'డిజిటల్ అరెస్ట్' అనగానే భయపడవద్దని, అలాంటి కాల్స్ వస్తే నిర్భయంగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే యువత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్ళవద్దని ఎస్సై గట్టిగా హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అనధికారిక లింకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటిని క్లిక్ చేసి మోసపోవద్దని తెలిపారు. ఈ మధ్య కాలంలో కొంత మంది సైబర్ నేరగాళ్ల నకిలీ ' పి ఎం, కిసాన్', 'స్ బి ఐ, రివార్డ్' వంటి పేర్లతో ఏపీకే ఫైల్స్ (ఏపీకి, ఫైల్స్) ను వాట్సాప్, టెలిగ్రామ్ మరియు ఇతర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా పంపిస్తున్నారని తెలిపారు. పొరపాటున ఇలాంటి లింక్స్ క్లిక్ చేసి అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేస్తే మీ ఫోన్ హ్యాక్



అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీని ద్వారా మీ ఫోన్‌లోని ఓటీపీ,లు, బ్యాంక్ వివరాలు మరియు వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళతాయన్నారు. ఆ తర్వాత నేరగాళ్లు బాధితుడి వాట్సాప్ ఖాతాను హైజాక్ చేసి, అదే నకిలీ లింక్‌ను అతని కాంటాక్ట్స్‌లో ఉన్న వారందరికీ ఆటోమేటిక్‌గా పంపిస్తారని వివరించారు. ఈ మోసాల ద్వారా బాధితులు తీవ్రమైన ఆర్థిక నష్టాలకు, వ్యక్తిగత డేటా చోరీకి గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నకిలీ ఏపీకే, ఫైల్స్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే ప్రజలు వాట్సాప్‌లో వచ్చే అనుమానాస్పద లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయరాదని అన్నారు. ' పీఎం కిసాన్' యోజన లేదా ' ఎస్బిఐ రివార్డ్స్' పేరుతో ఏపీకి లింక్స్ వస్తే వాటిని వెంటనే డిలీట్ చేయాలని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు లేదా ఓటీపీలను ఎవరితోనూ షేర్ చేయవద్దని సూచించారు. ప్రభుత్వ సంస్థలు గానీ, బ్యాంకులు గానీ ఇటువంటి సున్నితమైన సమాచారాన్ని ఫోన్ల ద్వారా ఎన్నడూ అడగవని స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు ఎంత అవగాహన కలిగి ఉంటే, వాటిని అంత సమర్థవంతంగా తగ్గించవచ్చని, కావున ప్రతి ఒక్కరూ ఈ విషయాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు.

## నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన

- నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్

**నర్సంపేట జులై 13 తెలంగాణ పత్రిక :** నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రోజు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈఎన్నికలలో నూతనంగా ఎన్నికైన నూతన మండల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సత్కరించిన నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్. ఈసందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మీ మీద ఉంచినటువంటి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండి నిస్వార్థంగా, నిష్కల్మషంగా, నిరాడంబరంగా ప్రభుత్వ పథకాలను గడపగడపకు చేరే విధంగా



మీరు పాటుపడాలని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ నూతన మండలాల అధ్యక్షులుకాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గం నూతన మండల కమిటీలు నర్సంపేట మండల అధ్యక్షునిగా కత్తి కిరణ్ కుమార్ గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షునిగా చుక్క రమేష్ గౌడ్, నల్లబెల్లి మండల అధ్యక్షునిగా చిట్యాల తిరుపతిరెడ్డి, ఖానాపురం మండల అధ్యక్షునిగా శాఖమూరి హరిబాబు, చెన్నారావుపేట మండల అధ్యక్షునిగా సిద్దేన రమేష్, నెక్కొండ మండల అధ్యక్షునిగా ఎన్నికైన బక్కి అశోక్ , వీరు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాపై నమ్మకంతో గొప్ప బాధ్యతలను అప్పగించినందుకు చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేస్తామని నిరంతరం పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీకి ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఉన్నారు. మాకు ఈ గొప్ప అవకాశం కల్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ కి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులకు. మాకు అన్ని విధాలుగా సహకరించిన నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అమెరికా స్వప్రయోజనాల కోసమే యుద్ధాలు

- యుద్ధాలతో మానవ సమాజానికి తీవ్ర నష్టం
- అమెరికాకు వత్తాసు పలికే మోడీ విధానాలు దేశానికి హానికరం
- టీఎస్ డీఎఫ్ ఆధ్వర్యంలో 'యుద్ధం ఎవరి కోసం' రాష్ట్ర సదస్సులో వక్తలు




**నర్సంపేట జులై 13 తెలంగాణ పత్రిక :** అమెరికన్ సామ్రాజ్యవాదుల స్వప్రయోజనాల కోసమే కోసమే ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను ప్రేరేపిస్తున్నారని యుద్ధాలతో మానవ సమాజానికి తీవ్ర హానికరమని జస్టిస్ చంద్రకుమార్, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి జేవి చలపతిరావు, సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక (టీఎస్ డిఎఫ్) ఆధ్వర్యంలో యుద్ధాలు ఎవరికోసం అనే అంశంపై రాష్ట్ర సదస్సు టీఎస్ డీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి అధ్యక్షతన వరంగల్ పోచం మైదాన్ లోని అబ్బూస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలపై పెత్తనం చెలాయించడానికి దోచుకోవడానికి అమెరికా శక్తి వంచన లేకుండా యుద్ధాలను ప్రోత్సహిస్తున్నదని ఈ క్రమంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు వెనుకబడిన దేశాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాలు మానవ సమాజంపై తీవ్ర ప్రభావం చూపించి పర్యావరణం దెబ్బతిని ఆర్థికంగానే కాకా వేలాదిమంది ప్రాణ నష్టాలతో భవిష్యత్తు లేకుండా చేస్తున్నాయని ఇప్పటికే గాజా ఇరాన్ పాలస్తీనా ఇతర కొన్ని దేశాలు యుద్ధాల వల్ల కోలుకోని విధంగా దెబ్బతిన్నాయని అభం శుభం తెలియని పసికూనలు మహిళలు సైతం ప్రాణాలు కోల్పోయారని, అమెరికా కనీస మానవత్వం లేకుండా విలువలు కోల్పోయి వ్యవహరిస్తున్నదని అలాంటి అమెరికాకు భారత పాలకులు వత్తాసు పలకడం సిగ్గుచేటని పాకిస్తాన్ తో సయోధ్య కుదుర్చామని గొప్పలు చెబుతున్న ట్రంప్ ఆచరణలో ఇతర దేశాల మధ్య చిచ్చు ఎందుకు ఆర్పటం లేదని అమెరికా ట్రంప్ ఆడేవి అన్ని నాటకాలేనని అంతా తెలిసిన మోడీ ప్రభుత్వం మాత్రం మన స్వప్రయోజనాలను మాని అమెరికా ప్రయోజనాల కోసం కార్పొరేట్ వ్యక్తుల కోసం సాగిలపడడం ఆందోళన కలిగిస్తున్నదని ఇప్పటికైనా అలాంటి పద్ధతులను మానుకోవాలని హెచ్చరించారు. అలాగే యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రపంచ శాంతి కోసం మానవ సమాజం మనుగడ కోసం దోపిడి లేని రాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందులో భాగంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు), సిపిఐ జిల్లా కార్యదర్శులు పెద్దారపు రమేష్, మేకల రవి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే విశ్వనాథ్, గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు, ఉమ్మడి జిల్లా నాయకులు నున్న అప్పారావు, లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కనపెల్లి యాదగిరి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఆర్.ఎస్.పి కౌడగాని శివాజీ, ఇనాం రాష్ట్ర నాయకులు మహమ్మద్ అబ్దుల్ నబీ జుబేర్ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ ప్రసంగించగా కార్మిక నాయకుడు మాలోత్ సాగర్ ప్రజా సంఘాల నాయకులు గోనె కుమారస్వామి నర్ర ప్రతాప్ భైరబోయిన నరసయ్య వల్లందాస్ కుమార్ ఓదెల రాజన్న యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్న వెంకన్న జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి నాగెల్లి కొమరయ్య మంద రవి గడ్డం నాగార్జున మాస్ సావిత్రి చుంచు జగదీశ్వర్ కనకం సంధ్య కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లా రెడ్డి చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్

- చర్చ్ ఆవరణలో మొక్కను నాటి సందేశాత్మక చర్య

**కామారెడ్డి ,జులై 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రముఖ సి ఎస్ ఐ చర్చ్ నందు క్రైస్తవ సోదరులు సోదరీమణులతో కలిసి ఆదివారం ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం జరగగా, ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రార్థన అనంతరం, చర్చ్ ఆవరణలో ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు, మానవ విలువల ఆవశ్యకతకు నిదర్శనంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల



అధ్యక్షులు, ఎల్లారెడ్డి క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు, యువ కాంగ్రెస్ నాయకులు, పలువురు సీనియర్ నాయకులు, విశ్వాసులు మరియు స్థానిక నాయకత్వం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ:"ప్రతి మతం శాంతిని, ప్రేమను, సహనాన్ని బోధిస్తుంది. ఇలాంటి పవిత్ర ప్రదేశాల్లో ప్రార్థనలో పాల్గొనడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరికి బాధ్యత. మొక్కలు నాటడం ద్వారా మన భవిష్యత్ తరాల కోసం ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని సృష్టించగలమన్న నమ్మకం ఉంది" అని పేర్కొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి మండల కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా: పీర్ సింగ్ నాయక్
- ప్రధాన కార్యదర్శిగా: అనిల్ కుమార్



**ఎల్లారెడ్డి, జులై13(తెలంగాణ పత్రిక ):** లంబాడ హక్కుల పోరాట సమితి సదాశివనగర్ మండల అధ్యక్షునిగా మాలోత్ పీర్ సింగ్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్ ను నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడా హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపకులు భేల్లయ్య నాయక్, రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వినోద్ నాయక్ ల ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల అధ్యక్షులుగా పీర్ సింగ్ నాయక్ ను,ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం సదాశివనగర్ మండలం పద్మాజీవాడి చౌరస్తాలో లంబాడా హక్కుల పోరాట సమితి సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వీరికి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్ నియామకపత్రాలు అందించారు. మండలంలో అన్ని కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లచ్చిరాంనాయక్,సర్దార్ నాయ ఎక్,గంగాం ాంనాయక్, దేవిసింగ్,రమేష్ నాయక్, మంగ్యానా యక్,ప్రకాష్ ,సకారం నాయక్ తదితరులు పాల్గొన్నారు.